ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY





ఆదివారం 22 ఫిబ్రవరి 2026 | సంపుటి: 27 సంచిక: 291

Sunday 22 February 2026 | Vol.No 27 Issue No .291

హైదరాబాద్ | Hyderabad

పేజీలు: 12+12

వెల: రూ.1.00

PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

www.visionandhra.in

## అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి

- డిసిసి అధ్యక్ష పదవి ఎదిగేందుకు తొలిమెట్టు
- కాంగ్రెస్‌లో కష్టపడితేనే పదవులు వరిస్తాయి
- ఎవ్వరికైనా మెరిట్ లిస్ట్ ప్రకారమే అవకాశం
- భిన్నాభిప్రాయాలు పార్టీ కార్యకర్తల స్థయిర్యాన్ని దెబ్బతీస్తాయి
- డిసిసి అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి






వికారాబాద్,ఫిబ్రవరి 21: భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. గాంధీ సిద్ధాంతాలను విశ్వసించే పార్టీ కాంగ్రెస్ అని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లను రద్దు చేయాలనే కుట్ర జరుగుతోందని విమర్శించారు.రెండు తెలుగు రాష్ట్రాల డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం వికారాబాద్ జిల్లా అనంతగిరిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఈ శిక్షణ డీసీసీ అధ్యక్షులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వారి అవకాశాలను మెరుగు పరుచుకునేందుకు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్రజల సమస్యలపై చర్చించేందుకు ఈ తరగతులు సహాయపడతాయని సీఎం అన్నారు. గాంధీజీపై లాఠీలు ఎత్తడానికి బ్రిటిషర్లు బయపడ్డారని, దేశభక్తులమని అనుకునే కొందరు తూటాలతో గాంధీని చంపారని విమర్శించారు. పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయని, గాంధీ ఆలోచనలపై కూడా భిన్నాభిప్రాయాలు చెప్పినవారు ఉన్నారని తెలిపారు. 'భిన్నాభిప్రాయాలు చెప్పిన వారిని తరిమేస్తే మనకే నష్టం.. అందరూ కలిసి పనిచేస్తే అనుకున్నది సాధించవచ్చు' అని రేవంత్ అన్నారు. పార్టీలో ఏ లిస్టులకు చోటు లేదు.. కేవలం మెరిట్ లిస్టు ప్రకారమే అవకాశాలు వస్తాయి. డీసీసీ పదవి ఎంతో విలువైనది.. వచ్చిన అవకాశం దుర్వినియోగం చేసుకోవద్దు. డీసీసీ నుంచి పీసీసీ కావొచ్చు. ఎమ్మెల్యే కావొచ్చు.. ఎంపీ కావొచ్చు.. సీఎం కావొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు.రెండున్నర శాతం ఓట్ల నుంచి 40 శాతం వరకు కాంగ్రెస్ పార్టీని తీసుకొచ్చామన్నారు. డిజిటల్ మెంబర్‌షిప్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్‌లో తొలి నుంచి భిన్నాభిప్రాయాలు వెలువరించే స్వేచ్ఛ ఉందని

మిగతా2లో..

## ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

- అందుబాటులోకి ఢిల్లీ-మీరట్ నమో భారత్ కారిడార్
- కారిడార్‌ను జాతికి అంకితం చేసిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 21 : ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ–ఘజియాబాద్–మీరట్ 'నమో భారత్' రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్కారిడార్‌ను పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ 'మీరట్ మెట్రో' సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం

మిగతా2లో..

## గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

- కనీసం ఈ ఏడాదిలోనైనా 3 లక్షల ఇండ్లు మంజూరు చేయండి
- పేదల సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పం
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి పొంగులేటి విజ్ఞప్తి



హైదరాబాద్,ఫిబ్రవరి21 : తెలంగాణ ప్రాంత ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా 2014-23 వరకు దాదాపు పది సంవత్సరాలలో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో పేదల ఇండ్ల నిర్మాణం జరగలేదు. దీంతో ఇండ్ల నిర్మాణానికి ప్రజల నుంచి భారీ ఎత్తున డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్రానికి అవసరమైన ఇండ్లను మంజూరు చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పేదల సంక్షేమాన్ని

మిగతా2లో..

## దేశం నుంచి చొరబాటుదార్లను తరిమేస్తాం

- ఓటరు జాబితాతో పాటు, దేశంలోనూ స్థానం లేకుండా చేస్తాం
- కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరిక



మిగతా2లో..

## రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సీసీఐ

- కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిలు వెంటనే స్పందించారు
- పత్తి కొనుగోళ్లు ఈ నెలాఖరు వరకు కొనసాగుతాయి
- పత్తి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావువెల్లడి



హైదరాబాద్,ఫిబ్రవరి21 :రాష్ట్రంలో ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగనున్న పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని, ఈ అవకాశాన్ని పత్తిరైతులు వినియోగించుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. తమ అభ్యర్థన మేరకు పత్తి కొనుగోళ్లను ఫిబ్రవరి నెలాఖరు వరకు సీసీఐ పొడిగించిందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల గడువును పొడిగించాలని ఇప్పటికే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కోరినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు.

మిగతా2లో..

## అవినీతి నిరూపిస్తే వెంటనే రాజీనామా

- ప్రజలకు ఎవరేంటో తెలుసు
- తనపై దాడి చేసేందుకు షబ్బీర్ కుట్ర
- ఇక ప్రజల్లో ఉండే తేల్చుకుంటా
- తనకేదైనా జరిగితే సిఎం రేవంత్‌దే బాధ్యత
- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి హెచ్చరిక

కామారెడ్డి,ఫిబ్రవరి21 : కాంగ్రెస్ సీనియర్ నేత షబ్బీర్ అలీపై కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనను అవినీతిలో కింగ్ అన్నారని.. తనపై ఏ

మిగతా2లో..



## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

- దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు




హైదరాబాద్,ఫిబ్రవరి21 :కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారతదేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు. మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం

మిగతా2లో..

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్ శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,ఫిబ్రవరి21 : జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ మీడియా అకాడమి కట్టుబడి ఉందని ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారంనాడు తెలంగాణ మీడియా అకాడమిలోని కాన్ఫరెన్సు హాలులో 2వ పాలకమండలి సమావేశం ఛైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోని 8 జిల్లాలకు చెందిన జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలు, వివిధ అంశాలపై 7 వర్క్ షాప్ లు, 12 మంది సీనియర్ జర్నలిస్టులు చేసిన సేవలను రాబోయే తరాలకు తెలియపర్చాలనే ఉద్దేశ్యంతో వారి జీవితాలపై మోనోగ్రాఫ్స్ ముద్రించినట్లు ఆయన

మిగతా2లో..

## పసి పిల్లలపై లైంగిక దాడులు

- 33 మంది బాలలకు నరకం చూపిన దంపతులు
- మరణశిక్ష విధించిన సిబిఐ కోర్టు



లక్నో,ఫిబ్రవరి21 : అభంశుభం తెలియని పసి పిల్లలపై కొందరు మానవ మృగాలు లైంగిక వేధింపులకు పాల్పడ్డ కేసులో దంపతులకుమరణశిక్ష పడింది. ఇలాంటి నేరాలకు పాల్పడిన వారికి కోర్టులు సైతం కఠిన శిక్షలు విధిస్తున్నాయి. తాజాగా ఇలాంటి ఓ కేసు విషయంలో దంపతులకు మరణశిక్ష పడింది. పదేళ్లలో 33 మంది బాలురపై లైంగిక దాడికి పాల్పడటంతో పాటు, ఆ దృశ్యాలను చిత్రీకరించి విదేశాలకు పంపించిన ఈ నరరూప రాక్షస దంపతులకు సరైన శిక్షపడింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన రామ్ భవాన్.. చిత్రకూట్ జిల్లాలో గతంలో నీటిపారుదల శాఖలో జూనియర్ ఇంజినీర్‌గా పనిచేశాడు. ఆ సమయంలో తన భార్య దుర్గావతితో కలిసి 2010-2020 మధ్య.. బందా, చిత్రకూట్ ప్రాంతాల్లో బాలురపై లైంగిక దాడులకు పాల్పడ్డాడు. వీరి

మిగతా2లో..

## పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం

- పాతవస్తువులు ఇస్తే నిత్యాసవర వస్తువులు ఇస్తున్నాం
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా బాధ్యతే
- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో చెత్త పరివేత చేపట్టాం
- వినుకొండ సభలో సిఎం చంద్రబాబు వెల్లడి




పల్నాడు,ఫిబ్రవరి 21 : గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని, వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛరథం వస్తుందని చెప్పారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన ' స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు మీకు ఆదాయం వస్తుందని చంద్రబాబు అన్నారు. సరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. పరిశుభ్రత కోసం మనమంతా కంకణబద్ధులం కావాలన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగుతున్నాయి. పచ్చదనం- పరిశుభ్రత, నీరు-మీరుతో ప్రజల వద్దకు వస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటాం. నేను సీఎంగా వచ్చేనాటికి 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది.

మిగతా2లో..

## పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం

దానిని క్రమంగా తొలగిస్తున్నాం. వర్షాలు పడినప్పుడు భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. కలుషిత నీళ్లు తాగితే డయేరియా వంటి అనేక సమస్యలు వస్తాయి. ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం అని వివరించారు. ప్రతి నెల మూడో శనివారం ఎక్కడ ఉన్నా కార్యక్రమానికి హాజరువుతున్నా. మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్తను వంద శాతం సేకరిస్తున్నారు. మార్చి 31 నాటికి గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిది. రాబోయే రోజుల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తుంది. ఇప్పటికే 'సూపర్ సిక్స్' హిట్ అయ్యింది. 'పేదల సేవలో' కార్యక్రమం కింద మొదటి తేదీనే ఇంటింటికి వస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు ఇస్తున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లిస్తున్నాం అన్నారు. గిట్టుబాటు వచ్చే పంటలు వేయిస్తున్నాం. రైతులకు టెక్నాలజీ అలవాటు చేస్తున్నాం. అగ్రికల్చర్ నిపుణులను అందుబాటులో ఉంచుతున్నాం. రైతాంగం టెక్నాలజీని అందిపుచ్చుకుంటోంది. మైక్రో ఇరిగేషన్, బిందుసేద్యం తదితర కార్యక్రమాలను నేనే ప్రారంభించానని వివరించారు. వారసత్వంగా వచ్చే పంటలే పండిస్తే ఆదాయం లేకుండా ఇబ్బందులు వస్తున్నాయి. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం. ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో రూ.5కే భోజనం పెడుతున్నాం. మెరుగైన జీవన ప్రమాణాల కోసం పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. ఆదాయం పెంచే మార్గాలను నేర్పించి వారిని ఆదుకుంటున్నాం అని అన్నారు. కొత్త విషయాలు నేర్చుకునేందుకు ముందుంటా. ఆదాయానికి చిరునామాగా మన రాష్ట్రం ఉండాలి. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారనేది ప్రజలు గమనించాలి. దిల్లీలో జరిగిన ఏఐ సమిట్‌కు కాంగ్రెస్ వాళ్లు ఆటంకం కలిగించారు. నిన్న దిల్లీలో కాంగ్రెస్ కార్యకర్తల వైఖరి చూసి చాలా బాధపడ్డా. దేశానికి ఎంతో మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలని చంద్రబాబు అన్నారు.

## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం 12 గంటల పాటే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని, ఎరువులు సకాలంలో అందడం లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతల సమస్యలను త్వరలో జరిగే రాష్ట్ర బ్జడెట్ సమావేశాల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేసే రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్లు సబ్సిడీకి ఇచ్చే విధంగా బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## పసి పిల్లలపై లైంగిక దాడులు

దారుణాలకు బలైన వారిలో మూడేళ్ల వయసు చిన్నారులు కూడా ఉన్నారు. ఆన్‌లైన్ వీడియో గేమ్స్, బహుమతులు, తినుబండారాల పేరుతో పిల్లలను మభ్యపెట్టి ఇంటికి రప్పించి ఈ దారుణాలకు ఒడిగట్టారు. ఈ దంపతుల దారుణాలకు సంబంధించిన 2 లక్షల వీడియోలు, ఫొటోలను ఇంటర్నెట్ ద్వారా 47 దేశాలకు పంపించారు. నిందితులపై సీబీఐ 2020 అక్టోబరులో కేసు నమోదు చేసింది. మైనర్ బాధితుల పట్ల సీబీఐ దర్యాప్తు సున్నితంగానే కొనసాగింది. రామ్ భవాన్, అతడి భార్యపై 2021 ఫిబ్రవరిలో సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఆ దంపతుల నుంచి ప్రాణాలతో బయటపడిన పిల్లల్లో కొందరి ప్రైవేట్ భాగాలపై గాయాలు అయ్యాయని, వారిలో కొందరు ఏళ్ల తరబడి ఆసుపత్రులలో చికిత్స తీసుకోవాల్సి వచ్చిందని సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఐదేళ్ల పాటు యూపీలోని పోక్సో కోర్టులో ఈ కేసు విచారణ జరిగింది. తాజాగా కోర్టు తుది తీర్పును వెల్లడించింది. దీన్ని అత్యంత అరుదైన కేసుగా పోక్సో కోర్టు అభివర్ణించింది. ఈ కేసులో నిందితులైన మాజీ ఇంజినీరు దంపతులకు మరణశిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. అలానే బాధితులకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని యూపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

58 నిమిషాలకు తగ్గనుంది. ఇంతకుముందు ఈ ప్రయాణానికి దాదాపు మూడు గంటల సమయం పట్టేది. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే మీరట్ మెట్రో, దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలవనుంది. మరో విశేషమేమిటంటే, ఒకే రైల్వే ట్రాక్‌పై రీజనల్ రైలు (నమో భారత్), లోకల్ మెట్రో (మీరట్ మెట్రో) నడవడం దేశంలో ఇదే తొలిసారి. ఈ కొత్త విధానం పట్టణ రవాణా వ్యవస్థలో ఒక మైలురాయిగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రద్దీ తగ్గడంతో పాటు పర్యావరణ హితమైన రవాణాకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం తెలిపింది.

## జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమంలో భాగంగా విడతల వారీగా 120 మంది మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, 5 సంవత్సరాల కాల పరిమితితో నెలకు 3 వేల రూపాయల పెన్షన్ సదుపాయం కల్పించినట్లు ఆయన వివరించారు. అదే విధంగా అనారోగ్యం, ప్రమాదాలకు గురైన 19 మంది జర్నలిస్టులకు ఆర్థిక సహాయం చేశామన్నారు. అకాడమి భవన నిర్వహణలో భాగంగా 250 మంది సీటింగ్ కెపాసిటీ గల ఆడిటోరియం అ÷-దదెకు ఇవ్వడానికి సమావేశంలో చర్చించగా కమిటీ సభ్యులు తమ ఆమోదం తెలుపడం పట్ల కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వర్కింగ్ కౌన్సిల్ సభ్యులు మీడియా అకాడమి భవన నిర్వహణలో భాగంగా ఆడిటోరియం అద్దెకు ఇవ్వడానికి సుముఖత వ్యక్తం చేస్తునే ఈ విధానం పూర్తిగా ఆన్ లైన్ విధానం ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకునే విధంగా మీడియా అకాడమి వెబ్ సైట్లో ఆయా తేదీలు, సమయ పాలనని పొందుపర్చాలని సూచించారు. అప్పుడే పూర్తి పారదర్శకత చేకూరుతుందని వారు వెల్లడించారు. అందుకోసం ప్రభుత్వ ఆధీనంలోని రవీంద్రభారతి, జె.ఎన్.టి.యూ., సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయాకు సంబంధించిన విధి, విధానాలను అధ్యయనం చేసి అ÷-దదెకు సంబంధించిన విధి విధానాలను రూపొందించాలని మీడియా అకాడమి కార్యదర్శికి సూచించారు. ఈ పాలక మండలి సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ శ్రీమతి సి.హెచ్. ప్రియాంక, ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ సతీష్ కుమార్ తల్లాడి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయ జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ ఇంచార్జి హెడ్ డా. సునిల్ కుమార్ పోతన, దూరదర్శన్ కేంద్ర ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ శ్రీమతి ఎ. చాందిని, ఆల్ ఇండియా రేడియే ప్రోగ్రామ్ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్. రమేష్ సుంకసారి, స్పెషల్ గెస్ట్ వీర నారి చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం జర్నలిజం డిపార్టుమెంట్ హెడ్ బి.వి. కృష్ణాజీరావు, తెలంగాణ మీడియా అకాడమి కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## దేశం నుంచి చొరబాటుదార్లను తరిమేస్తాం

గౌహతి,ఫిబ్రవరి21 : నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా.. దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్ 10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. చొరబాటుదారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు. వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు' అని అమిత్ షా ఆరోపించారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటే.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు. రానున్న ఐదేళ్లలో ఈశాన్య భారతంలో అస్సాం పారిశ్రామిక కేంద్రంగా మారుతుందని అమిత్ షా చెప్పారు. అనంతరం గువాహటిలో నిర్వహించిన సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో పాల్గొన్నారు. శౌర్యపరాక్రమాలు, దేశభక్తిలో అందరికీ ఆదర్శంగా సీఆర్పీఎఫ్ నిలుస్తోందని పేర్కొన్నారు.

# అవకాశాలను అందిపుచ్చుకుని సాగాలి

సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భిన్నాభిప్రాయాలు చెప్పినంత మాత్రాన వారిని వేధించే సంస్కృతి పార్టీలో లేదన్నారు. మనలో మనం కొట్లాడుకుంటే పార్టీ కోసం కష్టపడే లక్షలాది కార్యకర్తలకు అన్యాయం చేసినవాళ్లమవుతామన్నారు. ఎన్నికలకు సమగ్ర సన్నద్ధత, ప్రజలతో అనుసంధానమే లక్ష్యంగా తెలంగాణ, ఏపీకి చెందిన డీసీసీ అధ్యక్షులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. మోతీలాల్ నెహ్రూ దేశం కోసం రూ.వేల కోట్ల ఆస్తులను త్యాగం చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం ఎన్నో ఏళ్లు జైలులో ఉన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ ఈ దేశం కోసం ప్రాణాలు అర్పించారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి ప్రజల మధ్య రోజుల తరబడి ఉన్నారు. పార్టీలో అందరి పనితీరు మీద నిరంతరం పర్యవేక్షణ ఉంటుంది. మెరిట్ ఉన్నవారికి పార్టీలో కచ్చితంగా న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ బాధ్యతలు తీసుకున్న వారిని వెతికి మరీ పదవులు ఇచ్చామని సీఎం చెప్పుకొచ్చారు. నాయకుల ప్రతీ కదలికను గమనిస్తూనే ఉంటామని.. మెరిట్ కోటా తప్ప కాంగ్రెస్‌లో ఏ కోటా లేదని స్పష్టం చేశారు. మెరిట్ కోటాలో పాస్ అయితేనే పదవులు వస్తాయని చెప్పారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా విలువైనదని.. ఈ పదవిని దుర్వినియోగం చేస్తే దేవుడు కూడా కాపాడలేడ న్నారు. 'డీసీసీ అధ్యక్ష పదవి మీ ఉన్నతికి తొలిమెట్టు' అని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలతో కాంగ్రెస్ అగ్రనాయకుల ను అవమానపరచాలని బీజేపీ కుట్ర చేస్తోందని మండిపడ్డారు. రాహుల్ గాంధీకి ఉండడానికి సొంత ఇల్లు కూడా లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలపై సీఎం రేవంత్ రెడ్డి పొగడ్తల వర్షం కురిపించారు. రాజకీయ వారసత్వం నుంచి షర్మిల వచ్చినా ఆమె అవకాశాలను తీసుకోలేదన్నారు. ముళ్లబాటలో కూడా ఏపీలో కాంగ్రెస్ కోసం షర్మిల కష్టపడుతున్నారని తెలిపారు. ప్రజల దగ్గరికి వెళ్లి రాజకీయాల్లో రాణించాలని షర్మిల చేస్తున్న కృషిని ఆదర్శంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కాగా, డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమానికి తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఆంధ్రప్రదేశ్ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల హాజరయ్యారు. అలాగే, రెండు రాష్ట్రాల నుంచి సుమారు 70 మంది డీసీసీ అధ్యక్షులు ఈ శిక్షణ తరగతుల్లో పాల్గొన్నారు

# రాష్ట్రప్రభుత్వ విన్నపాన్ని మన్నించిన సిసిఐ

పొడిగించిన గడువును వినియోగించుకొని పత్తిని అమ్ముకోవాలని పత్తి రైతులను మంత్రి తుమ్మల కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు, రాష్ట్రంలోని పత్తి రైతులకు ఇబ్బంది కలగకుండా, ఫిబ్రవరి నెలాఖరు వరకు పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని సీసీఐ అంగీకరించినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. రైతుల ప్రయోజనాలను ప్రాధాన్యంగా తీసుకొని కొనుగోళ్ల గడువును పొడిగించాలని కేంద్ర ప్రభుత్వం మరియు సీసీఐ దృష్టికి తీసుకెళ్లగా, వారు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ఈ సీజన్‌లో పత్తి సాగు ఆలస్యంగా ప్రారంభమవడంతో దిగుబడులు కూడా ఆలస్యంగా మార్కెట్‌కు వస్తున్నాయి. ఈ వాస్తవ పరిస్థితిని కేంద్రానికి వివరిస్తూ కొనుగోళ్ల గడువును పొడిగించాలని మంత్రి గారు కోరారు. అలాగే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ తో రాష్ట్ర పరిస్థితిని వివరించి, రైతులకు నష్టం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో ఈ సంవత్సరం 45.32 లక్షల ఎకరాలలో పత్తిని సాగు చేయగా, 28.29 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అవుతుందని అంచనా వేయడం జరిగింది. ఇప్పటివరకు 8,80,053 మంది రైతుల నుంచి రూ.12,823 కోట్ల విలువైన 16.15 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని సీసీఐ కొనుగోలు చేసింది. అదేవిధంగా ఇప్పటివరకు మార్కెట్ ద్వారా 2.24 లక్షల మెట్రిక్ టన్నుల నాణ్యత ప్రమాణాలు లేని పత్తిని కోనుగోలు చేయడం జరిగింది. అయినప్పటికీ రాష్ట్రంలో ఇంకా 9.99 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రైతుల వద్ద ఉందని మార్కెటింగ్ అధికారులు అంచనా వేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం కొత్తగా తీసుకొచ్చిన కపాస్ కిసాన్ పై మొదట రైతులు మరియు జిన్నర్ల నుండి వ్యతిరేకత వచ్చినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరిస్తూ, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం తీసుకోచ్చిన యాప్ కి రాష్ట్ర ప్రభుత్వం సపోర్టు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. దీంతో ఈ యాప్ ద్వారా రైతులు క్యూలలో నిలబడే అవకాశం లేకుండా, సమయపాలన పాటిస్తూ, రైతులకు దగ్గరలోని పత్తి కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించుకునే అవకాశం కలగడంతో పాటు, పత్తి కొనుగోళ్లను రెగ్యులేట్ చేస్తూ, పారదర్శకంగా కొనుగోళ్లను చేపట్టే వెసులుబాటు కలిగిందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో రైతులకు సమయానికి ఎరువుల పంపిణీకి తమ సర్కారు మొబైల్ యూరియా బుకింగ్ యాప్ ని తీసుకొచ్చిందన్నారు. తద్వారా యూరియా బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడంతో పాటు అధిక నిల్వలను నియంత్రిస్తూ పారదర్శక పంపిణీ వ్యవస్థ అమల్లోకి వచ్చిందన్నారు. పంట పూర్తిగా మార్కెట్‌కు రాకముందే సీసీఐ వారు పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తారనే సమాచారంతో రైతుల్లో ఆందోళన నెలకొందని, నాణ్యమైన పత్తిని ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుందనే భయం రైతుల్లో ఉన్న నేపథ్యంలో, మరో 30 రోజులు కొనుగోలు కేంద్రాలను కొనసాగించాలని మంత్రి తుమ్మల సీసీఐను ప్రత్యేకంగా కోరారు. రాష్ట్రంలోని ప్రతి పత్తి రైతు తన పంటను పూర్తిగా విక్రయించే వరకు కొనుగోలు కేంద్రాలను తెరిచి ఉంచాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సీసీఐ సీఎండీ శ్రీ లలిత్ కుమార్ గుప్తా మరియు కేంద్ర వ్యవసాయశాఖ సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్‌లకు మంత్రి ఆదేశాలతో వ్యవసాయశాఖ సెక్రటరీ లేఖ రాశారు. ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనుగోళ్ల గడువు పొడిగించడంతో రైతులకు ఉపశమనం లభించిందని మంత్రి తెలిపారు. పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకొని రైతులు సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తీసుకువచ్చి మద్దతు ధరకు విక్రయించుకోవాలని మంత్రి కోరారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

# గ్రామీణ ప్రాంతాల్లో గడచిన 12 ఏండ్లల్లో ఒక్క ఇల్లు కూడా లేదు

విస్మరించిన ఆనాటి ప్రభుత్వం పది సంవత్సరాలల్లో కేంద్రం నుండి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు గ్రామీణ ప్రాంతాలకు ఇండ్లు మంజురు చేయాలని గడిచిన రెండు సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వానికి పదేపదే విజ్ఞప్తి చేస్తూనే ఉన్నాం. కానీ కేంద్రం నుంచి సానుకూల స్పందన రావడం లేదు. కనీసం ఈ ఆర్థిక సంవత్సరంలోనైనా గ్రామీణ ప్రాంతాలకు 3 లక్షల ఇండ్లు మంజురు చేయాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం హైదరాబాద్ లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయనతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో గృహ నిర్మాణానికి సంబంధించి పలు అంశాలను ప్రస్తావించారు. ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో గృహ నిర్మాణాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. పది సంవత్సరాలలో సంవత్సరానికి కనీసం పదివేల ఇండ్లను కూడా నిర్మించలేదు. పైగా కేంద్ర ప్రభుత్వం నుంచి ఒక ఇల్లు కూడా తీసుకోలేదు. ఈ పరిస్థితుల నేపథ్యంలో రెండేళ్ల క్రితం రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన మా ప్రభుత్వం పేదల ఇండ్ల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. వచ్చే మూడు సంవత్సరాలలో రాష్ట్రం లో అర్హులైన పేదలందరికీ ఇండ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే ఈ ఏడాది దాదాపు నాలుగు లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజురు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం చేయూతనిస్తే ఈ కార్యక్రమం మరింత వేగవంతం అవుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రం గతంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ 1.0లో భాగస్వామ్యం కాలేదు. అయితే 2023 తరువాత మా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం 2.0 లో రాష్ట్రం అధికారికంగా చేరింది. 2024 ఆగస్టులో కేంద్ర మంత్రివర్గం 2.0కు ఆమోదం తెలిపి, ఆవాస్-?2018 సర్వే నవీకరణ తర్వాత సాచురేషన్ పద్ధతిలో గృహాల మంజూరు చేయాలని నిర్ణయించినప్పటికీ, పాత డేటా ఆధారంగా 2024-25 మరియు 2025-26 సంవత్సరాలకు ఇతర రాష్ట్రాలకు 1.19 కోట్ల గృహాలను కేటాయించింది. తెలంగాణ రాష్ట్రం ఖఓఉజ 1.0 లో భాగస్వామ్యం కాకపోవడంతో 2018 పెండింగ్ డాటా లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికీ విస్తృత సర్వే నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల డేటాబేస్‌ను సిద్ధం చేసుకుంది. అయినప్పటికీ, కేంద్ర మార్గదర్శకాల ప్రకారం ఆవాస్?2024 మొబైల్ యాప్ ద్వారా మరోసారి సర్వే నిర్వహించి మొత్తం 11.57 లక్షల అర్హులైన గ్రామీణ కుటుంబాలను గుర్తించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో గత 12 ఏళ్లలో ఏర్పడిన పెండింగ్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని పరిస్థితులను అర్థం చేసుకొని ఈ ఆర్థిక సంవత్సరములో 3 లక్షలు, వచ్చే ఏడాది మరో రెండు లక్షల ఇండ్లను మజూరు చేయాలని' మంత్రి పొంగులేటి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కి విజ్ఞప్తి చేశారు. పేద కుటుంబాలకు సురక్షితమైన, గౌరవప్రదమైన నివాసాన్ని కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని, పేదలకు సొంతింటి కల నెరవేర్చడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో కేంద్రం సానుకూలంగా స్పందిస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# అవినీతి నిరూపిస్తే వెంటనే రాజీనామా

ఒక్క అవినీతి బయటపడినా స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. కామారెడ్డిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. సీఎం రేవంత్ రెడ్డి ఓడిపోయిన కామారెడ్డిలో షబ్బీర్ అలీ అన్నీ తానే అంటున్నారని చెప్పుకొచ్చారు. తనను కాంగ్రెస్ నుంచి కౌన్సిలర్, జడ్పీటీసీ చేశామని అన్నారని.. ఆయన కామారెడ్డికి చేసిందేమీ లేదని విమర్శించారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన అవకాశంతో తాను కాంగ్రెస్ నుంచి గతంలో గెలిచానని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి ప్రస్తావించారు. 'వైఎస్ రాజశేఖర్ రెడ్డి నా రాజకీయ గురువు. నువ్వు మా తండ్రి వద్ద చేతులు కట్టుకుని నిలబడ్డావ్. నువ్వు కట్టిన ఐదు అంతస్తుల భవనానికి మున్సిపల్ అనుమతి లేదు. ఈ నియోజకవర్గం నీ సొంతం కాదు. నీవల్లే నేను కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చాను. అసెంబ్లీలో హుందాగా ఉండాలని మాట్లాడిన నన్ను ఇలా చీప్‌గా మాట్లాడేలా చేశారు. నాపై నిందలేస్తే ఎలా ఉంటుందో ఈ రోజు చూశారు. ఇది ట్రైలర్ మాత్రమే.. అసలు సినిమా ముందుంది. నాపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఎస్పీకి ఫిర్యాదు చేశా. మా వాళ్లు ఎవరూ రావద్దని నేను చెబితే మీరు వేలాదిగా తరలిరావాలని మెసేజ్‌లు పెట్టారు. రేపటి నుంచి గ్రామాలకు వస్తా, ఎవరు అడ్డుకుంటారో చూస్తా. బాన్సువాడలో గొడవ జరిగితే మేం మాట్లాడి సద్దుమణిగేలా చేశాం' అని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి తెలిపారు. 263 ఎకరాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎలాంటి అక్రమాలు లేవు. నేను ఒక్క గజం అమ్మినా నిరూపించాలని వెంకటరమణా రెడ్డి సవాల్ విసిరారు. 'దొంగలెవరో ప్రజలకు తెలుసు. నాకేం జరిగినా సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత. రేపటి నుంచి యుద్ధమే. ఇది సీఎంకు, నాకూ మధ్య యుద్ధం. కలెక్టర్ వద్ద కూర్చుందాం. కాలేజీ కమిటీ పేరిట ఎఫ్‌డీలు ఉన్నాయి. అరోరా ఇంజినీరింగ్ కాలేజీలో జరిగిన అక్రమాలపై పోరాడాం. తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డిలో పెట్టమని కోరాం. అప్పుడు మంత్రిగా ఉన్న షబ్బీర్ అలీ ఏం చేశారు. తప్పుడు మాటలు మాట్లాడితే ఊరుకోం. సోమవారం కలెక్టర్ వద్దకు వెళ్దాం. నాపై ఒక్క తప్పు తేలినా కాళ్లు పట్టుకుంటా, పదవి వదులుకుంటా. రమ్మంటే సీఎంఓకు వస్తా' అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రభుత్వ కాలేజీ భూముల్లో ఒక్క ఇంచు తేడా వచ్చిన రాజీనామా చేస్తానన్నారు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి. దొంగ ఎవరో దొర ఎవరో ప్రజలకు తెలుసన్నారు.

ఇన్ని రోజులు ప్రశాంతంగా ఉన్న కామారెడ్డిని రణరంగంగా మార్చారని ఫైర్ అయ్యారు. తనను చంపుతామని బెదిరించారని..ఇవాళ ఆ పనిచేశారని ఆరోపించారు. తాను పిలిస్తే వేలమంది రోడ్లమీదకు వచ్చేవాళ్లు.. అపుడు పరిస్థితి ఎలా ఉండేదని ప్రశ్నించారు వెంకటరమణా రెడ్డి. తాను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పారు. రేపటి నుంచి గ్రామాల్లో తిరుగుతా. ఇక యుద్ధ వాతారణమేనని ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి హెచ్చరించారు. తనపై ఏం జరిగినా ప్రభుత్వానిది, సీఎందే బాధ్యత అనిచెప్పారు. ఇవాళ కారు బోల్తా పడింది రేపు మీ ప్రభుత్వం కూడా బోల్తా పడుతుందన్నారు. తమ కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో తన నిజాయితీ నిరూపించుకునేదాక ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటి వరకు కామారెడ్డిలో ఏది జరిగిన భరించా ఇక నుంచి భరించే ప్రసక్తే లేదన్నారు.

## ఆరు రాష్ట్రాల్లో పూర్తయిన సర్ ప్రక్రియ

**- గుజరాత్‌లో 68 లక్షల 12 వేల 711 ఓట్ల తొలగింపు**

**- వవరాలు వెల్లడించిన కేంద్ర ఎన్నికల సంఘం**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి21 : ఆరు రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పూర్తయింది. ఆ వివరాలను ఎన్నికల కమిషన్ శనివారంనాడు విడుదల చేసింది. రివిజన్ ప్రక్రియలో భాగంగా ఆయా రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో అనర్హత కలిగిన ఓటర్లను జాబితా నుంచి తొలగించింది. తాజాగా విడుదల చేసిన జాబితాలో అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల కంటే గుజరాత్‌లో అత్యధికంగా ఓటర్ల తొలగింపు చోటుచేసుకుంది. రికార్డు స్థాయిలో 68 లక్షల 12 వేల 711 మందిని జాబితా నుంచి తొలగించింది. ఎస్ఐఆర్ ప్రక్రియకు ముందు 5,08,43,436 మంది ఓటర్లు ఉండగా అది ప్రస్తుతం 4,40,30,725కు తగ్గింది. మధ్యప్రదేశ్‌లో 34,25,078 మందిని ఓటర్ల జాబితా నుంచి తొలగించింది. దీంతో ఓటర్ల సంఖ్య 5,74,06,143 నుంచి 5,39,81,065కు తగ్గింది. తర రాష్ట్రాల్లోనూ గణనీయంగా ఓటర్ల జాబితాలో సవరణలు చేటుచేసుకున్నాయి. రాజస్థాన్‌లో ఓటర్ల సంఖ్య 5,46,56,215 నుంచి 5,15,19,929 మందికి తగ్గింది. ఛత్తీస్‌గఢ్‌లో 2,12,30,737 నుంచి 1,87,30,914కు, కేరళలో 2,78,50,855 నుంచి 2,69,53,644కు తగ్గింది. గోవాలో ఓటర్ల సంఖ్య 11,85,034 నుంచి 10,57,566కు తగ్గింది. కేంద్ర పాలిత ప్రాంతాలైన అండమాన్ నికోబార్ ఐలాండ్స్‌లో 52,364 మందిని జాబితా నుంచి తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 3,10,404 నుంచి 2,58,040కి తగ్గింది. పుదుచ్చేరిలో ఓటర్ల సంఖ్య 10,21,578 నుంచి 9,44,211 మందికి, లక్షద్వీప్‌లో 57,813 నుంచి 57,607కు తగ్గింది. ఓటర్ల మరణం, శాశ్వతంగా నివాసస్థలాల మార్పు, పలుచోట్ల రిజిస్టర్ చేయించుకోవడం, ఇతర అనర్హత కారణాల వల్ల ఓటర్ల తొలగింపు జరిగిందని, కొత్త ఓటర్లకు జాబితాలో చోటు కల్పించామని ఈసీ తెలిపింది. ఎన్నికల జాబితా అప్‌డేట్ అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగిన పౌరులు అప్లయ్ చేసుకోవడం, ఎంట్రీల కరెక్షన్ వంటివి చేసుకోవచ్చని పేర్కొంది.

# సంపాదకీయం

## నయా నియంతృత్వంలో ట్రంప్

ట్రంప్ కారణంగా ప్రపంచ దేశాలకు పీడతప్పడం లేదు. సుంకాలపై అమెరికా సుప్రంకోర్టు చెంప ఛెళ్లు మనిపించినా తగ్గేది లేదంటున్న ట్రంప్‌తో చిక్కులు, ముప్పు తప్పేలా లేదు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నాయని, సుప్రీం తీర్పును అధ్యయనం చేస్తున్నామని ప్రకటించారు. ఇది ఓ రకంగా అమెరికా పౌరులకే కాకుండా, ప్రపంచ పౌరులకు కూడా అశనిపాతం లాంటిది. ఇంకా చెప్పాలంటే ప్రపంచానికి ట్రంప్ ఇప్పుడు గుదిబండగా మారారు. ఆయన యుద్ధ పిపాస కూడా ప్రపంచ దేశాలకు శాపంగా మారుతోంది. అధికారం లేకున్నా.. అత్యవసర చట్టం కింద అడ్డగోలు సుంకాలు విధిస్తామంటే కుదరదని.. అది రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. సుంకాలు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంది తప్ప.. రాజ్యాంగ నిర్మాతలు ఆ హక్కును కార్యనిర్వాహక శాఖకు అప్పగించలేదని స్పష్టం చేసింది. ట్రంప్ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు చెబితే.. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు అమెరికా ప్రయోజనాలకే విరుద్ధంగా ఉందంటూ ట్రంప్ మండిపడ్డారు! విదేశీ శక్తుల ప్రభావానికి లోనయ్యారంటూ జడ్జీలపైనే ఆరోపణలు చేశారు. వారు అమెరికాకే అవమానకరమని దుయ్యబట్టారు. సుంకాలపై తగ్గేదేలేదని..వాటి స్థానంలో ప్రత్యామ్నాయ మార్గాలను అమలుచేస్తామని తేల్చిచెప్పారు. వేరే చట్టాల కింద..అన్ని దేశాలపైనా 10శాతం ప్రత్యామ్నాయ సుంకాలు విధిస్తున్నట్టు ప్రకటించారు. అంటే కోర్టులన్నా ట్రంప్ లెక్కచేయడం లేదని అర్థం చేసుకోవాలి. ఇది ఓ రకంగా చెప్పాంటే నాజీలను మించిన నియంతృత్వ ధోరణిలో ట్రంప్ ఉన్నారు. నాజీనేత హిట్లర్‌ను మించిన నియంతగా ఇప్పుడు ట్రంప్ అవతరించాడు. ముక్కుపిండి సుంకాలు విధించడం, యుద్దాలతో బెదరించడం అలావాటు చేసుకున్న ఆధునిక నియంతలా ట్రంప్ మారాడు. ఇది ప్రపంచానికి ఓ హెచ్చరిక కావాలి. 'విమోచన దినం' పేరుతో గత ఏడాది ఏప్రిల్ 2వ తేదీన.. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద పలు దేశాలపై ఆయన విధించిన భారీ టారిఫ్‌లను కొట్టేస్తూ శుక్రవారం తీర్పు నిచ్చింది. ఆ చట్టం కింద ఇతర దేశాలతో వాణిజ్యాన్ని నియంత్రించే హక్కు మాత్రమే ఉంటుంది తప్ప సుంకాలు విధించే హక్కు ఉండదని తేల్చిచెప్పింది. తన అధికార పరిధిపై ట్రంప్ చేసిన అత్యంత వివాదాస్పద వాదనలను తోసిపుచ్చింది. అమెరికా రాజ్యాంగం ప్రకారం పన్నులు విధించే అధికారం కాంగ్రెస్‌కే ఉంటుందని.. టారిఫ్‌లు కూడా పన్నుల్లో భాగమేనని మెజారిటీ జడ్జిలు స్పష్టం చేశారు. అయితనా జడ్జిల తీర్పును తప్పు పట్టారు. ఇది న్యాయవ్యవస్థ ఉనికికి కూడా సవాల్ లాంటిదే. సుప్రీం తీర్పును కూడా సవాల్ చేసే స్థితికి ఇప్పుడు ట్రంప్ ఎదిగారంటే ఏమవుతుందో అన్న భయం అమెరికన్ల లోనే ఎక్కువగా ఉంది. టారిఫ్‌ల రూపంలో తాము కట్టిన సొమ్మును తిరిగి చెల్లించాలంటూ అతి పెద్ద వేర్‌హౌస్ చైన్ కాస్ట్‌కో సహా పలు కంపెనీలు ఇప్పటికే దిగువ కోర్టులకు క్యూ కట్టిన నేపథ్యంలో.. ఆ వ్రక్రియ సంక్లిష్టంగా ఉండొచ్చని న్యాయమూర్తి బ్రెట్ క్యావనో అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఆయన తన తీర్పులో భారత్‌పై విధించిన 25శాతం అదనపు సుంకాల గురించి కూడా ప్రస్తావించారు. చైనా, యూకే, జపాన్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకోవడానికి అధ్యక్షుడు ఈ సుంకాలను ఒక సాధనంగా ఉపయోగించుకున్నారు. రష్యా నుంచి చమురు కొంటున్న భారత్‌పై అదనంగా 25శాతం సుంకాలను విధించారు. రష్యా చమురు కొనబోమని భారత్ హామీ ఇవ్వడంతో ఆ సుంకాలను తొలగించారని క్యావనో గుర్తుచేశారు. ఇక.. ఈ తీర్పుతో అమెరికా స్టాక్ మార్కెట్ సూచీల్లో పెరుగుదల కనిపించింది. అంటే ఓ రకంగా మార్కెట్లు కూడా సుంకాల బారిన పడి విలవిల్లాడుతున్నాయని గుర్తించాలి. ట్రంప్ విధించిన టారిఫలతో అమెరికా ప్రభుత్వం గత ఏడాది ఏప్రిల్ నుంచి డిసెంబరు 14 దాకా 3,01,000 మందికిపైగా దిగుమతిదారుల నుంచి 133 బిలియన్ డాలర్లు

అంటే రూ.12 లక్షల కోట్లు వసూలు చేసింది. ఆ తర్వాత నుంచి ఇప్పటిదాకా వసూలైన మొత్తం కూడా కలిపితే అది 175 బిలియన్ డాలర్ల రూ.16 లక్షలకోట్లకు పైగానే ఉ ంటుందని అంచనా. ఇవి ఓ దేశ బడ్జెట్‌కన్నా ఎక్కువే. ట్రంప్ ప్రారంభించిన ఈ వాణిజ్య యుద్ధం.. అమెరికా వాణిజ్య భాగస్వాములతో సంబంధాలను దెబ్బతీయడమే కాక, ఆర్థిక మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తీవ్ర అనిశ్చితికి కారణమైంది. ట్రంప్ టారిఫ్ విధానాలు చట్ట విరుద్ధమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పినట్లైందని కెనడా అభిప్రాయపడింది. తీర్పు ప్రభావాన్ని అధ్యయనం చేస్తున్నామని యూరోపియన్ యూనియన్ తెలిపింది. పరిస్థితులు ఎలా ఉన్నా అమెరికాతో తమ ప్రత్యేక వ్యాపార, వాణిజ్య సంబంధాలు కొనసాగుతాయని బ్రిటన్ తెలిపింది. అమెరికాతో కలిసి పనిచేస్తామంది. ట్రంప్

టారిఫ్‌ల వల్ల నష్టపోయిన వ్యాపారసంస్థలు, డెమొక్రాట్ల పాలనలో ఉన్న 12 అమెరికా రాష్ట్రాలు కోర్టును ఆశ్రయించాయి. ట్రంప్ తన అధికార పరిధిని మించి ఈ చట్టాన్ని వాడారని, పన్నులు వేసే అధికారం అధ్యక్షుడికి లేదని దిగువ కోర్టు తీర్పు ఇచ్చింది. ట్రంప్ సర్కారు ఆ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. సుప్రీం కూడా ఆ తీర్పును సమర్థించింది. ఈ తీర్పును వెలువరించిన ధర్మాసనంలో.. ట్రంప్ తొలిసారి అధ్యక్షుడిగా ఉ న్నప్పుడు నియమించిన ముగ్గురు కన్జర్వేటివ్ జడ్జీలు ఉన్నారు. దీంతో తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తుందని చాలా మంది భావించారు. ట్రంప్ కూడా.. ఇది అమెరికా చరిత్రలోనే అత్యంత ముఖ్యమైన కేసుల్లో ఒకటని.. ఒకవేళ తీర్పు వ్యతిరేకంగా వస్తే అది దేశ ఆర్థిక వ్యవస్థకు గట్టి దెబ్బ అవుతుందని హెచ్చరించారు. అయితే ఈ దశలో ట్రంప్ మొండివైఖరి కారణంగా అమెరికా పెత్తనం చెలాయించాలన్న పట్టుదల కనిపిస్తోంది. ప్రపంచ దేశాలు ఏమైనా తనకు అక్కర్లేదన్న ధోరణి కనిపిస్తోంది.

# ప్రభుత్వ రాయితీ బియ్యం పంపిణీ పారదర్శకంగా జరగాలి

**జిల్లాలోని రేషన్ డీలర్లతో పట్టణంలో సమావేశం ఏర్పాటు**
**తెల్ల రేషన్ కార్డుదారులకు మాత్రమే రాయితీ బియ్యం తీసుకునే అర్హత.**
**దుర్వినియోగానికి పాల్పడితే రేషన్ డీలర్ల పై క్రిమినల్ కేసులు నమోదు**
**ఇదివరకే బ్రోకర్ దర్యాప్తులో డీలర్ పై కేసు నమోదు - రిమాండ్**
**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, (విజన్ ఆంధ్ర) జిల్లాలో ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమాలను అరికట్టేందుకు పట్టణంలోని రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. తెల్ల రేషన్ కార్డుదారులకు మాత్రమే రాయితీ బియ్యం సరఫరా చేయాలని, ఇతరులకు విక్రయించడం లేదా బ్రోకర్లతో కుమ్మక్కై దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రాయితీ బియ్యాన్ని అక్రమంగా సేకరించి మార్కెట్‌లో విక్రయించే బ్రోకర్లపై బైండోవర్ చర్యలు తీసుకుని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేస్తామని తెలిపారు. పదేపదే నిబంధనలు ఉల్లంఘించిన డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేసే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఒక బ్రోకర్ వ్యవహారంలో సంబంధిత డీలర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.ప్రజలు ప్రభుత్వ రాయితీ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి అక్రమాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అదేవిధంగా కొందరు బ్రోకర్లు మహారాష్ట్రకు రాయితీ బియ్యాన్ని తరలిస్తూ పట్టు పడడం జరిగిందని మహారాష్ట్ర లో కొనుగోలు చేసే వ్యక్తిపై సైతం కేసులు నమోదు పడతాయని తెలిపారు. ముఖ్యంగా ప్రజలు రాయితీ బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని బ్రోకర్లకు విక్రయించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ఒకవేళ బ్రోకర్లు కొనుగోలు చేసిన ప్రజల పేర్లు తెలియజేస్తే వారిపై సైతం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి వెనకాడబోమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిటి ఎన్ఫోర్స్మెంట్ మహేష్, వన్టౌన్ సీఐ బి సునీల్ కుమార్ విమెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ ఎస్సై రమ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దొంగ వస్తువులు కొనుగోలు చేసిన స్క్రాప్ దుకాణ యజమాని అరెస్ట్ రిమాండ్

**దొంగతనం చేసిన వ్యక్తి, దొంగ వస్తువులు కొనుగోలు చేసిన వ్యక్తి ఇద్దరూ అరెస్ట్ రిమాండ్**
**బోథ్ సీఐ డి. గురుస్వామి**

బజార్ హత్నూర్, ఫిబ్రవరి 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల 20వ తేదీన దిగ్నూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అందే స్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బజారహత్నూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు బోథ్ సీఐ డి. గురుస్వామి తెలిపారు.గత నెలలో దిగ్నూర్ గ్రామానికి చెందిన ఒక బోర్‌వెల్ పాడవడంతో, అందులోని పది పైపులను బయటకు తీసి అదే గ్రామానికి చెందిన కొరెల్లి రామకృష్ణ ఇంటి స్థలంలో ఉంచారు. ఈ నెల 16వ తేదీన యజమాని ఇంట్లో ఎవరూ లేని సమయంలో, కొరెల్లి రామకృష్ణ ఆ పైపులలో ఆరు పైపులను దొంగిలించినట్లు తెలిపారు.అందులో నాలుగు పైపులను ఇచ్చోడాలోని షేక్ ముజాహిద్ అనే స్క్రాప్ దుకాణ యజమానికి విక్రయించినట్లు విచారణలో తేలింది. దొంగతనం చేసిన వస్తువులు అని తెలిసినా కొనుగోలు చేసినందుకు షేక్ ముజాహిద్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అలాగే దొంగతనం చేసిన రామకృష్ణను కూడా




అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు.దొంగిలించిన వస్తువుల విలువ సుమారు రూ. 3,000 వరకు ఉంటుందని తెలిపారు.దొంగతనం చేసిన వస్తువులను కొనుగోలు చేసే స్క్రాప్ దుకాణ యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బజారహత్నూర్ ఎస్సై జి సంజయ్ పాల్గొన్నారు.

# పాత మొబైల్ ఫోన్లతో సైబర్ మోసాలు ఇద్దరు అరెస్ట్

**ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20,( విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ రూరల్ మండలం పరిధిలోని రాంపూర్ ఎక్స్ రోడ్ వద్ద పాత కీప్యాడ్ మొబైల్ ఫోన్లు సేకరిస్తూ, వాటి ద్వారా భారీ ఎత్తున సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు.నిందితులు పాత మొబైల్ ఫోన్లు తక్కువ ధరకు కొనుగోలు చేసి, వాటిలోని డేటా, సిమ్ కార్డులు, ఐఎంఈఐ నంబర్లు సేకరించి, బ్యాంకు అధికారులు లేదా కస్టమర్ కేర్ ప్రతినిధులుగా నటిస్తూ అమాయక ప్రజలను ఓటిపి లు అడిగి మోసం చేసి వారి ఖాతాల నుండి డబ్బులు దోచుకునేవారని విచారణలో వెల్లడైంది. స్క్రాప్ మొబైల్ భాగాలను హైదరాబాద్‌లో విక్రయిస్తూ లాభం పొందుతున్నట్లు నిందితులు అంగీకరించినట్లు తెలిపారు. పోలీసులు వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు: యాక్టివా స్కూటీ - 1,రెండు స్మార్ట్ ఫోన్లు,20 కీప్యాడ్ మొబైల్ ఫోన్లు,38 మొబైల్ బ్యాటరీలు,మొబైల్ విడిభాగాలుజప్తు చేశారు.రూరల్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుల వివరాలు:ఏ1: మొహమ్మద్ ఆసిఫ్ (39 సం.) తండ్రి, మొహమ్మద్ సమీమ్ చిరునామా: ఇంటి నెం. 611, కురేషియాన్, హసన్‌పూర్ లుహారీ, ఉత్తరప్రదేశ్.ఏ2: అజామ్ ఖురేషి (35 సం.) తండ్రి అక్బర్ చిరునామా: ఇంటి నెం. 387, బుత్రాడా గ్రామం, షామ్లీ జిల్లా, ఉత్తరప్రదేశ్ప్రజలు పాత మొబైల్ ఫోన్లు విక్రయించే




ముందు జాగ్రత్తలు పాటించాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉ ండాలని డిఎస్పీ సూచించారు.సైబర్ నేరాలపై వెంటనే 1930కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.పాత మొబైల్ ఫోన్లను అమ్మే ముందు యజమానులు జాగ్రత్తలు పాటించాలని గుర్తుతెలియని వాళ్ళకి అమ్మ వద్దని తెలిపారు. అదేవిధంగా మొబైల్ షాప్ యజమానులు మొబైల్ ను కొనుగోలు చేసే ముందు యజమానుల ధ్రువపత్రాలను మరియు సరైన బిల్లులను సరిచూసుకొని పాత మొబైల్ ఫోన్లను కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై వి విష్ణువర్ధన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బరంపూర్ శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**పూర్ణకుంభంతో జిల్లా ఎస్పీ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**
**స్వామివారికి దర్శించి, పూజా కార్యక్రమాలు నిర్వహించిన జిల్లా ఎస్పీ**

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం బరంపూర్ గ్రామం లో ఉన్న సుప్రసిద్ధ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులపాటు జరగనున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొనడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారిని దర్శించడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించిన జిల్లా ఎస్పీ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. స్వామివారి కరుణ కృపా



కటాక్షాలు జిల్లా ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, తాంసి ఎస్ఐ ఎస్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

# సవాలు విసిరి, సమయం వచ్చేసరికి హౌస్ అరెస్ట్ పేరుతో ఎమ్మెల్యే వెనకడుగు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(విజన్ ఆంధ్ర)సవాలు విసిరి వెన్నుచూపిన ఎమ్మెల్యే కామారెడ్డి కాలేజీ భూముల అవినీతిపై కాంగ్రెస్ ధ్వజం.ూకామారెడ్డిపట్టణంలోని డిగ్రీ కళాశాల భూముల వ్యవహారం ఇప్పుడు రాజకీయ దుమారం రేపుతోంది. అవినీతి ఆరోపణలపై చర్చకు రావాలని సవాలు విసిరి, తీరా సమయం వచ్చేసరికి హౌస్ అరెస్ట్ పేరుతో ఎమ్మెల్యే వెనకడుగు వేశారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు నాయకులు ఐరేని సందీప్ కుమార్ ,పట్టణ అధ్యక్షులు పండ్లరాజు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి ,ఎమ్మెల్యే తీరును ఎండగట్టారు.మా నాయకుడి ఇంటి పత్రాల ఆరోపణకు ఈగో సాక్ష్యం పత్రాలు చూపిస్తున్నాం,ూఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు లేవనెత్తిన ప్రధానాంశాలు ఇవే:ూ1. కమిటీలో సభ్యత్వంపై ప్రశ్నలుూఅసలు కాలేజీ పరిరక్షణ కమిటీలో ఎమ్మెల్యే మెంబర్‌గా ఎలా అయ్యారో సమాధానం చెప్పాలి.ూమీ తండ్రి కె.పి. రాజారెడ్డి గారు కోశాధికారిగా, మీరు సభ్యులుగా ఉన్న కమిటీలో జరిగిన అక్రమాలకు మీరే బాధ్యత వహించాలి.ూమీ మిత్రుడైన అరోరా కాలేజీ యాజమాన్య కుటుంబానికి ఈ కమిటీలో చోటు ఎలా కల్పించారు?ూ2. భూ పత్రాల మాయాజాలం - రూ. 6 కోట్ల అప్పుూకాలేజీ భూములకు సంబంధించిన పత్రాలు మీ తండ్రి వద్ద ఉండగా, అవి అరోరా కాలేజీ యాజమాన్యం చేతికి ఎలా వెళ్లాయి?ూఆ పత్రాలను బ్యాంకులో కుదువ పెట్టి 6 కోట్ల రూపాయల అప్పు తీసుకున్న మాట వాస్తవం కాదా? అందులో మీ వాటా ఎంతో ప్రజలకు చెప్పాలి.ూకొత్త వారికి కమిటీలో సభ్యత్వం ఇచ్చిన వెంటనే పాత కమిటీ సభ్యులందరూ ఎందుకు రాజీనామా చేశారు?ూ3. ప్రభుత్వ సంస్థలకు ఇచ్చిన భూముల లెక్కలేవి?ూసబ్‌స్టేషన్, ఎఫ్.సి.ఐ (ఎఫ్సీఐ ) గోదాం, ఆర్ అండ్ బి (ఆర్ అండ్ బి ), టెక్రియల్ సబ్‌స్టేషన్‌లకు కేటాయించిన భూముల ద్వారా కాలేజీ కమిటీకి కోట్లాది రూపాయలు వచ్చాయి.ూఆ నిధులన్నీ ఎటు వెళ్లాయో, వాటి లెక్కలేమిటో బహిర్గతం చేయాలిూ4. భవన నిర్మాణాల్లో దొంగ లెక్కలుూఅరోరా కాలేజీ మరియు కర్షక్ బి.ఎడ్ కాలేజీ యాజమాన్యాలు తాము సొంతంగా బిల్డింగులు కట్టుకున్నామని చెబుతున్నాయి.ూఅయితే, వారు కట్టుకున్న భవనాలపై కమిటీ వారు దొంగ లెక్కలు చూపించి నిధులు డ్రా చేయడం వెనుక ఉన్న మర్మమేమిటి?"మేము ఆధారాలతో సహా చర్చకు రావడానికి సిద్ధంగా ఉన్నాం. కాలేజీ భూములను కాపాడాల్సిన బాధ్యత కలిగిన కమిటీ సభ్యులే అవినీతికి పాల్పడటం సిగ్గుచేటు. ఈ కుంభకోణంపై ఎమ్మెల్యే గారు ప్రజలకు ఖచ్చితంగా సమాధానం చెప్పి తీరాలి." అని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.

# నేను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**- అక్కస్సుతో శనివారం క్యాంపు కార్యాలయం పై దాడికి దిగారు. ఎమ్మెల్యే**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర)కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి మాట్లాడుతూ ఖాదీ అంటే కలెక్షన్లు కాదు సర్వీస్ అనే దిశగా నేను పని చేస్తున్న.నేను లెటర్లు రాస్తే వచ్చిన నిధులను తానే తెచ్చామని చెప్పుకుంటూ ఇంచార్జీ మంత్రిని తీసుకువచ్చి షబ్బీర్ అలీ ప్రారంభోత్సవాలు చేస్తున్నారు.గత రెండు ఏళ్లుగా కామారెడ్డి నియోజకవర్గంలో నేను ఏమి మాట్లాడకుండా ఉంటే ఈ నియోజకవర్గానికి నవాబులాగ షబ్బీర్ అలీ చెలాయిస్తున్నారు.ఎదుటి వాళ్ళు బూతులు మాట్లాడే స్థాయికి నీ ప్రవర్తన మారింది.ప్రభుత్వ కళాశాలకు చెందిన భూములను లీస్ కు ఇవ్వడం ద్వారా ప్రభుత్వ కళాశాలకు ఆ స్థలాల కిరాయిలు వస్తున్నాయి.కళాశాల భూములకు సంబంధించి ఓ కాంగ్రెస్ నాయకుడు చేసిన విమర్శలకు అతన్ని ప్రభుత్వ కళాశాల వద్దకు చర్చకు రమ్మంటే కాంగ్రెస్ నాయకులు వందల సంఖ్యలో వచ్చి నా క్యాంపు కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకులు దాడికి యత్నించారు.నేను చేసిన సవాల్ కు ఉదయం ప్రభుత్వ కళాశాల వద్దకు వద్దామంటే కామారెడ్డి శాంతి భద్రతల దృష్ట నన్ను బయటకి రావద్దంటే వారికి సహకరించి నేను బయటకు రాలేదు.గతంలో ఎన్నిసార్లు పోటీ చేసినా, ఎక్కడ పోటీ ఓటమిపాలైన షబ్బీర్ అలీ అవినీతి బాగోతం గురించి ముఖ్యమంతి రేవంత్ రెడ్డి కి చెప్పడం జరిగింది.ఇప్పటి వరకు కామారెడ్డిలో ఏది జరిగిన భరించా ఇక నుండి భరించే ప్రసక్తే లేదు.ప్రభుత్వ కళాశాల ఆస్తుల విషయంలో నేను ఏమైనా అవినీతి చేసినట్టు డాక్యుమెట్స్



ప్రూఫ్స్ తో నిరూపిస్తే జిల్లా కలెక్టర్ ఉండి శాసన సభ స్పీకర్ సలహాతో నేను నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా.గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో ఏర్పడ్డ తెలంగాణ యూనివర్సిటీని కామారెడ్డి ప్రభుత్వ కళాశాల స్థలంలో ఏర్పాటు చేయాలని నేను మా నాన్నతో అప్పటి ముఖ్యమంతి రాజశేఖర్ రెడ్డి తో మాట్లాడినా అప్పుడు ఈ షబ్బీర్ అలీ మంత్రి హోదాలో ఉండి కూడా కామారెడ్డికి ఏమి చేయని వ్యక్తి.- నేను తప్పు చేసినట్టు నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా.వచ్చే సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తా మీరు అసలైన నాయకులైతే ఆ రోజు వచ్చి నా తప్పు నిరూపించి మొగోళ్ళు అనిపించుకోండి.మా కుటుంబంపై వచ్చిన ఆరోపణల విషయంలో నా నిజాయితీ నిరూపించుకునేదాక ఊరుకునే ప్రసక్తే లేదు..- సినిమా ఇప్పుడే మొదలైంది ట్రైలర్ మాత్రమే వదిలాము.కార్యకర్తలను ఎవరిని రావొద్దంటేనే ఇలా ఉంది.కార్యకర్తలు అందరినీ పిలుపునిస్తే ఏ స్థాయిలో ఉంటుందో తెలుసా.రేపటి నుంచి గ్రామాలలో తిరుగుతా ఎవరొస్తారు రండి,- ఎవరు అడ్డుకుంటారో అడ్డుకోండి..ాతో వచ్చేవారు వస్తారు.నేను ఏ తప్పు చేయలేదు.మున్సిపాలిటీలో తప్పు జరగకుండా చూస్తానని చెప్పాను అంతే..కాంగ్రెస్ టిఆర్ఎస్ కలిసి మున్సిపాలిటీ కైవసం చేసుకున్నాయి.తప్పు జరగకుండా చూస్తానన్నందుకే అక్కస్సుతో శనివారం నాపై దాడికి దిగారని అన్నారు.

# మృతుడి కుటుంబానికి చేయుత మిత్ర సభ్యుల ఆర్థిక సహాయం

విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి) ఫిబ్రవరి 21:-ఎల్లారెడ్డిపేట మండలం పదిర గ్రామానికి చెందిన కంచర్ల కిషన్ ఆకస్మికంగా మరణించగా ఆయనకు భార్య ముగ్గురు చిన్న ఆడపిల్లలు ఉండడంతో ఎల్లారెడ్డి పేట మండలానికి చెందిన చేయూత మిత్ర ఫౌండేషన్ సబ్యులు మృతిని కుటుంభానికి 17000 రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి ఔదార్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు కుంబాల సుధాకర్ రెడ్డి,సభ్యులు జవాజీ మహేందర్ గౌడ్, తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్, గన్నా మల్లారెడ్డి, కోల చంద్రశేఖర్ గౌడ్,గంప శంకర్, పాల్గొన్నారు.



# 102,108 సిబ్బందికి కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పురస్కారాలు

జన్నారం, ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) : 102, 108 సిబ్బంది కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవ పుర స్కారాలు అందుకున్నారు. జన్నారం మండల 102, 108 అంబులెన్స్ పైలెట్ కొట్టే రవికుమార్, ఎమర్జెన్సీ మెడిక ల్ టెక్నీషియన్ చుంచు తిరుప తిలు జిల్లాలోనే అత్యుత్తమ సేవలందించినందుకు గాను శనివారం రోజున జిల్లా కలెక్టర్ దీపక్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాలు స్టార్ పై లెట్ అవార్డులను అందుకున్నారు.

ఈ కార్యక్రమం లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సామ్రాట్, మంచిర్యాల జిల్లా కోఆర్డినేటర్ కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణాల్లో నోటి పరిశు భ్రతను విస్మరించొద్దు

## -పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) : ప్రజలు తమ ప్రయాణ సమయంలో నోటి పరిశుభ్రతను కాపాడుకోవడం ఎంతో ముఖ్యం అని పబ్లిక్ హెల్త్ డెంటిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ సోనియా దత్తా(ఎండిఎస్, పీహెచ్డీ) శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ 40 శాతం కంటే ఎక్కువ మంది ప్రయాణంలో రోజుకు కనీసం ఒక్కసారైనా పళ్ళు తోముకోవడం మానేస్తారని తెలిపారు. ఇది విమానాలలో నిర్జలీకరణం లాలాజల ఉత్పత్తి తగ్గడానికి దారితీస్తుందని తెలిపారు. తద్వారా నోటి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని పరిశోధనలో తేలినట్లు చెప్పారు. ఐడిఎ గుర్తింపుతో పుదీనా, లవంగం, కర్పూరం వంటి ఆయుర్వేద మూలికలు గల డాబార్ రెడ్ టూత్ పేస్ట్ వాడటం వల్ల ఈ మార్పులను ఎదుర్కోవడంలో ప్రభావవంతంగా ఉంటాయని తెలిపారు. ఎంత అలసిపోయినా రాత్రి పూట బ్రష్ చేయడం మరువద్దని సూచించారు.

## మున్నూరు కాపు భవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర)హనుమకొండ 11వ డివిజన్ పరిధిలో నిర్మాణంలో ఉన్న మున్నూరు కాపు సంఘ భవన పనులను శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఎక్కడ కూడా నాణ్యతలో రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్న తీరుపై కాపు సంఘ ముఖ్య నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఎమ్మెల్యే తెలిపారు. గ్రౌండ్ లెవల్ పనులు పూర్తయిన నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాన్ని ప్రణాళికాబద్ధంగా కొనసాగించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు భవన కమిటీ కన్వీనర్ ఇ.వి. శ్రీనివాస్ రావు, ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ విజయలక్ష్మి సురేందర్, కాపు నాయకులు కట్కం పెంటయ్య, గైనెని రాజన్, ఏనుగుల రాంప్రసాద్, కనుకుంట్ల రవికుమార్, వెంకటేశ్వర్లు, పాటి శ్రీనివాస్ మాడిశెట్టి రమేష్, రాజకుమార్, మహేందర్, ఆర్ & బి ఏఈ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపికకు దరఖాస్తు చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర)మార్చి 25 లోగా బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ నిర్వహించే బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ క్రింద పాఠశాలల ఎంపిక కోసం 2026-27 విద్యా సంవత్సరానికి ప్రసిద్ధ, గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు చేసుకునే పాఠశాలలు స్టేట్ లేదా సెంట్రల్ బోర్డు ద్వారా గుర్తింపు పొంది ఉండాలని, గత 5 సంవత్సరాల్లో 7వ, 10వ తరగతిలో 90 శాతం కంటే ఎక్కువ ఉత్తీర్ణత, 50 శాతం కంటే అధిక విద్యార్థులకు ఫస్ట్ క్లాస్ ఉత్తీర్ణత సాధించి ఉండాలని అన్నారు. పాఠశాలలకు విశాలమైన గదులు, క్రీడా ప్రాంగణం, విద్యార్థులకు మెరుగైన సదుపాయాలు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, అనుభవజ్ఞులైన అర్హత కలిగిన బోధనా సిబ్బంది, 50 శాతం కంటే ఎక్కువ సాధారణ సిబ్బంది ఉండాలని అన్నారు. ఆసక్తి, అర్హత కల్గిన ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు తమ సర్టిఫికెట్లతో డిప్యూటీ డైరెక్టర్, షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ, ఎస్ -34 , కలెక్టరేట్ సముదాయం, వి. వెంకటాయపాలెం, ఖమ్మం కార్యాలయంలో మార్చి 25 లోగా సమర్పించాలని అన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ ఎంపిక కలెక్టర్/చైర్మన్ అధ్యక్షతన జిల్లా ఎంపిక కమిటీ ద్వారా జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభం చేసిన ఎమ్మెల్యే రాగమయి



సత్తుపల్లి,ఆర్ సి,ఫిబ్రవరి21(విజన్ ఆంధ్ర)న్యూస్:సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలోని పెనుబల్లి మండలం కారాయిగూడెం గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు ను శనివారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని రానున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలలో ఆశ్వీరదించాలని కోరారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుడు బత్తుల నాగరాజు దంపతులు రాగమయి కు శాలువకప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో: మట్టా అభిమానులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీల సర్పంచుల ఐదు రోజుల శిక్షణ తరగతులు పూర్తి

**పార్టీలకు అతీతంగా గ్రామీణాభివృద్ధి పై పంచాయతీ పాలకవర్గం పట్టు సాధించాలి**

**భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్**

**ప్రతి అభివృద్ధి పనులపై పంచాయతీ పాలకవర్గం పారదర్శకత తో తీర్మానంపై చర్చించాలి**

**జిల్లా పంచాయతీ రాజ్ అధికారులు. డీ పీ ఓ**

**జూలూరుపాడు ఎం పి ఓ తులసీరామ్ చేతుల మీదుగా ట్రైనింగ్ సర్టిఫికెట్ తీసుకున్న జూలూరుపాడు మండల సర్పంచులు.**









జూలూరుపాడు ఫిబ్రవరి 22 (విజన్ ఆంధ్ర) జూలూరుపాడు మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు గత ఐదు రోజులు గా ఫిబ్రవరి 17వ తారీకు నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐదు రోజుల సర్పంచుల శిక్షణ తరగతులు నిర్వహించారు. కొత్తగూడెం మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీలో జరిగిన శిక్షణ తరగతులకు హాజరయ్యారు. శిక్షణ తరగతుల లో పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పంచాయతీ అభివృద్ధి పట్ల కేంద్ర రాష్ట్ర నిధుల స్పష్టత కల్పించారు. గ్రామపంచాయతీ పాలకవర్గం పరిపాలన విధానాలని సర్పంచులు తమ సచివాలయ పాలకవర్గం పట్ల చూపించాల్సిన నైతిక విలువలు విధివిధానాల పట్ల అవగాహన కల్పించారు. నూతనంగా ఎన్నుకో బడ్డ సర్పంచులు రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి పరిచే విషయముల పై అవగాహన కలిగి ఉన్న ప్రతి ప్రజాప్రతినిధుల ప్రభుత్వ అధికారుల స్నేహ పూరిత సలహా సూచనల మేరకు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. గ్రామ సర్పంచ్ అనగానే గ్రామపంచాయతీ ప్రధమ పౌరుడుగా గుర్తుంచుకోవాలని ఆ పదవీకాలంలో తమ ప్రవర్తన తీరును నిజాయితీ నిబద్ధతతో ప్రజాక్షేత్రంలో ఎదగాలి. పంచాయతీ సర్పంచుల పట్ల చిత్తశుద్ధితో ఐదు రోజులు శిక్షణ తరగతులు పూర్తి చేసి గ్రామ అభివృద్ధి పనులు పై పూర్తి సమాచారం అందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారులు గ్రామ సర్పంచుల కు ఎంతో ఓర్పుతో సహనంతో గ్రామపంచాయతీ అభివృద్ధి వైపు అడుగులు వేసే దానికి విధివిధానాల పట్ల అవగాహన కల్పిస్తూ శిక్షణ పూర్తి చేసిన అనంతరం జూలూరుపాడు మండల పంచాయతీ అధికారి ఎం పి ఓ తులసి రామ్ చేతుల మీదుగా మండల పంచాయతీ సర్పంచులు ప్రశంస పత్రాలను తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ కు డిపిఓ జిల్లా పంచాయతీ శాఖ అధికారులు కు జూలూరుపాడు మండల పంచాయతీల నూతన సర్పంచులు తరపు నుండి కృతజ్ఞతలు తెలిపారు.

# పనుల నాణ్యతలో రాజీ పడొద్దు మరో ఏడు దశాబ్దాలు నిలిచేలా నిర్మించాలి

**పాలిటెక్నిక్ నూతన భవన నిర్మాణ పనులు పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**





హన్మకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర)1955 సంవత్సరంలో దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో నిర్మితమై, 70 ఏళ్ల ఘన చరిత్రతో ప్రపంచానికి వేలాది మంది ఇంజనీర్లను అందించిన వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పునర్నిర్మాణం (28 కోట్లతో) తన హయాంలో జరుగుతుండటంతో నిర్మాణ పనుల్లో అధికారులు, గుత్తేదారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. శంకుస్థాపన రోజున నిర్దేశించిన గడువుకంటే ముందుగానే మహిళా వసతి గృహ నిర్మాణ పనులు పూర్తవడంపై హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, నిర్మాణం పూర్తయిన హాస్టల్‌ను సందర్శించి సంబంధిత అధికారులు డీ.ఈ. రవీందర్, ఏ.ఈ. మహేందర్ మరియు గుత్తేదారును అభినందించారు. ఇదే స్ఫూర్తితో కళాశాల ప్రధాన భవన నిర్మాణ పనులను కూడా వేగవంతం చేసి త్వరితగతిన విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు. నిర్మాణ పనుల్లో ఎక్కడ కూడా నాణ్యత ప్రమాణాల్లో రాజీ పడకుండా, దీర్ఘకాలం నిలిచేలా నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యా అవగాహన కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులు, కరపత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. తదనంతరం కళాశాల సిబ్బంది ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బైరి ప్రభాకర్, ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రామప్రసాద్, ప్రభుత్వ పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సంగీత్, కళాశాల సిబ్బంది పి. శ్రీనివాస్, శివకుమార్, పూర్వ విద్యార్థులు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, టీ.ఎన్. స్వామి, ప్రకాశ్, సుధాకర్ రావు, దొడ్డిపల్లి కుమార్, వసంత్ కుమార్, శశికుమార్ మరియు ప్రస్తుత విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ లో ఘనంగా మాతృభాషా దినోత్సవం





ఖమ్మం బ్యూరో ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) ప్రపంచ ప్రజలందరూ వారి వారి మాతృభాషా గౌరవాన్ని , ఔన్నత్యాన్ని గుర్తుచేసుకొని వాటిని అభివృద్ధి పరుచుకొనుటకుగాను ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 21న అందరం 'అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం' జరుపుకుంటామని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ పేర్కొన్నారు. ఇల్లెందులో గల విజ్ఞాన్ విద్యాసంస్థ ఏర్పాటు చేసిన 'మాతృభాషా దినోత్సవ' ప్రత్యేక కార్యక్రమ సదస్సులో ఆయన మాట్లాడుతూ మన మాతృభాష 'తెలుగు' కు గల అక్షరాల ప్రత్యేక గుణం వల్ల 'నికోలో కొంటి' అనే యాత్రికుడు దీనిని 'ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్' అని పిలిచారని గుర్తుచేస్తూ నన్నయ, తిక్కన, ఎర్రన్న వంటి కవుల నుండి నేటి ఆధునిక శ్రీ శ్రీ, దాశరధి లాంటి గొప్ప కవులు మన మాతృభాషను సుసంపన్నం చేసి చరితార్థులయ్యారని పేర్కొన్నారు. ఎంతో ఘనచరిత్ర గల తెలుగు ప్రజల మాతృభాష భారత ప్రభుత్వం చే 2008లో 'ప్రాచీన భాషా' హోదా పొందిందని పేర్కొంటూ శిశువుకు ఉగ్గుపాలతో నేర్పే భాష మాతృభాష అని, ఇది అత్యంత సహజంగా, ఎలాంటి ప్రయత్నం లేకుండా నేర్చుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. మాతృభాష అనేది కేవలం మాట్లాడుకునే మాధ్యమమే కాకుండా అది మన అస్తిత్వాన్ని, సంస్కృతిని, వారసత్వాన్ని, సంప్రదాయాల్ని,జ్ఞాన సంపదను, జీవన విధానాన్ని భవిష్యత్ తరాలకు అందజేసే ఒక అపూర్వ సాధనమని సూర్యనారాయణ తెలియజేశారు. దీనిని కాపాడుకుంటూ 'దేశభాషలందు తెలుగు లెస్స 'అనే వాక్యాన్ని నిజం చేయుటకు ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా కృషిచేయాలని తెలియజేస్తూ మనకు మాత్రమే ప్రత్యేకమైన 'అవధానప్రక్రియ' మన మాతృభాషకు గల వైశిష్ట్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిందని పేర్కొన్నారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన సంస్థ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ తివారీ మాట్లాడుతూ మాతృభాష ద్వారా నేర్చుకునే చదువు అవగాహనతో కూడుకొని ఉంటుందని, మంచి ధారణశక్తి, విషయ పరిజ్ఞానం, లోతైన జ్ఞాన సంపద మాతృభాషా ద్వారా విద్యనభ్యసించిన వారికి అబ్బే సహజ గుణాలను పేర్కొన్నారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు గారు పేర్కొన్నట్లు మాతృభాష కండ్లు అయితే పరభాష కళ్లద్దాల వంటిదని, కళ్ళు లేకపోతే ఎలాంటి కళ్లద్దాలు ధరించినా ఉపయోగం శూన్యమని తెలియజేస్తూ చైనా, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలు తమ మాతృభాషలోనే విద్యాబోధనతో ప్రపంచాన్ని శాసించే స్థాయికి చేరాయని గుర్తు చేస్తూ తెలుగు రాష్ట్రాలు ఉన్నత స్థాయి వరకు బోధనా మాధ్యమంగా తెలుగును తప్పనిసరిచేయాలని తద్వారా రాబోయే తరాలు జ్ఞానసంపదా కేంద్రాలుగా విలసిల్లే సదవకాశం కలుగుతుందని అభిప్రాయపడ్డారు.

# ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయు ల సమావేశం

జన్నారం, ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) : ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమా వేశం నిర్వహించారు. జన్నారం మండలంలోని కిష్టపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజున విద్యార్థుల తల్లిదండ్రులకు, ఉపాధ్యాయు లకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ వాసాల నరేష్ హాజరై ఆయన మా ట్లాడుతూ విద్య ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని విద్యార్థులు చదువును కష్టంతో కాకుండా ఇష్టంతో క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటే ఉన్నత శిఖ రాలను అధిరోహించవచ్చని అన్నారు. తల్లిదండ్రు లు విద్యార్థులను సరైన సమయానికి పాఠశాలకు పంపించడం తోపాటు ఇంటి వద్ద సైతం విద్యార్థు లు చదువుకునేలా చూడాలని కోరారు. అనంతరం విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేయడానికి అ దే గ్రామానికి చెందిన నస్పూరి సత్యవతి తిరుపతి దంపతులు 5 వేల విలువగల స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ స్వప్న, ప్రధానోపా ధ్యాయులు లావుడ్యా సుధాకర్, వార్డు సభ్యులు నల్లల తిరుపతి, బండారి అమృత, ఉపా ధ్యాయులు లక్ష్మయ్య, నాగలక్ష్మి, విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు





# చంద్రగిరి హిల్ వ్యూను ప్రారంభించన చంద్రగిరి ప్రాపర్టీస్

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) : ప్రముఖ రియల్టీ డెవలపర్ చంద్రాగిరి ప్రాపర్టీస్ ఉత్తర బెంగళూరులో చంద్రాగిరి హిల్ వ్యూ పేరుతో ప్రీమియం ప్లాట్ల ప్రాజెక్టును ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో రెండు నివాస ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత కర్ణాటక మార్కెట్‌లోకి ప్రవేశించినట్లు చెప్పారు. బెంగళూరులో ఇది కంపెనీకి మొదటి ఫ్లాగ్‌షిప్ ప్రాజెక్ట్ అని పేర్కొన్నారు. సుమారు 7.5 ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ ప్రాజెక్టులో ఒక్కొక్కటి 1,800 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన 87 ప్రత్యేక నివాస ప్లాట్లు ఉన్నట్లు చెప్పారు. కేఐఏడీబీ ఇండస్ట్రియల్ పార్క్, దేవనహల్లి బిజినెస్ పార్క్, రాబోయే ఏరోస్పేస్, టెక్నాలజీ హబ్‌లకు సమీపంలో ఉండటంతో ఈ ప్లాట్లకు మంచి విలువ ఉంటుందని తెలిపారు. ల్యాండ్‌స్కేప్ పార్కులు, జాగింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు, పార్టీ లాన్‌లు, బీబీక్యూ ప్రాంతాలు, మల్టీపర్పస్ కోర్టులు, సీనియర్ సిటిజన్ జోన్‌లు, పిల్లల ఆట స్థలాలు వంటి సౌకర్యాలు కలిగి ఉందన్నారు. కేవలం స్వల్పకాలిక పెట్టుబడిగా మాత్రమే కాకుండా, దీర్ఘకాలిక నివాస అవసరాలకు తగినట్లుగా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం

**కలెక్టర్ వారి కార్యాలయం(భూసేకరణ)**

**నాగర్ కర్నూల్ జిల్లా**

(భూసేకరణ,పునరావాస,పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013(చట్టం30/2013) సెక్షన్11(1)మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ,పునరావాస,పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ప్రకారము

No. G2/180/2026

Gaz.No.42/2026 తేది: 09-02-2026

**ఫారం-VI**

**(ప్రాథమిక ప్రకటన)**

నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని సిర్సవాడ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్‌లో ఉదహరించిన ఎ.3.30 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్-55 (Minor-MR-3) నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 3.30 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్-55 (Minor-MR-3) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను ప్రాథమిక ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

**షెడ్యూల్**

గ్రామం:సిర్సవాడ మండలం: తాడూరు జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర సం | సర్వే నెం/ ఎస్.డి నెం | పట్టా/ ఇనాం etc, | భూవర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుంటలు | పట్టాదారు పేరు అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు | | | చెట్లు | | నిర్మాణములు | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | ఉ | ద | తూ | ప | చెట్ల పేర్లు | చెట్ల సంఖ్య | వర్గము | విస్తీర్ణము |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 70 | పట్టా | మెట్ట | 0.241/2 | గోగిరెడ్డి సూర్య చంద్రమ్మ భర్త గోవిందరెడ్డి (0.14 1/2)<br>తిర్మల్‌రెడ్డి రాంరెడ్డి తండ్రి వెంకటేశ్వర్‌రెడ్డి (0.10)<br>గంట రాజశేఖర్‌రెడ్డి తండ్రి బ్రహ్మారెడ్డి<br>గంట వెంకటేశ్వర్‌రెడ్డి తండ్రి చిన్న రాంరెడ్డి<br>చింతలపూడి సూర్యనారాయణరెడ్డి తండ్రి వెంకటేశ్వర్‌రెడ్డి<br>గోగిరెడ్డి చంద్రమ్మ భర్త రామకృష్ణారెడ్డి | VB | 69 | 71 | 59 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 69 | పట్టా | మెట్ట | 0.12 | జున్ను వెంకట్ నారాయణరెడ్డి తండ్రి బస్విరెడ్డి(0.12)<br>గోగిరెడ్డి గోపిరెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి | 70 | 63 | 68 | 61 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 68 | పట్టా | తరి | 0.21 1/2 | జున్ను రాములమ్మ భర్త వెంకట్‌నారాయణరెడ్డి (0.21 1/2)<br>గోగిరెడ్డి గోపిరెడ్డి తండ్రి లక్ష్మారెడ్డి | 71 | 67 | 76 | 69 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 76 | పట్టా | మెట్ట/ తరి | 0.12 1/2 | బొంకూరి రాములు తండ్రి పెద్ద ఎల్లయ్య (0.06)<br>బొంకూరి మంజుల భర్త రమేషన్ (0.04)<br>బొల్గం కృష్ణయ్య తండ్రి కొటయ్యగౌడ్ (0.02 1/2)<br>బొల్గం భీమమ్మ భర్త కృష్ణయ్య గౌడ్<br>చిన్నగంట సుబ్బిరెడ్డి తండ్రి వెంకటేశ్వర్‌రెడ్డి<br>బొల్గం రవలి గార్డియన్ నాగమణి భర్త కృష్ణయ్య గౌడ్<br>బొంకూరి అరుణ భర్త రాములు<br>బొల్గం శివుడు తండ్రి కృష్ణయ్య గౌడ్<br>బొంకూరి శ్రీలత భర్త రాములు | 72 | 77 | 75 | 68 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 75 | పట్టా | మెట్ట/ తరి | 0.10 | గంట బ్రహ్మారెడ్డి తండ్రి రాంరెడ్డి (0.10)<br>చిన్న గంట పవన్ కుమార్‌రెడ్డి తండ్రి పుల్లారెడ్డి<br>చిన్నగంట వెంకట్ నారాయణరెడ్డి తండ్రి వెంకటేశ్వర్‌రెడ్డి<br>గంట సుందర్ రామ్ రెడ్డి తండ్రి కేశవరెడ్డి<br>గంట గోవర్ధన్‌రెడ్డి తండ్రి కేశవరెడ్డి<br>గంట శ్రీనిజ భర్త శ్రీనివాస్‌రెడ్డి<br>గంట నిర్మల భర్త సుదర్శన్‌రెడ్డి<br>గంట లక్ష్మిపూజిత భర్త రాజశేఖర్‌రెడ్డి | 74 | 78 | 79 | 76 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 78 | పట్టా | మెట్ట/ తరి | 0.21 | గంట కోటిరెడ్డి తండ్రి పెద్దరాంరెడ్డి (0.09)<br>గంట మధుసూదన్‌రెడ్డి తండ్రి పుల్లారెడ్డి (0.02)<br>చిన్నగంట పవన్ కుమార్‌రెడ్డి తండ్రి పుల్లారెడ్డి (0.02)<br>చిన్నగంట సుబ్బిరెడ్డి తండ్రి వెంకటేశ్వర్‌రెడ్డి (0.02)<br>చిన్న గంట వెంకట్ నారాయణరెడ్డి తండ్రి వెంకటేశ్వర్‌రెడ్డి(0.02)<br>గంట బ్రహ్మారెడ్డి తండ్రి రాంరెడ్డి(0.04)<br>గంట లక్ష్మమ్మ భర్త కోట్టిరెడ్డి | 75 | 95 | 79 | 76 | లేవు | లేవు | లేవు | లేవు |
| 7 | 79 | పట్టా | మెట్ట/ తరి | 0.21 1/2 | గంట బ్రహ్మారెడ్డి తండ్రి రాంరెడ్డి (0.12 1/2)<br>గంట జనార్ధన్‌రెడ్డి తండ్రి పెద్ద రాంరెడ్డి (0.08)<br>గంట సుదర్శన్‌రెడ్డి తండ్రి బ్రహ్మారెడ్డి<br>గంట నవిత భర్త విష్ణువర్ధన్‌రెడ్డి<br>సురపురెడ్డి వాసంతి భర్త రవిందర్‌రెడ్డి | 75 | 94 | 80 | 78 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 80 | పట్టా | మెట్ట | 0.28 | తాంతిరెడ్డి పాండు రంగారెడ్డి తండ్రి వెంకటేశ్వర్‌రెడ్డి (0.07)<br>తాతిరెడ్డి రాంరెడ్డి తండ్రి కోటిరెడ్డి (0.04)<br>తాతిరెడ్డి రవిందర్‌రెడ్డి తండ్రి కోటిరెడ్డి (0.04)<br>తాతిరెడ్డి అలివేలమ్మ భర్త రాంరెడ్డి (0.13)<br>దగ్గుల సంధ్యారాణి భర్త అశోక్‌రెడ్డి<br>బీరెడ్డి స్వప్న భర్త అమరేంధర్‌రెడ్డి | 83 | 93 | 81 | 79 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 3.30 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాస,పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ,పునరావాస,పున:స్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 19(1) ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 12 లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు,ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి, నాగర్‌కర్నూల్, మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికారమివ్వనైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 11(4)ననుసరించి జిల్లా కలెక్టరు గారి అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ,విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవిలు జరుపరాదని తెలియచేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యం తరములుగాని,అక్షేపణలు గాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టరు, యం.జి.ఎల్.ఐ.యస్.పి, నాగర్‌కర్నూల్, గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోనవచ్చును.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు,ఇనుము,స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో,ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో,వాటిని స్వీకరించబడును,లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము,నాగర్‌కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

ఇట్టి ప్రతిపాదించిన భూసేకరణ తెలంగాణ ప్రభుత్వము నీటిపారుదల శాఖ G.O.Ms. No 51,తేది.25.07.2027 ద్వారా భూసేకరణ, నష్టపరిహారము, పునరావాస, పునరుపాధి కల్పన చట్టము,2013 లోని అధ్యాయము-II మరియు అధ్యాయము -III అనగా సామాజిక ప్రభావిత అధ్యాయము మరియు ఆహర భద్రత నుండి మినహాయింపును ఇవ్వడము జరిగినది.

సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ,సే),
యూనిట్-I,యం.జి.ఎల్.ఐ.యస్.పి.,
నాగర్ కర్నూల్

సం/-
అదనపు కలెక్టర్
నాగర్ కర్నూల్

సం/-
జిల్లా కలెక్టర్
నాగర్ కర్నూల్

DIPR RO No.1206 /LA/PP/Advt/PUB/2025-26, తేది 21- 02 -2026

## ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య



వెంట్ పల్లి/ ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర): ఆర్థిక ఇబ్బందులతో ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన లక్కం రాజశేఖర్ (45) ఆత్మహత్య చేసుకున్నట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం... లక్కం రాజశేఖర్ మూడు రోజుల క్రితం అతని భార్య తల్లి ఇంటికి వెళ్లగా, శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కి లుంగీతో ఉరి వేసుకుని మరణించాడని, శనివారం ఉదయం ఎంతసేపైనా బయటికి రాకపోవడంతో అనుమానం వచ్చిన మృతుని అన్న లక్కం శ్రీనివాస్ (52) ఇంటికి వెళ్లి చూసి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ పేర్కొన్నారు

# ఆహార భద్రత చట్టం 2013 పకడ్బందీగా అమలు చేయాలి

**– ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20(విజన్ ఆంధ్ర)తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ఆనంద్, గోవర్ధన్ రెడ్డి, శారద, భారతి, జ్యోతి లు శుక్రవారం కామారెడ్డి జిల్లాలోని రామిరెడ్డి మండలం సందర్శించారు. ఆహార భద్రత చట్టం 2013 అమలు నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్–2013 కింద అమలవుతున్న పథకాల పై క్షేత్ర పర్యటనలు నిర్వహించి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత పౌర సరఫరాల , డి డబ్ల్యు ఒ సంక్షేమ కార్యక్రమాల పై జిల్లా స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆహార భద్రత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని,ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని అందుకు అధికారులు తమ వంతు సహాయ సహకారాలు అందించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దాలని తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశం లో ఆహార భద్రత చట్టం 2013 అమలు తీరుపై కమిషన్ సభ్యులు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తో




కలిసి జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అవి వారికి అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. లబ్ధిదారులకు గల చట్టబద్ధమైన హక్కులను అమలు చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో నాణ్యత ప్రమాణాలు పాటించి మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ కేంద్రాల్లో బరువు తక్కువ ఉన్న పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు కోడిగుడ్లు, పోషకాహారం కచ్చితంగా అందించాలని, స్టాక్ రిజిస్టర్లు సరిచూసుకోవాలని జిల్లా సంక్షేమాధికారికి సూచించారు. ఈ సందర్భంగా రేషన్ షాప్ దుకాణాల పనితీరు, ఆహారధాన్యాల కేటాయింపు, లిఫ్టింగ్ పంపిణీ విధానం, పారదర్శకత చర్యలను సమీక్షించారు. స్టాక్ రిజిస్టర్లు, అమ్మకాల రిజిస్టర్లు, కేటాయింపు ఉత్తర్వులు , ఇ–పోస్ లావాదేవీల నిర్వహణను పరిశీలించి లబ్ధిదారులకు ఆహార ధాన్యాలు సకాలంలో అందుతున్నాయా, దారి మళ్లింపు లేదా అక్రమాలు జరుగుతున్నాయా అనే అంశాలపై , ఐసిడిఎస్ పిఎం పోషణ్ పథకాల కింద పోషకాహార సహాయం అమలు, సరఫరా నాణ్యత, క్రమబద్ధతను . అలాగే ప్రసూతి ప్రయోజన పథకం అమలుపై వివరాలు, ఎన్ ఎఫ్ ఎస్ ఏ కింద అర్హత కలిగిన కుటుంబాల గుర్తింపు, కవరేజ్ స్థితి, జిల్లా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ పనితీరు, నిర్దేశిత గడువులో ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై సమీక్షించారు. సామాజిక తనిఖీలు, విజిలెన్స్ కమిటీల పనితీరు, నిల్వ కేంద్రాలు గోదాముల పరిస్థితి, నాణ్యత సంరక్షణ చర్యలపై నివేదికలు లబ్ధిదారులకు నాణ్యమైన ఆహార ధాన్యాలు పారదర్శకంగా, సకాలంలో అందేలా తదితర అంశాల పై చర్చించి అధికారులు చర్యలు తగు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ విక్టర్, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

**– చీఫ్ సూపరెండెంట్ల పాత్ర అత్యంత కీలకం**

**– జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) పదవ తరగతి వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా క్రమబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, ముఖ్యంగా పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరెండెంట్ల పాత్ర అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన పదవతరగతి పరీక్షల నిర్వహణ పై చీఫ్ సూపరెండెంట్లు, శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు ఒత్తిడిలేకుండ పరీక్షలు రాయడానికి అనుకూల వాతావరణం కల్పించాలని అధికారులను ఆదేశించారు. చీఫ్ సూపరెండెంట్లు నియమావళిని ఖచ్చితంగా పాటిస్తూ, పరీక్షల నిర్వహణలో పారదర్శకతను పాటించాలని సూచించారు. ప్రశ్నపత్రాల భద్రత, సమయపాలన, పర్యవేక్షణ వంటి అంశాల్లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు విద్యార్థులకు మానసికంగా ధైర్యం చెప్పి ప్రోత్సహించాలని జిల్లా పాలనాధికారి విజ్ఞప్తి చేశారు. జిల్లా పరిపాలన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని , అందుకు




అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు వచ్చే నెల మార్చి 14 వ తేదీ నుండి ఎప్రిల్ 16 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ పరీక్షలు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లాలో 65 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష ప్రారంభానికి ముందుగానే విద్యార్థులు తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాలను ఆయా రూట్ల వారీగా పోలీస్ ఎస్కార్ట్ మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు చేయడంతో పాటు తగిన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో తాగునీటి వసతి, పరిశుభ్రమైన వాతావరణం తప్పనిసరిగా ఉండేలా చూడాలని సూచించారు. ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలను పరీక్షా కేంద్రాల్లో నియమించి, ప్రథమ చికిత్స సదుపాయం అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ,విద్యార్థులకు రవాణా పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా సమయాలకు అనుగుణంగా బస్సులు నడిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు, ఆన్సర్ షీట్లను తగిన భద్రత మధ్య తరలించాలని, పరీక్షా కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతనే కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన అంశం కావడంతో అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ముఖ్యంగా చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యతాయుతంగా పనిచేయాలని పేర్కొన్నారు. గతం లో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండజాగ్రత్త వహించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, అసిస్టెంట్ కమిషనర్ బలరాం, డీసీఈబీ సెక్రటరీ ఎన్. లింగం, సంబంధిత శాఖల అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడూ పిల్లలను బడిలో చేర్పించాలి

**సర్పంచ్ బోడ శంకర్ నాయక్**



జన్నారం, ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) : బడి ఈడూ పిల్లలను బడిలో చేర్పించాలని సర్పంచ్ బోడ శంక ర్ సూచించారు. జన్నారం మండలంలోని లోత్రొ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శని వారంరోజున ఉపాధ్యాయుల, విద్యార్థుల తల్లిదం డ్రులకు నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ బోడ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పిం చాలని తల్లిదండ్రులు పిల్లలను సరైన సమయానికి పాఠశాలకు పంపించాలని సూచించారు. పాఠశాల లో పాఠాలు బోధించే సమయంలో పిల్లలు బయ టకు రావద్దని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఫర్నిచర్ తోపాటు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సహకా రంతో పాఠశాల చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మిస్తా మని తెలిపారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ మండాడి నానేశ్వర్, పంచాయతీ కార్యదర్శి రమే ష్, స్కూల్ ఛైర్మన్ యమునజ్యోతిరం, ఉపాధ్యా యులు స్పందన, కుమారస్వామి , శేఖర్, విద్యా ర్థుల తల్లిదండ్రులు పేరెంట్స్ పాల్గొన్నారు.

## సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతికి ఎమ్మెల్యేను ఆహ్వానం పలికిన కమిటీ సభ్యులు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 20 విజన్ ఆంధ్ర సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి కి హాజరుకావాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని గిరిజన సేవా సమితి సద్గురు సేవాలాల్ మహారాజ్ కమిటీ సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించారు. మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతి కాలనీలోని అయ్యప్ప కొండ పైన ఉన్న సేవాలాల్ ఆలయం ప్రాంగణంలో శనివారం శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఇట్టి వేడుకలకు సంబంధించి సంత్ సద్గురు సేవాలాల్ జయంతి ఆహ్వాన కమిటీ సభ్యులు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొంటూ, జయంతి వేడుకలు విజయవంతంగా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. సమాజంలో ఐక్యత, సేవా భావం, సాంప్రదాయ విలువలు మరింత బలపడేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ చైర్మన్ ఆర్. శేఖర్ నాయక్, కె. శేఖర్ నాయక్, కార్పోరేటర్లు సువర్ణ కిషన్ నాయక్, దేప్లీ మేగ్యా నాయక్, నాయకులు బి. లక్ష్మణ్ నాయక్, రవి నాయక్, రఘు నాయక్, రాము నాయక్, రుడావత్ రమేష్ నాయక్, అంతిరాం నాయక్, ప్రతాప్ నాయక్, కిషన్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో టెన్షన్ టెన్షన్

**– కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద పోలీసుల భారీ మోహరింపు**

**– కొనసాగుతున్న కాంగ్రెస్ కార్యకర్తల అరెస్ట్ ల పర్వం...**

**– గిరెడ్డి మహేందర్ రెడ్డి అరెస్ట్, కారు ధ్వంసం**

కామారెడ్డి జిల్లా ప్రతినిధిఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర);కామారెడ్డిలో హైటెన్షన్ నెలకొంది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆస్తుల విషయంలో చర్చకు రావాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై తాను చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి ప్రకటించడంతో ఉద్రిక్తత నెలకొంది. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆస్తుల అంశం చర్చనీయాంశంగా మారింది. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆస్తుల విషయంలో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేపై ఆరోపణలు చేశారు. దీనిపై చర్చకు సిద్ధమని ఎమ్మెల్యే చెప్పడంతో కామారెడ్డిలో హై టెన్షన్ నెలకొంది. శనివారం ఉదయం నుంచే పోలీసులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్, సరస్వతి శిశు మందిర్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద భారీగా మోహరించారు. కళాశాల వద్ద బందోబస్తును జిల్లా ఏ ఏస్పి చైతన్య రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి పర్యవేక్షిస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు



జరగకుండా కఠిన చర్యలు చేపట్టారు. మరోవైపు ఎమ్మెల్యే క్యాంఫ్ ఆఫీస్ లో ఎమ్మెల్యేను హౌస్ అరెస్ట్ చేసిన ఏమి లేదనోలీసులు తెలుపుతున్నారు. క్యాంప్ కార్యాలయం వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. కార్యకర్తలు ఎవరు రావొద్దు అని కాంగ్రెస్ నాయకులు చేసిన ఆరోపణలు తన కుటుంబానికి సబంధించినవి అని, ఇది పూర్తిగా తన వ్యక్తిగతమని ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి తెలిపారు. కార్యకర్తలు ఎవరు కూడా కామారెడ్డికి రావద్దని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యకర్తలు ఎవరు రారని పోలీసులకు తాను మాట ఇచ్చానని, తన మాటకు విలువ ఇచ్చి ఎవరు కూడా ఈార్యక్రమంలో పాల్గొనవద్దని కోరారు. తన కుటుంబంపై చేసిన ఆరోపణలు నిజం కాదని నిరూపించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే ఇంటికి పోసానిపేట్ మాజీ సర్పంచ్ గిరెడ్డి మోహన్ రెడ్డి చేరుకొని నిరసన తెలిపే ప్రయత్నం చేశారు. కాగా బీజేపీ కార్యకర్తలు ఆయన కారు ను అడ్డుకున్నారు. కారుకు మంటలు అంటుకోవడంతో అర్పి కారు ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే ఇంటి వద్ద పోలీస్ బందోబస్తు కొనసాగుతుంది.

## సేవాలాల్ మహారాజ్ చూపించిన సన్మార్గం లో నడవాలని పిలుపునిచ్చారు

**రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమ,పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



నారాయణపేట మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 20 విజన్ ఆంధ్ర మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండలం తిమ్మారెడ్డి పల్లి తాండా లో నిర్వహించిన సేవాలాల్287 వ జయంతి ఉత్సవాల్లో మంత్రి పాల్గొన్నారు. బంజారా ప్రజలకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూబంజారా ప్రజకు సేవాలాల్ చేసిన సేవలు చిరస్మరనీయమన్నారు. గిరిజనులకు అన్ని రకాలుగా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బంజారాల గురించి ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. సేవాలాల్ చూపించిన మార్గం లోనే అందరూ నడవాలని ఉద్ఘాటించారు. తండాలాల్లో నివసించే ప్రతీ కుటుంబం తమ పిల్లలను చదివించుకోవాలసిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. చదువు ఎవ్వరి సొత్తు కాదని, పిల్లలు చదివితేనే బంగారు భవిష్యత్తు ముందుంటుందని అభిప్రాయపడ్డారు. గొప్ప స్థాయికి ఎదిగి ఉన్న ఊరుకు, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా తండా వాసులతో కలిసి మంత్రి వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్త పట్నాయక్, ఎస్పీ వినీత్ రాజ్ లు లంబాడా సాంప్రదాయ నృత్యం చేశారు.

# తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థల రద్దు అసాధ్యమే !

హైదరాబాద్ బ్యూరో చీఫ్, ఫిబ్రవరి 21( విజన్ ఆంధ్ర)తెలంగాణలో స్థానిక సంస్థల పునర్వ్యవస్థీకరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థలను రద్దు చేయాలనే ప్రాథమిక నిర్ణయానికి వచ్చినట్లుగా తెలంగాణ ప్రభుత్వ వర్గాలు లీకులు ఇస్తున్నాయి. ప్రస్తుతమున్న ఎంపీటీసీ , జడ్పీటీసీ వ్యవస్థల వల్ల అధికార యంత్రాంగం క్లిష్టంగా మారుతోందని, నిధుల వినియోగంలో జాప్యం జరుగుతోందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోందిఈ మధ్యంతర వ్యవస్థలను తొలగించి, గ్రామ పంచాయతీ సర్పంచులకు , జిల్లా స్థాయి యంత్రాంగానికి మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని నెలకొల్పాలని ముఖ్యమంత్రి అనుకుంటున్నారు. .పరిషత్‌లకు చాలా స్వల్పంగానే నిధులుప్రస్తుతం మండల పరిషత్ , జిల్లా పరిషత్ సభ్యులకు కేటాయించే నిధులు చాలా పరిమితంగా ఉంటున్నాయి. అనేక సందర్భాల్లో ఎంపీటీసీలకు కనీస అధికారాలు కూడా ఉండటం లేదనే అసంతృప్తి వారిలో ఉంది. ఈ వ్యవస్థను రద్దు చేయడం ద్వారా పాలనాపరమైన ఖర్చులను తగ్గించడమే కాకుండా, నిర్ణయాలు తీసుకునే ప్రక్రియను వేగవంతం చేయవచ్చని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మండల వ్యవస్థను కేవలం పరిపాలనా విభాగంగానే ఉంచి, రాజకీయ ప్రాతినిధ్యాన్ని గ్రామ, జిల్లా స్థాయిలకే పరిమితం చేయడం ద్వారా ద్వంద్వ పాలన కు స్వస్తి పలకాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రాక్టికల్‌గా ఆలోచిస్తే సాధ్యం కాదు !ఎంపీటీసీ, జడ్పీటీసీ వ్యవస్థలను రద్దు చేయడం అంత సులభమైన విషయం కాదు. భారత రాజ్యాంగంలోని 73వ సవరణ ప్రకారం దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థ గ్రామ, మండల,



జిల్లా స్థాయిలు అమలులో ఉండాలి. దీనిని మార్చాలంటే రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో తీర్మానం చేయడంతో పాటు, కేంద్ర ప్రభుత్వం , పార్లమెంటు ఆమోదం కూడా అవసరమవుతుంది. కేవలం రాష్ట్ర స్థాయి నిర్ణయంతో రాజ్యాంగబద్ధమైన ఈ వ్యవస్థలను రద్దు చేయడం సాధ్యం కాదని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ ప్రభుత్వం మొగ్గు చూపితే, దీనిపై సుదీర్ఘమైన న్యాయ పోరాటం జరిగే అవకాశం ఉంది. కలసి వచ్చే పార్టీలు ఉండవుపరిషత్‌ల రద్దు ప్రతిపాదనపై రాజకీయంగా తీవ్ర వ్యతిరేకత వచ్చే అవకాశం కనిపిస్తోంది. స్థానిక సంస్థల్లో పట్టు సాధించాలనుకునే నాయకులు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించే అవకాశం ఉంది. ముఖ్యంగా విపక్షాలు దీనిని ప్రజాస్వామ్య వ్యతిరేక చర్యగా అభివర్ణించే ప్రమాదం ఉంది. అందుకే రేవంత్ ఆలోచన చర్చకు కారణం అవుతుంది కానీ అమల్లోకి రాకపోవచ్చు

## శ్రీ గాయత్రి మాత దేవాలయంలో ఆదివారం యంత్ర హోమం,విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



దుబ్బాక, విలేఖరి/జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21:సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం పరిధిలోని రామక్కపేట,ధర్మాజీపేట,చౌదరిపల్లి, శివారుల్లోని ఆకారం రోడ్డులో నూతనంగా ఏర్పడిన శ్రీ గాయత్రి మాత దేవాలయంలో శనివారం రెండవ రోజు యంత్ర హోమం,విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. వేద పండితులు,పూజారుల చేత జలది హోమాలు యజ్ఞ హోమం, పలు పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆదివారంరోజుయజ్ఞహోమాలు,పూజలు,అనంతరం అన్నప్రసాద వితరణ కార్యక్రమం జరుగుతయాని. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు హాజరువుతున్నట్లు తెలిపారు. చుట్టూ ప్రక్కల గ్రామాల వారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వేద పండితులు కృష్ణ హంస స్వామి ఆచార్యులు,ఆలయ కమిటీ సభ్యులు సుంకోజీ మనోజ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి మాత దేవాలయ సభ్యులు,గురుస్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27వ తేది లోగా పత్తి కొనుగోలు విక్రయించాలి

**–జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ హైమద్**

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని రైతులు ఈ నెల 27వ తేది లోగా పత్తి కొనుగోలు విక్రయించాలని జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ హైమద్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులలో కాటన్ కార్పోరేషన్ అఫ్ ఇండియా (సి సి ఐ) ద్వారా పత్తి కొనుగోళ్లను ఈ నెల 27వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని, 2025–26 పత్తి సీజన్ పత్తిని రైతులు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకుని అందుబాటులో గల జన్నింగ్ మిల్లులలో గడువులోగా విక్రయించుకోవాలని తెలిపారు.

,కపాస్ కిసాన్ స్లాట్ బుకింగ్ లో ఏమైనా సమస్యలు ఉంటే సి.సి.ఐ. హెల్ప్ డెస్క్ నెంబర్ 8332807008 లో సంప్రదించాలని తెలిపారు.

# టోర్నీని ప్రారంభించిన ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం , ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర)నేటితరం యువత, ముఖ్యంగా విద్యార్థులు క్రీడల్లో మరింత ఆసక్తి చూపాలని, గెలుపోటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ ఆర్ కళాశాల మైదానంలో సీఎం కప్ –26 ఆర్చరీ, బ్యాడ్మింటన్ ఫైనల్స్ పోటీలను, అంతకుముందు సర్దార్ పటేల్ ఇండోర్ స్టేడియంలో ఫ్రెండ్స్ కప్ – 26 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా చోట్ల కాసేపు బ్యాడ్మింటన్ ఆడి, ఆర్చరీలో బాణం ఎక్కుపెట్టి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. అనంతరం ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. ఎంచుకున్న క్రీడలో ముమ్మర సాధన చేయాలని, ఉత్తమ క్రీడాకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తూ.. అనేక చర్యలు చేపట్టారని, ఖమ్మంలో సింథటిక్ కోర్టు సిద్ధం కాబోతోందని తెలిపారు. లిఎంపీలిగతంలో తాను అథ్లెటిక్స్ లో, క్రికెట్ లో, బ్యాడ్మింటన్ ఆటల్లో ఉత్సాహంగా పాల్గొనే వాడినని ఎంపీ రఘురాం రెడ్డి గుర్తు చేసుకున్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం లభిస్తుందని, క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని వివరించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంపీ రఘురాం రెడ్డిని ఘనంగా సత్కరించారు.

# నా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము గంగుల కమలాకర్ కు లేదు

## ప్రభుత్వ పెన్షనర్లకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి

### రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్



సిద్దిపేట, జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21:2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోనమల్ల రాములు, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.మార్చి 2024 నుండి రిటైర్ అయిన పెన్షనర్లకు ఇంతవరకు 23 నెలలు గడచిన కూడా బకాయిలు రానందున వారు తీవ్ర మానసిక ఒత్తిడి గురై ఇప్పటివరకు 68 మంది ప్రాణాలు వదిలారన్నారు.సుమారు 40 సంవత్సరాలు ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేసి వీరంతా ఉద్యోగ విరమణ చేస్తే వీరిలో కొంతమంది ఉన్నత న్యాయస్థానానికి వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకున్న కూడా కోర్టు ఉత్తర్వులు కూడా ప్రభుత్వం పట్టించుకోకుండా బకాయిలు విడుదల చేయకపోవడం చాలా శోచనీయం అని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం మార్చి ఒకటో తారీకు లోగా బకాయిలు చెల్లించకుంటే మార్చి 2 నుండి ఇందిరాపార్క్ వద్ద కుటుంబ సభ్యులతోనిరా హారదీక్షకుదిగుతామ ని హెచ్చరించారు ఈసమావేశంలోఅసోసియేషన్ నాయకులు రాజిరెడ్డి, శంకర్రావు, భగవాన్ రెడ్డి, ఎండి కుదరత్ అలీ, సురేందర్ గౌడ్ పలువురు పాల్గొన్నారు.

## వనస్థలిపురంలో జోయాలుక్కాస్ నూతన షోరూమ్ ప్రారంభం



హైదరాబాద్ ఫిబ్రవరి 2026 విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : వరల్డ్స్ ఫేవరెట్ జ్యువెలర్, జోయాలుక్కాస్, ప్రపంచవ్యాప్తంగా తన విస్తరణను వేగవంతం చేస్తోంది. ఈ క్రమంలో భారతదేశంలోని తెలంగాణలో, హైదరాబాద్ లోని వనస్థలిపురంలో తమ కొత్త అత్యాధునికమైన షోరూమ్ ను ఘనంగా ప్రారంభించింది. ప్రత్యేకమైన సౌందర్యంతో అత్యుత్తమ సౌకర్యాలతో రూపొందించబడిన ఈ జోయాలుక్కాస్ షోరూమ్ నుశుక్రవారం సాయంత్రం స్థానిక ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి, జ్యోతిని వెలిగించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వినియోగదారులకు ప్రపంచ స్థాయి ఆభరణాల కొనుగోలు అనుభూతిని ఈ జోయాలుక్కాస్ షోరూమ్ అందిస్తుందని, కొనుగోలుదారులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ రూపొందించబడి ఆధునిక అంతర్గత అలంకరణలు, ప్రతి ఆభరణాల కోసం ప్రత్యేక విభాగాలతో కూడిన ఇంటీరియర్స్ అలాగే విశాలమైన లేఅవుట్ తనను బాగా ఆకర్షించిందని తెలిపారు. జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్. జోయ్ అలుక్కాస్ ఈ సంధర్భంగా మాట్లాడుతూ, తమ లక్ష్యం ఎల్లప్పుడూ ప్రతి ఇంటికి అత్యుత్తమ ఆభరణాల నమూనాలను తీసుకురావడం అన్నారు. గొప్ప శక్తివంతమైన సంస్కృతికి కి సంప్రదాయాలకు ప్రసిద్ధి చెందిన హైదరాబాద్ వనస్థలిపురంలో తమ ఉనికిని విస్తరించడానికి ఎంతో సంతోషిస్తున్నామన్నారు. ఈ కొత్త షోరూమ్ లో ఆభరణాలు కొనుగోలు చేసే ప్రత్యేక ఆనందాన్ని కనుగొనడానికి ప్రతి ఒక్కరినీ హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ ప్రత్యేక సంభార్భాన్ని పురస్కరించుకుని, జోయాలుక్కాస్ ప్రారంభోత్సవ బహుమతిగా అన్ని గోల్డ్, డైమండ్, ప్లాటినం, ఫేషన్ అలాగే సిల్వర్ ఆభరణాలపై మజూరీ ఛార్జీలపై 40 శాతం తగ్గింపును ప్రకటిస్తునామని తెలిపారు. ఈ ఆఫర్ మార్చి 8 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. తమ విలువైన వినియోగదారులు అందమైన ఆభరణాల సేకరణలను అన్వేషించడానికి, ఒక ప్రత్యేకమైన షాపింగ్ ప్రయాణ అనుభూతిని జోయాలుక్కాస్ లో చందవచ్చు అని డాక్టర్. జోయ్ అలుక్కాస్ తెలియజేశారు. ఈ సంధర్భంగా ప్రత్యేక ఆభరణాలను ధరించి మోడల్స్ ఫ్యాషన్ వాక్ ను షోరూమ్ లో నిర్వహించి అందరి దృష్టిని ఆకర్షించారు.

## ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన సర్పంచ్ బానోత్ నిర్మల వెంకన్న.



ములుగు ఫిబ్రవరి 21;విజన్ ఆంధ్ర ప్రతినిధి గోవిందరావుపేట మండలం గాంధీనగర్ గ్రామంలో ఇషా కేర్ హాస్పిటల్ వారి సహకారంతో గాంధీనగర్ గ్రామపంచాయతీ ఆవరణములో ఉ చిత మెగా మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు, గాంధీ నగర్ గ్రామ సర్పంచ్ బానోతు నిర్మల వెంకన్న క్యాంపును ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల వెంకన్న మాట్లాడుతూ మారుమూల గ్రామంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ప్రజలకు ఉచిత వైద్యం అందించడానికి ముందుకు వచ్చిన ఇషా కేర్ హాస్పిటల్ యాజమాన్యానికి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. సుమారు 160 మంది రోగులను వైద్యులు పరీక్షలు చేసి మందులు అందించారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వల్లపు మహేష్, వార్డు సభ్యులు తేజవత్ హుని లకావత్ ఈర్య, కూరాకుల సురేష్, మాలోత్ శంకర్ కార్యదర్శి భారతి ఇషా కేర్ డాక్టర్, ప్రేమ్ సింగ్ వేణు సిబ్బంది పాల్గొన్నారు.

### నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలి...

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్



కరీంనగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో రవీందర్.. కరీంనగర్..20. శు క్రవారం..కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కు ప్రెస్ మీట్ పెట్టి మాట్లాడే దమ్ము ధైర్యం లేకుండా పోయిందని , తాను సంధించిన ప్రశ్నలకు జవాబు చెప్పలేక , పనికిమాలిన వాళ్లతో నాపై అసత్య ప్రచారాలు చేయించడానికి సిగ్గుండాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్ ఘాటుగా విమర్శించారు. ఈ మేరకు శనివారం రోజున గుగ్గిల రమేష్ మీడియాకు ప్రకటన విడుదల చేశారు. గంగుల కమలాకర్ పై తాను చేసిన విమర్శలకు కట్టుబడి ఉ న్నానని, మాట్లాడిన భాషలో ఎక్కడ కూడా అన్ పార్లమెంటరీ వర్డ్స్ ఉ పయోగించలేదన్నారు. చేసిన వ్యాఖ్యలకు గంగుల కమలాకర్ తనపై విద్వేషంతో జవాబు చెప్పలేక మీడియా ముందుకు వచ్చి మాట్లాడలేక ధైర్యం , దమ్ము లేకనే ఆయన అనుచరులతో మాట్లాడిస్తున్నారని , ఇది ఆయన సిగ్గుమాలినతనానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే గుగ్గిళ్లపు ఇంటిపై, వావాల రమేష్ ఇంటిపై దాడులు చేయిస్తానని చెప్పిన కమలాకర్, నేటి వరకు దాడులు చేసే ధైర్యం చేయలేదని , భయపడ్డారన్నారు. . గంగుల కమలాకర్ కు ఇప్పటికైనా దమ్ముంటే తాను ఎప్పుడు ఒంటరిగానే తిరుగుతానని, నువ్వు వస్తావో, నీ అనుచరులను పంపిస్తావో.. దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు. అసత్య ప్రచారాలు నీ అనుచరులతో మాట్లాడించడం ఆపకపోతే నీ రాజకీయ జీవితంలో ఎన్ని మలుపులను మీడియా ముఖంగా ఆధారాలతో సహా బయట పెడతానని హెచ్చరించారు. గుగ్గిళ్లపు రమేష్ అంటే ఆషామాషీ వ్యక్తి కాదని ఐదుసార్లు ప్రజా జీవితంలో నిలబడి గెలిచానని నీలాగా భూమాఫీయాను ప్రోత్సహించి, గుండాయిజాన్ని, రౌడీయిజాన్ని పెంచి పోషించలేదని.. ప్రజలను ఇబ్బంది పెట్టేటువంటి పనులను చేయలేదని ఆయన చెప్పారు. ఇప్పటికైనా పిచ్చి ప్రేలాపనలు మానుకొని మూసుకొని కూర్చొని ఉ ండాలన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నిన్ను రాజకీయంగా బొంద పెట్టడమే లక్ష్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ నాయకత్వం లో, బిజెపి పని చేస్తుందన్నారు. ఎమ్మెల్యేగా ఎలా గెలుస్తావో చూస్తామని, మేము సవాల్ విసురుతున్నామని, ఈ సవాలుకు నువ్వు కట్టుబడి ఉండు నీకు దమ్ముంటే గెలిచి చూపించు, నువ్వు ఎలా గెలుస్తావో మేము చూస్తామని సవాల్ విసిరారు. 2028లో బిజెపిని అడ్డుకొని చూడు నీకు దమ్ముంటే, నువ్వు ఎమ్మెల్యే గా నిలబడు నీస్థానం ఏమిటో చూపిస్తామన్నారు. నీ చుట్టూ ఉన్న కోటరీ మాయం చేశా, కేవలం డబ్బుకు నీ వెంటని మెతుకులకు ఆశపడ్డ వాళ్లు మాత్రమే నీవద్ద మిగిలారని, డబ్బు బలంతోనే నువ్వు మిగిలి ఉన్నావని, గంగుల ప్రజాబలం ప్రజావిశ్వాసం కోల్పోయాడని ఎద్దేవా చేశారు.

## రామక్కపేట గురుకుల పాఠశాలను మరి జూనియర్ కళాశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి/. దుబ్బాక విలేఖరి 21 ఫిబ్రవరిదుబ్బాక మండలం రామక్కాపేట గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అన్నం, గుడ్డు, బెండకాయ కూర, టమాటా పప్పు, రసం, పెరుగు లను పరిశీలించారు. బెండకాయ కూర, టమాటా పప్పు సాంబారు మాదిరి నీళ్ళలా ఉందని, రసం మాత్రం పచ్చి పులుసు మాదిరి ఉండడం చూస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి అన్ని సరుకులు, కూరగాయలు, అన్ని అందిస్తుంటే పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన కూరలతో కాకుండా భోజనం ఇలా పెడతారా అని కేర్-టేకర్ మరియు ఉపాధ్యాయులపైన మండిపడ్డారు. 500 కి పైగా విద్యార్థులకు సరిపడా వండకుండా చేసిన కూరలు సైతం 237 మంది విద్యార్థులకు సరిపోకపోగా 132 మంది విద్యార్థులకు గుడ్లు ఎందుకు తక్కువ వండారని వంట సిబ్బందిని ఆరా తీశారు. సగం మంది విద్యార్థులకు కూరలు సరిపోలేదని దగ్గరుండి టమాటా కూర వండించారు. కూరను రుచిగా చేయడానికి పలు సూచనలు చేశారు. కూర వండించి మిగిలిన విద్యార్థులకు పెట్టించారు. స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేస్తూ రాసిన సరుకులకు చేసిన వంటకంకి అస్సలు పొంతనే లేదని అసహనం వ్యక్తం చేశారు. కామన్ డైట్ మెనూ పాటిస్తూ రోజు విద్యార్థుల హాజరు ప్రకారం ఆహారపదార్థాలుఅందించాలని లైబ్రేరియన్, ప్రతి వంటకం విద్యార్థులకు అందరికీ సరిపోయాలని కడుపు నిండా తినేవిధంగా రుచికరంగా వండాలని వంటసిబ్బందినిఆదేశించారు. ఇంత అధ్వానంగా భోజనం పెడుతున్నందుకు గాను కేర్-టేకర్ మరియు ఇతర అధికారులైన కఠిన చర్యలు తీసుకోవాలని జోనల్ అధికారికి ఫోన్ ద్వారా ఆదేశించారు. విద్యార్థులకు భోజనం, వసతి, చదువు విషయంలో రాజీ పడవద్దని ప్రభుత్వం అందజేస్తున్న ఫలాలను విద్యార్థులకుచేరవేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

## గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చే క్రీడాకారులను గుర్తించేందుకే ఈ పోటీలు



సిద్దిపేటజిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర జనవరి 21ప్రతిభవంతుల గుర్తింపే... ప్రభుత్వ లక్ష్యం..గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే భాగంగా క్రీడా పోటీలనునిర్వహించి,ప్రతిభావంతులను గుర్తింపు జరిగే విధంగా చీఫ్ మినిస్టర్ కప్ 2025 రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలు సిద్దిపేట జిల్లా రంగనాయక సాగర్ ప్రాజెక్టు పై జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి జంగపల్లి వెంకట నరసయ్య లు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసినప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్పు పేరిట గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులను గుర్తించడానికి, ప్రతిభా గల క్రీడాకారులకుప్రోత్సాహకాలుగా అందజేస్తున్నట్లు వారు చెప్పారు.. ప్రతిభ ను గుర్తించి శిక్షణ ఇవ్వడానికి శిక్షకుల నియామకం చేపడుతున్నట్లు తెలిపారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరక ఎదుగుదలకుఉ పయోగపడుతుంది అని చెప్పారు. పల్లెల నుంచి ప్రపంచ స్థాయి వరకు ఆటలనే నినాదం మేరకు ఈ పోటీలను గ్రామస్థాయి నుండి నిర్వహించి ప్రతిభావంతులు పంపుతామన్నారు..విద్యార్థులు యువకులు పెట్టే అవకాశాన్నిఉపయోగించుకొని తన ప్రతిభను చాటి ఒలంపిక్ స్థాయిలో ఎదగాలని కోరారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి సుమారు 400 మంది విద్యార్థులు యువకులు పాల్గొన్నారు మౌలిక వసతులు కల్పించామని తెలిపారు. క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈక్రీడలురెండురోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సైకిల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస్, కోశాధికారి చింతకింది శ్రీనివాస్, జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీసౌందర్య, ఖేలో ఇండియా కోచ్ సంజీవ్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇరిగేషన్ మంగారెడ్డి, సిద్దిపేట్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, చిన్నకోడూర్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, చంద్లాపూర్ సర్పంచ్ శేఖర్, మాజీఎఫ్ సెక్రటరీ పాతూరి సుజాత, రామేశ్వర్ రెడ్డి, మాలతి, సువర్ణ లత, ఉప్పలయ్య, సిద్దిపేటజిల్లాఅసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కోచులు సైక్లిస్టులు తదితరులు పాల్గొన్నారు. సైక్లింగ్ టెక్నికల్ టీం గాదత్తాత్రేయ, విజయ్ కాంత్ రావు, విజయభాస్కర్, అల్లాడి కృష్ణ, ధర్మ తేజ తదితరులు పాల్గొన్నారు..

## కన్నుల పండుగగా సాగిన అనన్యాభినయం



హైదరాబాద్ ఫిబ్రవరి 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : తెలంగాణ ప్రభుత్వ భాష సాంస్కృతిక శాఖ సహకారంతో నాట్య కళనే దైవంగా భావిస్తూ ముందుకు సాగుతున్న ప్రముఖ నాట్య కళాకారిణి, కుమారి అనన్య సూరపనేని సోలో కూచిపూడి నృత్యం కచేరీ యొక్క ప్రత్యేక వ్యక్తీకరణ "అనన్యాభినయం"కళారాధన ప్రేక్షకులను ఎంతగానో అలరించింది, ఆకర్షించింది, అందరి అభినందనలను అందుకుంది. రవీంద్ర భారతి ప్రధాన మందిరం హైదరాబాద్ లో శుక్రవారంనాడు సాయంత్రం ఏర్పాటు చేసిన ఈ "అనన్యాభినయం" నాట్య కార్యక్రమంలో నాట్య గురువు ఎం సురేంద్రనాథ్ నట్టువాంగానికి, పక్క వాయిద్యాలకి, భావ, రాగ, తాళాలకు అనుగుణంగా వివిధ నృత్యంశాలను ఎంతో శృతిపక్వంగా, లయబద్ధంగా, చక్కటి ముఖకవళికలతో, హావభావాలతో అద్భుతమైన అభినయంతో కుమారి అనన్య నృత్యాంశాలను నేత్రపర్వంగా ప్రదర్శించి ప్రేక్షకుల హృదయాలను దోచుకుంది. కన్నుల పండుగ సాగిన ఈ కూచిపూడి నృత్య వైభవం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, శాసన మండలి సభ్యుడు దేశపతి శ్రీనివాస్ హాజరై అద్భుతంగా నర్తించిన అనన్యను అభినందించి ఆశీర్వదించారు.గౌరవ అతిథులుగాడాక్టర్ ఎ.ఎస్. రత్నశ్రీ అసోసియేట్ ప్రొఫెసర్ తెలుగు విశ్వవిద్యాలయం,బి. సుధీర్ రావు కూచిపూడి కళాకారుడు, గురువు,ప్రత్యేక అతిథులుగా రితి రాజ్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, మాదాపూర్, జి.వి. అన్నారావు సీనియర్ నాట్య విమర్శకులు హాజరై కనువిందు చేసిన అనన్య నృత్యాన్ని చూసి శుభాభినందనలను అందజేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని చక్కని నృత్యాంశాలతో మెప్పించిన అనన్యను, ఆమెను గొప్పగా తీర్చిదిద్దిన గురువులను తల్లిదండ్రులను ప్రశంశించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి : మైనంపల్లి హనుమంతరావు

మల్కాజిగిరి, ఫిబ్రవరి 21, (విజన్ ఆంధ్ర): పేదల సంక్షేమానికి కాంగ్రెస్ప్రభుత్వం ఎనలేని కృషి చేస్తుందని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ముస్లిం మైనార్టీల కోసం అమలు చేస్తున్న ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన స్కీం కింద 50 వేల రూపాయల ఆర్థిక సాయంతో పాటుగా, రేవంతన్నా కా సహారా.. మిస్కిన్ కే లియే పథకం కింద ఫకీర్, దూదేకుల వర్గాలకు (ఒక్కొక్కరికి లక్ష రూపాయలతో) మంజూరైన మోపెడ్ లను శనివారం ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలు అమలు చేస్తుందన్నారు. రెండు సంవత్సరాల ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలును అందజేయటం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపైవాడవాడలా విస్తృత ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్ జితేంద్రనాథ్, నాయ కులు బి వెంకటేష్ యాదవ్, గుండా నిరంజన్ జీవన్ని సతీష్ కుమార్, సయ్యద్ మబ్బు, ఫరీద్ మహమ్మద్ యూసీఫ్ బాయ్, వైనాల ప్రవీణ్ రాందాస్ సంతోష్ ముదిరాజ్, శ్రీరామ్ యాదవ్, పివి సత్య నారాయణ, మిర్యాల రామ చందర్, ఇస్తారీ, నాగరాజు, సిరిగిరి రాజు,వేణు నాయు డు, ఆశ, పుష్పలత, కన్నాప్రసాద్ యాదవ్, శంకర్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

## గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి అంకితభావంతో కృషి చేయాలి

### -జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



సంగారెడ్డి, విజన్ ఆంధ్ర బ్యూరో (ఫిబ్రవరి 21)పల్లెల సర్వతో ముఖాభివృద్ధే ప్రధాన లక్ష్యంగా సర్పంచులు అంకిత భావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యపిలుపునిచ్చారు.నూతనంగా ఎన్నికైన సర్పంచుల కోసం జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నిర్వహించిన ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా శనివారం ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణలో పొందిన అవగాహనను గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శక పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నిధులు, విధులను సక్రమంగా వినియోగిస్తూ, అన్ని వర్గాల సమన్వయంతో గ్రామాల సమగ్రాభివృద్ధి సాధించాలని సూచించారు.ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజల అవసరాలను గుర్తించి స్పందించాలని సూచించారు. తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో మమేకమై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీలను ఆదర్శవంతమైన స్థానిక సంస్థలుగా తీర్చిదిద్దేందుకు సర్పంచులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, పారదర్శకత, బాధ్యతాయుత వైఖరి పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో, ఇన్చార్జ్ జిల్లా పంచాయతీ అధికారి జానకి రెడ్డి, డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పన కు పెద్ద పీట

### ఎమ్మెల్యే పిఏసి చైర్మెన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి . ఫిబ్రవరి 21: (విజన్ ఆంధ్ర)గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని సాయి వైభవ్ కాలనీ లో ఎమ్మెల్యే నాణఖీ నిధులు రూ.20 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా నిర్మించనున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ఈ సందర్భంగా మాట్లాడుతూ సాయి వైభవ్ కాలనీ లో ఎమ్మెల్యే నాణఖీ నిధులతో రూ. 20 లక్షల రూపాయల అంచనావ్యయం తో కమ్యూనిటీ హాల్ కు భూమి పూజ చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని,ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా కాలనీ లో చిన్న చిన్న సమావేశాలు, సభలు , బర్త్ డే కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు, వీలుగా కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకుహా సంతోషంగా ఉందన్నారు. కమ్యూనిటి హాల్ ను నాణ్యత ప్రమాణాల తో నిర్మించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, అన్ని హంగులతో సకల సౌకర్యాలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం ను త్వరితగతిన చేపట్టి ప్రజలకు ,కాలనీ వాసులకు అందుబాటులో కి తీసుకురావాలని,హాసాయి వైభవ్ కాలనీ వాసుల అభివృద్ధికి విశేషంగాహా కృషి చేస్తానని ,ఏ చిన్న సమస్య వచ్చిన పరిష్కరిస్తానని. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు సాయి వైభవ్ కాలనీ లో అన్ని రకాల వసతుల కల్పనకు కృషి చేశాం అని, కాలనీ అభివృద్ధి కి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలో ఉంటాయి అని శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని తెలిపారుఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీ వాసులు పద్మ, సుజిత్, శ్రీనివాస్, సత్యనారాయణ, పవన్, సిద్దార్థ్, నవీన్ మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 23న అలంపూర్ లో కేంద్రమంత్రి పర్యటన

అలంపూర్ ,ఫిబ్రవరి21(విజన్ ఆంధ్ర)కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్.డి.కుమారస్వామి ఈనెల 23న అలంపూర్ ఆలయాలను సందర్శించనున్నారు. 23న ఉదయం 9:40 నిమిషాలకు అలంపూర్ లోని హెలిపాడ్ వద్దకు చేరుకొని రోడ్డు మార్గంలో శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి చేరుకుంటారు. అక్కడ పూజలు నిర్వహించిన తర్వాత శ్రీ జోగులాంబ అమ్మవారిని దర్శించుకుంటారు.

# ముస్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ను సన్మానించిన బీజేపీ నాయకులు



ముధోల్:21ఫిబ్రవరి. విజన్ ఆంధ్రభైంసా పట్టణంలోని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్ తుమోల్ల దత్తు, వైస్ చైర్మన్ ఇద్రిజ్, కౌన్సిలర్లను మండల కేంద్రమైన ముధోల్ బిజెపి నాయకులు శనివారం ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. గత పాలకుల హయాంలో ఏలాంటి అభివృద్ధి భైంసా పట్టణంలో జరగలేదని అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అభివృద్ధికి యువత పెద్దపీట వేయాలని కోరారు.సన్మానించిన వారిలో బిజెపి నాయకులు ధర్మపురి సుదర్శన్, తాటివార్ రమేష్, మైత్రి సాయినాథ్, బత్తినోళ్ల సాయి, సంగొల్ల పోతన్న, రాంకీ, కోరి సాయి, జెబాజీ చిన్ను తోపాటు యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాతృభాష దినోత్సవం



ముధోల్: 21ఫిబ్రవరి. విజన్ ఆంధ్రమండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు మాట్లాడుతూ.. అమ్మ నుండి నేర్చుకోబడిన భాష మాతృభాషని మాతృభాషను గౌరవించాలని తెలియజేశారు.ప్రపంచవ్యాప్తంగా ఎన్నో మాతృభాషలో కనుమరుగయ్యే స్థితిలో ఉన్నాయన్నారు. దేశంలోనే తెలుగు మాతృభాష ఎంతో విలువైన పేర్కొన్నారు . మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొనిపాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, కవిత పోటీలను నిర్వహించగ గెలుపొందిన విద్యార్థులకు బహుతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఇంచార్జీ స్వప్న శర్మ, తోపాటు ఆచార్యులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ రిమ్స్ ఎస్.ఎన్.సి.యు విభాగానికి జాతీయ స్థాయి గుర్తింపు జిల్లా కలెక్టర్ రాజర్షి షా




ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21,( విజన్ ఆంధ్ర ) పుదుచ్చేరిలోని ప్రతిష్టాత్మక జిప్మర్ సంస్థ నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని ఎస్.ఎన్.సి.యు విభాగం ప్రథమ బహుమతి తో పాటు 5 వేల రూపాయల రివార్డు సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ రాజర్షి షా హర్షం వ్యక్తం చేశారు. ఇన్ఫెక్షన్ కంట్రోల్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ఇనిషియేటివ్ ప్రాజెక్టులో భాగంగా రిమ్స్ బృందం ప్రదర్శించిన ప్రతిభకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించిందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్ పర్యవేక్షణలో, హాస్పిటల్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ టీం సభ్యురాలు డాక్టర్ పద్మవల్లి, సిమ్మి కుమారి, డాక్టర్లు తంగాయి నాథన్, అనంత్ రావు, ఎస్.ఎన్.సి.యు బృందం సమష్టిగా కృషి చేసి శిశు ఆరోగ్య విభాగంలో ఇన్ఫెక్షన్ల రేటును గణనీయంగా తగ్గించడంలో అద్భుతమైన ఫలితాలను సాధించారని కొనియాడారు. ఈ వర్క్‌షాప్‌లో ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ సీంనీ కుమారి సమర్పించిన పోస్టర్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుని మొదటి బహుమతికి ఎంపికైందని ఆయన తెలిపారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలో వైద్య సేవలను మరింత మెరుగుపరిచి, సామాన్యులకు నాణ్యమైన చికిత్స అందించాలని రిమ్స్ బృందాన్ని కలెక్టర్ అభినందించారు.

## బాధ్యతలు స్వీకరించిన అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) : రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు) ప్రతిమా సింగ్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన ప్రతిమాసింగ్ ప్రసూతి సెలవులపై వెళ్లడం జరిగినది. తేదీ: 20-02-2026 శుక్రవారం నాడు తిరిగి అదనపు కలెక్టర్ గా (స్థానిక సంస్థలు) బాధ్యతలు స్వీకరించారు.

# గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు

## ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి.ఎం వినోద్ కుమార్




నిర్మల్ జిల్లా, ఫిబ్రవరి 21,(విజన్ ఆంధ్రా);గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి చర్యలు తిసుకుంటున్నట్లు ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ బి.ఎం వినోద్ కుమార్ తెలిపారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ, గల్ఫ్ ఎన్ఆర్ఐ పాలసీ రూపకల్పనకు సంబంధించి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ చైర్మన్ వినోద్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం నుంచి వివిధ గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికుల సంక్షేమం కొరకు ప్రభుత్వం సమగ్ర ఎన్ఆర్ఐ పాలసీని రూపొందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగానే కమిటీ, నిర్మల్ జిల్లాలో పర్యటించిందని తెలిపారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికులకు ఏ విధమైన పాలసీలు పాలసీలు రూపొందించాలన్న విషయంపై క్షేత్రస్థాయిలో సమగ్రంగా తెలుసుకునేందుకు గల్ఫ్ వలస కార్మికులు, వారి కుటుంబాలతో వివరాలు తెలుసుకునేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లా నుంచి గల్ఫ్ దేశాలకు వలసలు అధికంగా ఉన్నాయని, గల్ఫ్ దేశాలకు వెళ్లే కార్మికులకు ఆయా దేశాల చట్టాలు, కార్మిక చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. లైసెన్సులు కలిగిన ఏజెన్సీల ద్వారానే కార్మికులు విదేశాలకు వెళ్లేలా చొరవ తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వం తరపున 'టామ్ కామ్' ద్వారా కార్మికులకు విదేశాలలో ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని, దీనిపై గ్రామీణ స్థాయిలో విస్తృత అవగాహన అవసరమని అభిప్రాయపడ్డారు. గల్ఫ్ దేశాలలో సమస్యల్లో చిక్కుకున్న కార్మికులకు సహాయ సహకారాలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. జిల్లాలో వినూత్నంగా గల్ఫ్ కార్మికుల కొరకు ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ఈ సమావేశంలో భాగంగా, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో గల్ఫ్ కార్మికుల సహాయార్థం హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ గల్ఫ్ దేశాలలో చిక్కుకున్న పలువురు కార్మికులను కలెక్టర్ చొరవతో సురక్షితంగా స్వదేశానికి రప్పించగలిగినట్టు వివరించారు. గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, సంబంధించిన వివిధ శాఖలు సమన్వయంతో పని చేస్తూ కృషి చేస్తున్నాయని తెలిపారు. ఎన్ఆర్ఐ అడ్వైజరి కమిటీ బృందాన్ని, అధికారులని పలువురు శాలువాలతో సన్మానించారు. ఈ సమావేశంలో ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీమ్ రెడ్డి, సభ్యులు చెన్నమనేని శ్రీనివాసరావు, సింగిరెడ్డి నరేష్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, ఏఎస్పీ ఉపేంద్ర రెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి(విజన్ ఆంధ్ర):జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి జిల్లా అధికారులు, పంచాయతీ రాజ్, రహదారి భవనాల శాఖ, గిరిజన సంక్షేమ శాఖ ఇంజినిరింగ్ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, హౌసింగ్ శాఖ ఇంజినీరింగ్ అధికారులు, గ్రామీణ ఉపాధి హామీ అధికారులు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు, మండల విద్యా శాఖ అధికారులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరం మార్చి ు1వ తేదీతో ముగియనున్నందున పనులను వేగవంతం చేసి పూర్తి అయిన పనుల బిల్లుల ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. సంబంధిత అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, ఎం పి డి ఓ లు, సమన్వయంతో పని చేయాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద మంజూరైన గ్రామ పంచాయితీ కార్యాలయ భవనాలు, గ్రామ సమైఖ్య భవనాలు, ఫుడ్ గ్రెయిన్స్ గోదాం, వంటశాలల నిర్మాణాల పనులను వెంటనే ప్రారంబించి మార్చి మాసాంతం లోగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. అంగన్ వాడిలలో మూత్రశాలల నిర్మాణాలు, మౌళిక వసతుల కల్పన పనులను త్వరగా పూర్తి చేయాలని, ఇంజినీరింగ్ విభాగాల ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాలల అదనపు తరగతి గదులు, రహదారి పనులు, వంతెనలు, కల్వర్టుల నిర్మాణాలు, బి. టి. రహదారుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. సంపూర్ణత అభియాన్ క్రింద (ప్రధాన మంత్రి) జన మన్, పి ఎం జూగా క్రింద చేపట్టిన పనులను పూర్తి చేయాలని, పి ఎం జుగా క్రింద అంగన్వాడి కేంద్రాలకు పి వి టి జి ఆవాసాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని, పాఠశాలలలో బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని, అవసరమైన మరమ్మతు చర్యలు చేపట్టాలని తెలిపారు. లింగాపూర్, సిర్పూర్ (యూ), తిర్యాణి మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలకు త్రాగునీటికి ఇబ్బందులు లేకుండా గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఇంజినీరింగ్ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి సాధించాలని, ఇంకా ప్రారంభం కాని ఇండ్ల పనులను లబ్దిదారులతో మాట్లాడి త్వరగా ప్రారంభించాలని తెలిపారు. 15వ ఆర్థిక ప్రణాళిక క్రింద చేపట్టిన పనులను మార్చి ు1 లోగా పూర్తి చేసి బిల్లులు చెల్లించాలని తెలిపారు. అనంతరం మండలాల వారీగా చేపట్టిన పనుల పురోగతి పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ అధికారులు, జిల్లా అధికారులు, ఎం పి డి ఓ లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# కేంద్ర మంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్



గద్వాల ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర)కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి కుమారస్వామి ఈ నెల 23న అలంపూర్ ఆలయాలకు వస్తున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కేంద్ర మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అలంపూర్ లోని హెలిపాడ్ నుంచి ఆలయానికి వెళ్లే రహదారిలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు, తీగలు ఏమైనా ప్రమాదకరంగా ఉంటే వాటిని సరి చేయించాలని సూచించారు. అలంపూర్ పట్టణ ప్రధాన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని పురపాలక సంఘం అధికారులకు తెలిపారు. ప్రోటోకాల్ ప్రకారం అతిథి మర్యాదలు చేయాలని, ఇతర అవసరమైన ఏర్పాట్లన్నీ సజావుగా పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర మంత్రి పర్యటన నేపథ్యంలో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తును నియమిస్తున్నామన్నారు. పోలీసుల గౌరవ వందనం, తమ శాఖ నుంచి చేయాల్సిన ఇతర అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిజాముల్ ఔకాత్ పోస్టర్ లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, (విజన్ ఆంధ్ర) పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా యంత్రాంగం ముద్రించిన 'నిజాముల్ ఔకాత్' (సహర్, ఇఫ్తార్ సమయ పట్టిక) కార్డులు, పోస్టర్లను శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాజర్షిషాపాల్గొన్న జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కలీం, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు.

# ఆపదలో అండగా.. అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం డీసీపీ సృజన కరణం



శేరిలింగంపల్లి. ఫిబ్రవరి 21: ( విజన్ ఆంధ్ర)మహిళలు, చిన్నారుల భద్రత కోసం సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఈ వారం (14.02.2026 నుండి 20.02.2026) వరకూ విస్తృత చర్యలు చేపట్టినట్లు డీసీపీ సృజన కరణం తెలిపారు.షీ టీమ్స్ నిఘా – 192 డెకాయ్ ఆపరేషన్లుసైబరాబాద్ షీ టీం బృందాలు ఈ వారంలో మొత్తం 192 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించగా, బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 54 మందిని రెడ్ హ్యాండెడ్‌గా అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 43 మందిపై పెట్టి కేసులు నమోదు చేయగా, మిగిలిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. అదేవిధంగా, వివిధ మాధ్యమాల ద్వారా మహిళల నుండి అందిన 13 ఫిర్యాదులను షీ టీం బృందాలు స్వీకరించి పరిష్కరించాయి.అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదంయాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక రాత్రి సమయ దాడుల్లో 14 మంది సెక్స్ వర్కర్లను, ముగ్గురు ట్రాన్స్‌జెండర్లను అదుపులోకి తీసుకున్నారు. మూడు పీటా కేసుల్లో ఏడుగురు నిందితులను అరెస్ట్ చేసి, నలుగురు బాధితులను రక్షించారు. సరైన అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఒక స్పా కేంద్రంపై కేసు నమోదు చేశారు. 28 కుటుంబాల్లో వెలుగులుభార్యాభర్తల మధ్య తలెత్తిన కుటుంబ సమస్యలను పరిష్కరించే దిశగా ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్లు / సీడిఈడబ్ల్యూ కేంద్రాలు కీలక పాత్ర పోషించాయి. ఈ కేంద్రాల ద్వారా నిర్వహించిన కౌన్సెలింగ్‌తో 28 కుటుంబాలు తిరిగి కలిసి, తమ సమస్యలను పరిష్కరించుకున్నాయి. సేఫ్టీ బూట్ క్యాంప్ – ఆత్మరక్షణపై అవగాహనసొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సమన్వయంతో జేఎన్‌టీయూ, కేపీహెచ్‌బీలోని సివిఎమ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగినుల కోసం ప్రత్యేకంగా 'ఉమెన్స్ డే సేఫ్టీ బూట్ క్యాంప్' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది ఉద్యోగినులకు ఆత్మరక్షణ పద్ధతులు, పని ప్రదేశాల్లో భద్రత, వేధింపులను ఎదుర్కోవడంపై అవగాహన కల్పించారు.విస్తృత అవగాహన కార్యక్రమాలుసైబరాబాద్ పరిధిలో వివిధ ప్రాంతాలలో నిర్వహించిన అవగాహన సదస్సుల ద్వారా మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, సైబర్ వేధింపులు, ఈవ్ టీజింగ్, స్టాకింగ్, సైబర్ మోసాలపై మొత్తం 3852 మందికి అవగాహన కల్పించారు. హెల్ప్ లైన్ నెంబర్లుమహిళల హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100, మరియు సైబర్ మోసాల ఫిర్యాదుల కోసం 1930 సేవల ప్రాముఖ్యతను వివరించారు.

# పదవ తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలుపుదాం

## జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, (విజన్ ఆంధ్ర) పదవ తరగతి విద్యార్థుల భవిష్యత్తుకు అత్యంత కీలకమైనదని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని... జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, పరీక్షల సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల కోసం పాఠశాలల్లో ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమయంలో విద్యార్థులకు అవసరమైన శక్తినిచ్చేందుకు ప్రోటీన్ స్నాక్స్ కూడా అందిస్తున్నామని, వీటి పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించామని పేర్కొన్నారు. ఐఎఫ్పీ ప్యానెల్స్, ఖాన్ అకాడమీ వంటి ఆధునిక పద్ధతుల ద్వారా బోధన సాగుతోందని వివరించారు. విద్యార్థుల విజయానికి తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లేలా చూడాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ గైర్హాజరు కాకుండా పర్యవేక్షించాలని కోరారు. ఉదయం 5 గంటలకే విద్యార్థులను నిద్రలేపి చదివించాలని, రాత్రి 9 లేదా 10 గంటల వరకు క్రమబద్ధమైన జీవనశైలిని అలవాటు చేయాలని సూచించారు. పరీక్షల దృష్ట్యా విద్యార్థులను మొబైల్ ఫోన్లు, యూట్యూబ్, టీవీలకు దూరంగా ఉంచాలని, వారి కోసం తల్లిదండ్రులు సైతం వాటికి దూరంగా ఉండాలన్నారు. ఇంట్లో ఒత్తిడి లేని వాతావరణం కల్పించాలని, పిల్లలను భయపెట్టకుండా ప్రోత్సాహకరంగా మాట్లాడాలని తెలిపారు. చదువుతో పాటు రక్తప్రసరణ మెరుగుపడి మెదడు చురుగ్గా పని చేసేందుకు యోగా, ధ్యానం లేదా చిన్నపాటి వ్యాయామాలు చేయించాలని సూచించారు. తల్లిదండ్రులు తరచుగా పాఠశాల ఉపాధ్యాయులను కలిసి తమ పిల్లల ప్రగతిని అడిగి తెలుసుకోవాలని, ఏవైనా సబ్జెక్టుల్లో వెనుకబడి ఉంటే ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చూడాలని కోరారు. జిల్లా యంత్రాంగం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేసి పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని, తద్వారా మొదటి సంవత్సరంలో మంచి ర్యాంకుతో సీటు సాధించవచ్చని ఆయన ఆకాంక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిసిఈబి సెక్రటరీ గజేందర్, సెక్టోరల్ అధికారులు రఘురమణ, తిరుపతి, సాంకేతిక సిబ్బంది విలాస్, ఇతర అధికారులు, పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## కలెక్టరేట్ తో పాటు మండల కేంద్రాల్లో ప్రజావాణి జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణితో పాటు అన్ని మండల కేంద్రాల్లోని ఎం.పి.డి.ఓ కార్యాలయాల్లో 'ప్రజావాణి' కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదుల కోసం జిల్లా కేంద్రానికి రావాల్సిన అవసరం లేకుండా, మండల కేంద్రాల్లోని సమాచార సహాయక కేంద్రం ద్వారా డిజిటల్ పద్ధతిలో ఫిర్యాదులను నమోదు చేసి రసీదు పొందవచ్చని, సంబంధిత అధికారులను నేరుగా కలిసి సమస్యలను వివరించవచ్చని ఆయన పేర్కొన్నారు. నమోదైన ప్రతి ఫిర్యాదుపై అధికారులు 30 రోజుల్లోగా పరిష్కార నివేదిక సమర్పించడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. కార్యాలయాలకు వెళ్లలేని వారు https://prajavani.cgg.gov.in/ yîuÙ™dÕ{ÙýË“ »Adilabad Pilot» లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు నమోదు చేసుకునే సదుపాయం ఉందని తెలిపారు. పెన్షన్లు, రేషన్ కార్డులు, భూమి, తాగునీరు వంటి ఇతర సమస్యల పరిష్కారానికి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన సదస్సు

పెనుబల్లి, ఫిబ్రవరి 21(విజన్ ఆంధ్ర ) ఆయిల్ ఫామ్ సాగు రైతులకు లాభసాటిది అని ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండలం పరిధిలో అగ్రహారం గ్రామంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉద్యానవనశాఖ అధికారి నగేష్ అధ్యక్షతన రైతులకు ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఐ వి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సంప్రదాయ పంటలైన పత్తి, మిరప, వరి పంటలు కాకుండా, ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు ఆదాయం ఇచ్చే ఆయిల్ పామ్ పంట వేసుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ పంట కి కోతుల బెడదా తక్కువగా ఉంటుందని, ప్రకృతి వైపరీత్యాల నుండి తట్టుకుంటుంధని అన్నారు. రైతులకు అందుబాటులో ఆయిల్ ఫామ్ సాగు కు మార్కెట్ సదుపాయం ఉన్న పంట అని తెలిపారు. ఆయిల్ పామ్ లో చేపట్టాల్సిన ఎరువుల యాజమాన్యం, నీటి యాజమాన్యం, కలుపు యాజమాన్యం, చీడ, పీడ ల యాజమాన్యం గురించి రైతులకు వివరించినారు. ఈ కార్యక్రమం లో ఉద్యాన అధికారి జి నగేష్, ఆయిల్ ఫెడ్ జిల్లా అధికారి శంకర్, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్స్ నాగలక్ష్మి, యుగందర్, డ్రిప్ ప్రతినిధులు టీ సుమన్, డి సురేష్, రైతులు పాల్గొన్నారు.

# చిన్నారులకు కుర్చీలు వితరణ



నారాయణపేట మహబూబ్ నగర్, ఫిబ్రవరి 21( విజన్ ఆంధ్ర)ఊట్కూర్ మండల పరిధిలోనిఅవుసలోనిపల్లి 3వ అంగన్వాడీ కేంద్రానికి శనివారం దాతలు నాగరాజు అనిత దంపతులు బాల బాలికలకు కుర్చీలు వితరణ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ శ్రీలత మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేస్తుందని దాతలు సహకరిస్తే కేంద్రాల్లో మరింత వసతులు చిన్నారులకు ఏర్పడతాయని అన్నారు. అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న చిన్నారి రాణా ప్రతాప్ పుట్టినరోజు పురస్కరించుకొని అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ చేశారని పేర్కొన్నారు. నేలపై కూర్చుని అక్షర జ్ఞానం నేరుస్తున్న చిన్నారులకు 15 కుర్చీలు వితరణ చేయడంతో చిన్నారులు కుర్చీలపై కూర్చుని చదువుకోవడం ఆనందంగా ఉందన్నారు. చిన్నారుల తల్లిదండ్రులు దాతలు తమ వంతు సహకారం అంగన్వాడీ కేంద్రాలకు చేయాలనికోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లో శాంతి కమిటీ సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్

## సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మరాదు సిపి సాయి చైతన్య..

నిజామాబాద్ ఫిబ్రవరి 21:( విజన్ ఆంధ్ర)ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణంలో పండుగలను నిర్వహించుకోవాలని శనివారం నిజామాబాదు పోలీస్ కమీషనరేట్ పరిధిలోని నిజామాబాదు , ఆర్మూర్ , బోధన్ డివిజన్ పరిధిలోని అన్నీ మతాల పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. పోలీస్ కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ హాల్ లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్హాపి. సాయి చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించారు. త్వరలో రానున్న ఉగాది , హోలీ , రంజాన్ మాసలను దృష్టిలో పెట్టుకొని ఈ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. అని, అన్నీ మతాల పండుగలను ప్రతీ ఒక్కరూ శాంతి యుతం గా నిర్వహించుకోవాలని తెలిపారు. రంజాన్ మాసం ప్రారంభం కావడంతో శాంతిభద్రతల పరిరక్షణ కోసం హిందూ, ముస్లిం మత పెద్దలు ఇతర సామాజిక ప్రతినిధుల తో నిజామాబాద్ జిల్లా గంగా–జమునా తెహజీబ్‌కు ప్రతీక అని , అన్ని మతాల వారు సోదరభావంతో ఉండాలని కోరారు. పవిత్ర రంజాన్ మాసంలో మసీదుల వద్ద ప్రార్థనల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రత , ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని , పుకార్లను నమ్మవద్దని సూచించారు.




ఈ పండుగ వేళ అందరూ శాంతియుతంగా సహకరించాలని కోరారు. హొ ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన సంబంధిత పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించాలని లేదా డయల్ 100 ను సద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ శాంతి కమిటీ సమావేశంలో పాల్గొన్న మత పెద్దల మాటను మీ కాలనీలలో ఉండే ప్రజలు వింటారు కావున మీరు తెలిపే ప్రతి విషయము సమ్యమానంగా ఉండే విధంగా తెలియజేయాలని తెలిపారు. నిజామాబాద్‌లో శాంతిభద్రతల కోసం తీసుకుంటున్న ఇతర చర్యల గురించి ప్రజలందరూ సహకరించాలని కోరారు. హొఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ( అడ్మిన్) జి. బస్వా రెడ్డి, నిజామాబాదు, ఆర్మూర్ , బోధన్ , ట్రాఫిక్ ఏసిపిలు ప్రకాష్ , శ్రీనివాస్ , వెంకట్ రెడ్డి , మస్తాన్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ శ్రీశైలం , సిఐలు మరియు జిల్లా లోని అన్ని మతాల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఈడిసి ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు ఉపాధి కల్పన పథకంపై అవగాహన



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో 21 విజన్ ఆంధ్ర జిల్లా పరిశ్రమల శాఖలోని ఈడీసీ ఆధ్వర్యంలో శనివారం మండల మహిళా సమాఖ్య భవనంలో ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీఎం డీఐసీ యదయ్య పథకానికి పూర్తి వివరాలను వివరించారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ బ్యాంకు రుణాల పొందే విధానంపై అవగాహన కల్పించారు. జన శిక్షణ సమితి డైరెక్టర్ సుబ్బారెడ్డి నైపుణ్యాభివృద్ధి మరియు మార్కెటింగ్ అంశాల గురించి అవగాహన కల్పించారు. చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీఎం డీఐసీ యదయ్య , లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్ , జన శిక్షణ సమితి డైరెక్టర్ సుబ్బారెడ్డి , డీఆర్‌డీఏ డీపీఎం రామమూర్తి, డీఆర్‌డీఏ ఏపీఎం రమణ , ఈడీసీ మేనేజర్ మహబూబ్ అలీ, ఈడీసీ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ , ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు మరియు 38 మంది అభ్యర్థులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీలో భద్రాద్రి జిల్లాకు సముచిత స్థానం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర)కొత్తగూడెం: ఏఐఎస్ఎఫ్ రాష్ట్రకమిటీలో భద్రాద్రి జిల్లాకు సముచిత స్థానం దక్కింది. రాష్ట్ర సమితి సభ్యులుగా జిల్లాకు చెందిన వరక అజిత్ ఎస్ కే షాహీద్ గండాల సుజన్ ఇనంపల్లి సాయి మాణిక్యాల వినయ్ గగులోతు వంశీ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర నాల్గవ మహాసభలు నిజాంబాద్ జిల్లా వేదికగా జరిగాయి. ఈ మహాసభల వేదికగా ఈ ఎన్నిక చోటు చేసుకుంది. నూతనంగా విద్యారంగంలో వస్తున్న మార్పులపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఈ మహాసభ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్రకమిటీకి ఎన్నికైన విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వానికి విద్యారంగం పట్ల సరైన విధానం లేదని, ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోనేలా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని నింపడం కోసం కృషి చేస్తామని, మతోన్మాద భావాజాలాన్ని విద్యాసంస్థల్లో అరికట్టేందుకు పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. భద్రాద్రి జిల్లా అంటేనే కమ్యూనిస్టులకు కంచుకోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సూచనలు, సలహాల మేరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

# గ్రామీణ విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యం ఒక వరం

## బిజ్వార్ జెడ్పీ పాఠశాలలో ఉచిత పాఠశాల బస్సును ప్రారంభించిన కలెక్టర్

నారాయణపేట మహబూబ్ నగర్, ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు పాఠశాలకు సురక్షితంగా సకాలంలో చేరుకునే రవాణా సౌకర్యం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఉచిత పాఠశాల బస్సు ఒక వరం అని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. నారాయణ పేట జిల్లా ఉట్కూరు మండలం బిజ్వార్ గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన అంబాత్రయ క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ రూ.40 లక్షల వ్యయం గల పాఠశాల బస్సును ఉచితంగా అందజేశారు. శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ తో కలిసి ఉచిత పాఠశాల బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..దూర ప్రాంత గ్రామాల నుంచి పాఠశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులకు ఈ సేవ ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందన్నారు. ఈ సేవను బిజ్వార్‌కు చెందిన శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామీజీ దాతృత్వంతో ఏర్పాటు చేశారని, ఆయన ఏర్పాటు చేసిన ఈ రవాణా సౌకర్యం ద్వారా మండలంలోని కొత్తపల్లి, పాతపల్లి, మొగ్దుంపూర్ గ్రామాలకు చెందిన మొత్తం 63 మంది విద్యార్థులు ప్రత్యక్ష లబ్ధి పొందనున్నట్లు ఆమె తెలిపారు. ఈ బస్సు సేవ వల్ల విద్యార్థులు సురక్షితంగా, సమయానికి పాఠశాలకు చేరుకొని నిరంతర విద్యాభ్యాసం కొనసాగించేందుకు అవకాశం ఉందని చెప్పారు. గ్రామీణ వెనుకబడిన ప్రాంతాల విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండేందుకు రవాణా సౌకర్యం కీలకమని తెలిపారు. స్థానిక పండుగలు వేడుకల కారణంగా తరచుగా విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కావడం వారి అభ్యాసానికి అంతరాయం కలిగిస్తుందని పేర్కొంటూ, విద్యకు ఎల్లప్పుడూ ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని తల్లిదండ్రులు గ్రామ ప్రజలను కలెక్టర్ కోరారు. తరచూ గైర్హాజరు వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడుతుందని క్రమబద్ధమైన హాజరుకు కుటుంబాలు సమాజం కలిసికట్టుగా బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.



కార్యక్రమంలో శ్రీ శ్రీఆదిత్య పరాశ్రీ స్వామీజీ మాట్లాడుతూ..తాను చిన్నప్పుడు ఇదే పాఠశాలలో చదువుకున్నానని తెలిపారు. ఆ పాఠశాల పట్ల ఉన్న కృతజ్ఞతాభావంతోనే ఈ రవాణా సౌకర్యాన్ని ఏర్పాటు చేశానన్నారు. తాను చేసింది సేవ కాదని,బాధ్యత కర్తవ్యం అని అన్నారు. తాను చదువుకునే రోజుల్లో ఇంట్లి అన్ని పనులు చేసి పాఠశాలకు ఆలస్యంగా వచ్చేవాడిని, అలాంటిది పక్క ఊర్ల నుంచి విద్యార్థులు నడుచుకుంటూ రావడం సాహసమే అన్నారు. పుట్టిన ఊరికి, చదువుకున్న పాఠశాలకు ఏదో ఒకటి చేయడం ధర్మం అని తెలిపారు. ప్రతిరోజూ విద్యార్థులు నడుచుకుంటూ ఆశ్రమం ముందు నుంచి పాఠశాలకు వెళ్తుండటం చూసి తనకు ఎంతో బాధ కలిగిందని, ఆ కష్టాన్ని తొలగించాలనే సంకల్పంతో ఈ ఉచిత బస్సు సేవను ప్రారంభించానని తెలిపారు. 2024 లో పాఠశాలకు బస్సు ఇవ్వాలని నిర్ణయించుకుంటే అన్ని నియమ నిబంధనల ప్రకారం ప్రక్రియ పూర్తి చేయడానికి 2026 జనవరి అయిందన్నారు. బస్సు విషయంలో ఆర్టీవో ఎంతో సహకరించింది అని చెప్పారు. సేవా కార్యక్రమాలు స్వచ్ఛందంగా చేయడం ఎంత ముఖ్యమో, అవి చట్టపరమైన పరిమితులలోనే లోబడి ఉండటం మరింత ముఖ్యమని స్వామీజీ పేర్కొన్నారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశం ఉన్నప్పటికీ ప్రతి కార్యక్రమం చట్టాన్ని గౌరవిస్తూ నిర్వహించాల్సిన బాధ్యత మనందరిదని తెలిపారు. దేశంలో ఉన్న స్వామీజీలు దేశానికి ధర్మానికి కట్టుబడి ఉంటారని ఆయన తెలిపారు. బిజ్వార్ జెడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఈ ఉచిత బస్సు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ తమ లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తన చిన్ననాటి ఉపాధ్యాయురాలు సంజన ని దర్శించగానే స్వామీజీ భావోద్వేగానికి లోనయ్యారు. గురువుల పట్ల తనకు ఉన్న గౌరవాన్ని వ్యక్తం చేస్తూ, జీవితంలో ఎదుగుదలకు గురువుల మార్గదర్శకత్వమే అసలు పునాది అని పేర్కొన్నారు. తనకు పాఠశాలలో రెండుసార్లు 50, 50 రూపాయల పరీక్ష ఫీజు చెల్లించిన హిందీ టీచర్ సంజనకు తాను 100 రూపాయలు బాకీ ఉన్నానని, వాళ్ళ ఇంటికి వెళ్ళి 100 రూపాయలు ఇస్తానని నవ్వుతూ చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన జిల్లాల పరంగా రాష్ట్రంలో మన జిల్లా రెండవ జిల్లాగా నిలవడం గర్వకారణమని తెలిపారు. ముఖ్యంగా ఆధ్యాత్మిక రంగంలో ఉన్న వ్యక్తి స్వచ్ఛందంగా ముందుకొచ్చి విద్యార్థుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాన్ని చేపట్టడం అత్యంత ఆదర్శప్రాయమని అభినందించారు. సమాజంలోని అన్ని వర్గాలు విద్యాభివృద్ధికి తోడ్పడితే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గ్రామ ప్రజలు ఈ సేవను అభినందిస్తూ, ఇది విద్యార్థుల ప్రయాణ కష్టాలను తగ్గించి పాఠశాల హాజరును మెరుగుపరుస్తుందని తెలిపారు. అంతకు ముందు జిల్లా పరిపాలన తరఫున కలెక్టర్ స్వామీజీ దాతృత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు మరింత మందిని విద్యాభివృద్ధి దిశగా ప్రేరేపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో మేఘా గాంధీ, తహసిల్దార్ చింత రవి, ఎంపీడీవో కిషోర్ కుమార్, బిజ్వర్ గ్రామ సర్పంచ్ అంజయ్య, కొత్తపల్లి సర్పంచ్ నర్సిములు, పాతపల్లి సర్పంచ్ తెరప్ప, మొగ్దుంపూర్ సర్పంచ్ తిరుమలేష్, పాఠశాల హెచ్ఎం కిషోర్ కుమార్, విద్యాశాఖ అధికారులు రాజేంద్ర కుమార్, విద్యాసాగర్, నాగార్జున రెడ్డి, తపస్ జిల్లా అధ్యక్షుడు నరసింహ, నాయకులు శేర్ కృష్ణ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పద్మమ్మ, గ్రామానికి చెందిన వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బాన్సువాడ ఘటనపై 12 మంది అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు, పట్టణంలో పరిస్థితి ప్రశాంతం - ఎస్పీ యం. రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21(విజన్ ఆంధ్ర)కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఘటనపై 12 మంది అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు, పట్టణంలో పరిస్థితి ప్రశాంతంగా శాంతిభద్రతల పరిరక్షణే ముఖ్యం మతసామరస్యానికి భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని విద్వేషం చిమ్మితే కటకటాలే: సోషల్ మీడియాపై ' పోలీస్ డేగకన్ను'జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర అన్నారు. రిలియన్స్ మార్ట్ వద్ద జరిగిన సంఘటనతో పాటు ఒక పోలీసు కానిస్టేబుల్ గాయపడిన ఘటనపై ఇప్పటికే కేసులు నమోదు చేసి, దర్యాప్తు వేగంగా కొనసాగుతున్నట్లు జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ ఘటనలో పాల్గొన్న వారిలో 12 మందిని అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరుపరిచాం, పరారీలో ఉన్న మిగిలిన నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఎవరూ చట్టం నుండి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర స్పష్టం చేశారు. ఒక చిన్న సంఘటనను ఆధారంగా చేసుకుని కొందరు గుంపులుగా ఏర్పడి, శాంతియుతంగా ఉన్న పట్టణంలో మతవిద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారని, గుంపులలో కొందరు రాళ్లు విసరడం వలన గాయాలు సంభవించాయని ఎస్పీ చెప్పారు. చర్యలను పరిస్థితుల్లోనూ సహించరాదని ఆయన హెచ్చరించారు. ఇకపై ఎవరైనా మతవిద్వేషాలను ప్రేరేపించేలా లేదా చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకునేలా ప్రవర్తించినట్లయితే, వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని, విద్వేషాలను ప్రేరేపించే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతారని తేల్చి చెప్పారు. బాన్సువాడ పట్టణంలో ప్రస్తుతం పూర్తిగా ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలు ఎటువంటి భయాందోళనలకు గురి కాకుండా తమ దైనందిన కార్యకలాపాలను కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్ లో మతవిద్వేషాలను రెచ్చగొట్టే ఆడియోలు, వీడియోలు లేదా సందేశాలను పోస్ట్ చేయడం, షేర్ చేయడం, అలాగే వాట్సాప్



గ్రూప్ నిర్వాహకులను బాధ్యులుగా పరిగణిస్తూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ప్రజలు అసత్య ప్రచారాలు, వదంతులు వ్యాప్తి చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి మత సామరస్యాన్ని కాపాడాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గత కొన్ని రోజులుగా కామారెడ్డి ప్రాంతంలో కాంగ్రెస్ బీజేపీ నాయకుల మధ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల శిశు మందిర్ భూముల విషయంలో ఒకరిపై ఒకరు ఆరోపణలు జరిగాయి. ఈ నేపథ్యంలో, శనివారం ఉదయం 11 గంటల సమయంలో పోసానిపేట గ్రామానికి చెందిన గిరెడ్డి మహేందర్ రెడ్డి (టాటా పంచ్, నంబర్ ఖా 07జ 5826) కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వైపు అతివేగంగా కారు నడుపుతూ, పోలీస్ సిబ్బంది ఆపడానికి ప్రయత్నించినప్పటికీ తన కారు ఆపకుండా వెళ్ళారు. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించబడింది. పోలీస్ సిబ్బంది వెంటనే స్పందించి, నేరస్థుడైన గిరెడ్డి మహేందర్ రెడ్డిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడు గతంలో కూడా క్రిమినల్ కేసుల్లో పాల్గొన్నట్టు పోలీసులు గుర్తించారు.

# విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత

## విద్యావ్యవస్థలో సమూల మార్పులకు సర్కార్ శ్రీకారం డైట్ కు మహర్దశ. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి. హాజరైన అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాకడే


కరీంనగర్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో మారుతున్న కాలమాన పరిస్థితులు, పెరుగుతున్న అవసరాలకు తగ్గట్టు విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తేవాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్)లో 13.39 కోట్ల రూపాయలతో చేపట్టే ఆధునీకీరణ పనులకు జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాకడే తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యావ్యవస్థలో సమూల మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగానే విద్యాసంస్థల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. ఆ క్రమంలోనే ఇక్కడి డైట్ కు మహర్దశ పట్టనున్నదన్నారు. విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలన్నదే సర్కార్ ముఖ్యోద్దేశమని ఆయన పేర్కొన్నారు.



నాణ్యమైన విద్య లేకపోతే సమాజం నష్టపోతుందన్నారు. అన్నివృత్తుల్లో గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తని, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే అవకాశం గురువులకే దక్కుతుందని ఆయన గుర్తు చేశారు. పాఠశాల తరగతి గదుల్లో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ఒక విద్యార్థి జీవితాన్ని పూర్తిగా మార్చే సామర్థ్యం ఒక్క ఉపాధ్యాయునికి మాత్రమే ఉంటుందన్నారు. ప్రావీణ్యం గల ఉపాధ్యాయుల్లో ఆత్మవిశ్వాసం మెండుగా ఉంటుందని, అందుకే ఉపాధ్యాయులు పాఠ్యాంశాల బోధనలో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ప్రిన్సిపల్ శ్రీరాం మొండయ్య, తిమ్మాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి మల్హోత్ర, మహాత్మా నగర్ సర్పంచ్ పొన్నాల సంపత్, టీజీఈడబ్ల్యూఐడీసీ ఉప కార్యనిర్వాహక ఇంజినీర్ కృష్ణకుమార్, ఏఈ సయ్యద్ మక్దుమ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర)గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి గ్రామపంచాయతీ సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేసే దిశగా సమగ్ర ప్రణాళికతో కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు. శనివారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఇనిస్ట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాత క్యాంపస్ నందు నిర్వహించిన రెండవ విడత నూతన సర్పంచుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని సర్పంచులకు దిశానిర్దేశం చేశారు. జిల్లాలోని అశ్వరావుపేట దమ్మపేట దుమ్ముగూడెం ములకలపల్లి జూలూరుపాడు టేకులపల్లి ఇల్లందు లక్ష్మీదేవిపల్లి మండలాలకు చెందిన మొత్తం 233 మంది నూతన సర్పంచులకు 17-02-2026 నుండి 21-02-2026 వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడినట్లు కలెక్టర్ తెలిపారుసర్పంచులు పంచాయతీరాజ్ చట్టంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని గ్రామస్థాయిలో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు చట్టబద్ధమైన అధికారాలు మరియు బాధ్యతలను సముచితంగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీల పరిపాలన విధానం, గ్రామాభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల రూపకల్పన బడ్జెట్ నిర్వహణ ఆర్థిక పారదర్శకత ప్రజల భాగస్వామ్యం సామాజిక బాధ్యత వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించబడినట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ సంక్షేమం విద్య ప్రజారోగ్యం పారిశుద్ధ్యం సామాజికాభివృద్ధి పేదరిక నిర్మూలన తదితర సంక్షేమ కార్యక్రమాలు గ్రామస్థాయిలో సమర్థవంతంగా అమలవ్వాలంటే సర్పంచులు నాయకత్వ లక్షణాలతో ముందుండాలని ఆయన అన్నారు. గ్రామాల్లో ప్రాథమిక సదుపాయాల కల్పన శుద్ధి త్రాగునీటి సరఫరా రహదారుల అభివృద్ధి, విద్యుత్ సదుపాయం, పారిశుద్ధ్య నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం కార్యాచరణలో పెట్టి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు సర్పంచులందరూ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. శిక్షణ పూర్తిచేసుకున్న సర్పంచులకు ఈ సందర్భంగా ధ్రువీకరణ పత్రాలు అందచేశారు .కార్యక్రమం ముగింపు సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు జిల్లా కలెక్టర్‌ను సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సుధీర్, శిక్షణ డీపీఓ అనూష డీఎల్పీఓలు ప్రభాకర్, రమణ, టీజీఐఆర్డీ సెంటర్ హెడ్ సుభాష్ చంద్ర గౌడ్ ట్రైనర్లు బస్సింగ్ రవీందర్ రెడ్డి సునీల్ కుమార్ ముత్యాలరావు హజ్రత్ వలి ఏపీవో రంగ ఎస్బీఎం రేవతి డిటిఎం సందీప్ అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాతీర్పును గౌరవించలేని కాంగ్రెస్ ప్రభుత్వం

## కోర్టులో కొట్లాడైనా తొర్రూరు ప్రజలకు బిఆర్ఎస్ చైర్మన్ ను తెచ్చుకుంటాం మాజీ మంత్రి హరీష్ రావు

తొర్రూరు ఫిబ్రవరి 21(విజన్ ఆంధ్ర):మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మున్సిపల్ పరిధిలో మున్సిపాలిటీ ఎన్నికలలో తొమ్మిది స్థానాలను గెలిచిన భారత రాష్ట్ర సమితి అభ్యర్థిని చైర్మన్ కాకుండా నివారించిన కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజా తీర్పును గౌరవించలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోర్టులో కొట్లాడి భారత రాష్ట్ర సమితి చైర్మన్ అభ్యర్థిని తొర్రూర్ ప్రజలకు కానుకగా ఇస్తామని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. హరీష్ రావు తొర్రూర్ పర్యటనలో భాగంగామాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచనల మేరకు భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తొరూర్ పట్టణ అధ్యక్షులు రామిని శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని భారత రాష్ట్ర సమితి తరపున గెలిచిన 9 మంది కౌన్సిలర్లను సన్మానించారు. అనైతిక ప్రజాస్వాంక ప్రభుత్వ నిర్ణయాలు,

ప్రజా వ్యతిరేకమని అన్నారు. అనంతరం నూతన కౌన్సిలర్లుగా గెలుపొందిన చకిలేల.అలివేణి నాగరాజ్, కర్నె.నాగరాజు, తూరపాటి రవి,పేర్ల.జంపా,పద్మ, కిషన్, నాయక్, మాదుగుల.భవానిలత, కౌన్సిలర్లను సన్మానించారు.కార్య క్రమంలో మాజీ మంత్రి హరీష్ రావు తో పాటు మాజీ ఎమ్మెల్యేలు బానోత్ .శంకర్ నాయక్, పెద్ది సుదర్శన్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి మంగళపల్లి. శ్రీనివాస్, తొర్రూర్ పట్టణ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, బోల్లు.రాజు మొదలగు నాయకులు పాల్గొన్నారు.

## మహిళ భద్రతపై విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన

### సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల ( ఆర్ సి) ఫిబ్రవరి 21:-జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతి రోజూ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్ / బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈకార్యక్రమంలో భాగంగా ఈరోజు బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలను షీ టీమ్ బృందం సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి, వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని , నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆందోల్ నియోజకవర్గంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమలు ఏర్పాటు కు కృషి

**ఆందోల్ విద్య, వైద్య రంగాల హబ్ గా గుర్తింపు**

**సింగూర్ ప్రాజెక్టు ద్వారా ఆందోల్ నియోజకవర్గానికి మరో లక్ష ఎకరాలకు సాగునీరు అందించేందుకు కృషి**

**ఆర్.ఆర్.డి డిస్టలరీ ప్రారంభోత్సవం లో మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి**





అందోల్ /సంగారెడ్డి ఫిబ్రవరి 21(విజన్ ఆంధ్ర): అందోల్ మండలం లోని పోసానిపేట్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్డి ఆర్.ఆర్.డి డిస్టలరీ ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ అందోల్ నియోజక వర్గాన్ని ఎడ్యుకేషనల్, హెల్త్ హబ్ గా తీర్చిదిద్దామన్నారు. సింగూర్ ప్రాజెక్టు ద్వారా నియోజకవర్గంలో 40 వేల ఎకరాల ఆయకట్టకు సాగునీరు అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో మరో లక్ష ఎకరాల ఆయకట్టకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. అలాగే, నిరుద్యోగులకు, మహిళలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. ఆర్.ఆర్.డి.డిస్టలరీ ని ఏర్పాటుచేసిన యాజమాన్యాన్ని అభినందించారు. పరిశ్రమలోని అన్ని విభాగాలను పరిశీలించారు . పరిసర ప్రాంతాలలో ఉన్న వారికి ఈ పరిశ్రమలో ఉపాధి కల్పించడాన్ని మంత్రి స్వాగతించారు. ఈ పరిశ్రమ మరింత విస్తరించి రానున్న రోజుల్లో మరో 500 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహద పడాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆకాంక్షించారు. నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే కంపెనీలకు ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, ఆర్.ఆర్.డి డిస్టలరీ ఎండి కొండల నిపుణ్ రెడ్డి, కంపెనీ డైరెక్టర్ త్రిష, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, బండ అభిలాష్ రెడ్డి తీగల నర్సిరెడ్డి సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ చిట్టిబాబు, ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ కి చెందిన పలువురుల కార్పొరేటర్లులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం యువత నైపుణ్యాభివృద్ధికి సహకారంలో ముందు ఉంటుంది

**జాతీయ నైపుణ్య అభివృద్ధి కార్పొరేషన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి**







విజన్ ఆంధ్ర(21) హైదరాబాద్ : జాతీయ నైపుణ్య వ్యాపార అభివృద్ధి కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి సదస్సులో. తెలంగాణ రాష్ట్ర విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి బాలకృష్ణా రెడ్డి, ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతినిధులు, పరిశ్రమల నాయకులు, విద్యా వేత్తలను ఉద్దేశించి, భారతదేశంలో అత్యధికంగా యువత ఉన్నారని, భారతదేశం అంటే శ్రామిక శక్తిగా కాకుండా ప్రతిభా నైపుణ్యాలను కనపరచడంలో కీలకపాత్ర పోషిస్తుందని అన్నారు, యువత ఉద్యోగాల కోసం కేవలం విద్యార్హత పట్టాలే కాకుండా. తమ శక్తి వంచన పెడుతూ నైపుణ్యాలను పెంపొందించుకుంటూ ముందుకు వెళ్లాలని, మన భారత యువత తలుచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని, యువత ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో రాష్ట్ర జాతీయ ప్రభుత్వాలు ఎప్పుడూ ముందుటాయని పేర్కొన్నారు, తెలంగాణ ప్రభుత్వం నైపుణ్యా భివృద్ధికి కట్టుబడి ఉందని దానికోసం యువతకు కావాల్సిన అన్ని రకాల వసతులు కల్పిస్తూ. యువత కోసం పరిశ్రమలను పెట్టుబడులను తేవడంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, 2047నాటికి యువత ప్రధాన శక్తిగా భారతదేశం నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు

# గ్రామాల్లో సర్వోత్తముఖాభివృద్ధి సాధిద్దాం

### వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి

వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :సర్పంచుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గ్రామాలలోని ప్రజలందరూ మనకు సమానమేనని పార్టీలకతీతంగా పనిచేసి గ్రామాలలో సర్వోతో ముఖాభివృద్ధి సాధించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. గత ఐదు రోజులుగా వనపర్తి నియోజకవర్గ పరిధిలోని వనపర్తి, పెబ్బేరు, శ్రీరంగాపురం, ఏదుల, రేవల్లి, పానగల్ , వీపన్ గండ్ల, చిన్నంబావి మండలాల్లోని గ్రామాలకు సంబంధించిన సర్పంచులకు..వనపర్తి శివారులోనీ (వైటీసీ ) యూత్ ట్రైనింగ్ సెంటర్లో కొనసాగుతున్న శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి శనివారం ఎమ్మెల్యే గారు హాజరై మాట్లాడారు. శిక్షణ తరగతులకు వచ్చిన సర్పంచులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలియజేశారు. గ్రామాల్లో నెలకొనే పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సమస్య, వీధి దీపాల ఏర్పాట్లు, మురికి కాలువలో ఏర్పాటు పరిశుభ్రత, కరెంటు ట్రాన్స్ఫార్మర్లు, లాంటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని ఆయన



సూచించారు.గ్రామాల్లో చేపట్టే ప్రతి పనిలో వార్డు సభ్యులను భాగస్వాములు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. నిర్వహించే గ్రామ సభల్లో సంబంధిత అధికారులందరినీ హాజరయ్యాలా చూడాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామ వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామస్థాయిలోని ఆరోగ్య కేంద్రాల్లో అన్ని మందులు నిల్వ ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత సర్పంచులు లేదని ఆయన పేర్కొన్నారు. రైతులకు సంబంధించి భీమాకు కావలసిన వివరాలను ప్రతి ఒక్కరి పొందుపరచాలని వ్యక్తికి ఏదైనా జరిగినప్పుడు మాత్రమే మనం హడావిడిగా అన్ని పత్రాలను జమ చేసేందుకు ఇబ్బంది పడకుండా ముందుగానే భీమాకు సంబంధించిన వివరాలన్నింటినీ సంబంధిత శాఖ అధికారులతో పొందుపరిచేలా చూడాలన్నారు. భూ వివరాలకు సంబంధించి ఏదైనా మార్పిడి జరిగినప్పుడు వెంటనే వారి వివరాలను అప్డేట్ చేసేలా చూడాలన్నారు లేదంటే రైతు భరోసా లాంటి పథకాలలో ఇబ్బందులు పడతారని ఆయన పేర్కొన్నారు. సర్పంచులకు గౌరవ వేతనం పెంపు విషయంలోనూ మీ అభ్యర్థనను తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు.గ్రామస్థాయిలో కావలి కార్ వ్యవస్థను సైతం పటిష్ట పరుస్తామని ఎమ్మెల్యే చెప్పారు. ఒక్కసారి సర్పంచులుగా గెలుపొందిన మీరు చేసే సేవ జీవితంలో ప్రతి ఒక్కరు అభినందించేలా ఉండాలని గుర్తుండిపోయేలా ఉండాలని ఆయన సూచించారు. అనంతరం శిక్షణను పొందిన సర్పంచులందరికీ ఎమ్మెల్యే ద్రౌపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య, డిల్పో రఘునాథ్ రెడ్డి, డీపీవో చక్రవర్తి, డి ఆర్ డి ఓ డిఓటి - రాజు ఆయా మండలాల ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి : వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపురం మండలం సోలిపురం గ్రామంలో శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో సోలిపూర్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలందరికీ వైద్య సేవలు అందించేందుకు సులభతరమవుతుందని దంతో నూతనంగా ఈ అతనికి ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఖిల్లా గణపురం మండల కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఉందని దానికి అనుబంధం గానే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించామని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాయినాథ్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సింధు శేఖర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లేశ్వరం కృష్ణానది ప్రాంతంలో వైజాగ్ జలారి అనుమాదాస్పద మృతి!!

**ప్రతి సంవత్సరం కొల్లాపూర్ ప్రాంతంలో ఉన్న కృష్ణా నదిలో ఆంధ్ర జలారులు అనుమాదాస్పద మృతితో శవాలుగా తేలుతున్నారు**

**పని కోసం వలస వచ్చిన ఆంధ్ర జలారిని కొట్టి చంపారా?? లేదా అనారోగ్యంతో చనిపోయాడా తెలియాల్సి ఉంది ?**

**నిషేధిత అలివివ్వలను అరికట్టాల్సిన అధికారులే దళారులతో చేతులు కలుపుతున్నారు అన్న ఆరోపణలు బహిరంగంగా వస్తున్నాయి**



కొల్లాపూర్ ఫిబ్రవరి 21 : (విజన్ ఆంధ్ర) నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలో కృష్ణానదిలో నిషేధిత అలివి వలలను లాగడానికి వలస కూలీల పని కోసం వచ్చిన వైజాగ్ ఆంధ్ర జలారి అనుమాదస్పదంగా మల్లేశ్వరం లో ఉన్న కృష్ణనది ఒడ్డున శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందిన విషయం ఆలస్యంగా శనివారం వెలుగులోకి వచ్చింది. వైజాగ్ ఆంధ్ర జలారి మృతికి సంబంధించిన పూర్తి వివరాలను పెంట్లవెల్లి మండల ఎస్సై రామన్ గౌడ్ ని పత్రికా జర్నలిస్టు చరవాణి ద్వారా వివరణ కోరగా ఎస్సై రామన్ గౌడు ఫోన్ కట్ చేస్తూ స్పందించలేదు, పోలీస్ ప్రెస్ గ్రూపులో మృతుని ఫోటో ను పత్రికా మిత్రులకు తెలిపాడే తప్ప మృతికి సంబంధించిన పూర్తి వివరాలను చెప్పడానికి నిరాకరించాడు ? శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొల్లాపూర్ మార్చురికి పోలీసులు తరలించినట్టు విషయం తెలిసింది.ఇలా ప్రతి సంవత్సరం కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న అమరగిరి కృష్ణానదిలో అలాగే పెంట్లవెల్లి మండల పరిధిలో ఉన్న మల్లేశ్వరం, మంచాలకట్ట జటప్రోలు కృష్ణానదిలో వలస కూలి పని కోసం వచ్చిన ఆంధ్ర జలారులు అన్మాదస్పద మృతితో శవాలుగా తేలుతున్నారు. ఇంకా ఇతని మృతిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ఈనెల చివరి వరకు పత్తి కొనుగోళ్లకు అనుమతులు

### రైతులు సద్వినియోగం చేసుకోవాలన్న గోవర్ధన్ రెడ్డి....

ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా రైతులు పండించిన పత్తి కొనుగోళ్లు ఈనెల 20వ తేదీతో ముగిసిందని సీసీఐ అధికారులు వెల్లడించడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న తరుణంలో సీసీఐ మళ్ళీ కొనుగోళ్ళను ఈనెల చివరి తేదీ వరకు చేపట్టేందుకు అనుమతి ఇచ్చిందని రైతు సంఘం నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలూరి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి నుండి పత్తి కొనుగోళ్లకు స్లాట్ బుకింగ్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చిందని ఆయన వివరించారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు

## విద్యార్థులకు సైబర్ నేరాలు, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పిస్తూ నివారించడం లక్ష్యం గా జిల్లాలో మొట్టమొదటిసారిగా "ఖాకి కిడ్స్" నూతన కార్యక్రమం ప్రారంభం

**అవగాహన పొందిన ప్రతి ఒక్క విద్యార్థి "ఖాకి కిడ్స్" గా రూపాంతరం**

**స్కూల్ విద్యార్థులచే "ఖాకీ కిడ్స్" పోస్టర్ ఆవిష్కరణ.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లాలో ప్రమాదాలను నివారించడానికి మొట్టమొదటిసారిగా "ఖాకీ కిడ్స్" పేరుతో నూతన కార్యక్రమాన్ని స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ లాంచనంగా ప్రారంభించారు. రాష్ట్ర డిజిపి బి శివధర్ రెడ్డి చే ప్రారంభించబడిన "అరైవ్ అలైవ్" లో భాగంగా, ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పలు ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు "ఖాకీ కిడ్స్" గా మారనున్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో ఒక్కొక్క కానిస్టేబుల్ ని ఎంపిక చేసి ఈ కానిస్టేబుల్ ప్రతి వారంలో మూడు పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు సైబర్ క్రైమ్ పై మరియు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కల్పించి వారిని "ఖాకీ కిడ్స్" గా మార్చనున్నారు. అవగాహన పొందిన ప్రతి ఒక్క విద్యార్థికి జిల్లా పోలీసు శాఖ తరపున ఒక బ్యాడ్జిను అందజేయడం జరుగుతుంది. వీరు తమతో పాటుగా తమ కుటుంబ సభ్యులను తల్లిదండ్రులను చుట్టుపక్కల వాళ్ళని వారికి తెలిసిన ప్రతి ఒక్కరిని హెల్మెట్ ధరించేలా ప్రోత్సహించాలని, రోడ్డుపై ట్రిబల్ రైడింగ్, కార్ల నందు సీట్ బెల్ట్, రాష్ డ్రైవింగ్ జరగకుండా ప్రోత్సహించి ప్రమాదాలను అరికట్టేలా తమ వంతు పాత్ర పోషించాలని పోలీసు వ్యవస్థకు సహకరించి ప్రాణనష్టాన్ని తగ్గించాలని తెలిపారు. అదేవిధంగా దేశంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ క్రైమ్ నేరాలను అరికట్టడానికి అవగాహన మాత్రమే ఉపయోగపడుతుందని, అవగాహన కల్పించి చైతన్య పరచడంతో సైబర్ నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. వీరందరికీ ప్రతిరోజు జిల్లాలో జరుగుతున్న నూతన సైబర్ క్రైమ్ పద్ధతులను సైబర్ నేరగాళ్లు వినియోగిస్తున్న తీరులను వివరించి చైతన్యపరచాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే ఆర్థిక నేరాలలో గోల్డెన్ హవర్ ప్రాముఖ్యతను తెలియజేయాలని తెలిపారు. సైబర్ క్రైమ్ జరిగిన వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఇంటర్నెట్ వాడటం ద్వారా వాటిచే జరిగే దుర్వినియోగం, ఆన్లైన్ మోసాలు, వాటి వల్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి పరిపాలన పి మౌనిక , ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కె స్వామి, ప్రేమ్ కుమార్, ప్రణయ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ దేవేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ క్రీడల్లో జిల్లాకు 6 పథకాలు

**పోలీస్ క్రీడల్లో పథకాలు సాధించిన మహిళా కానిస్టేబుళ్లు.**


**400, 800 మీటర్ల పరుగులో స్వర్ణ పథకాన్ని సాధించిన ఏ ఆర్ కానిస్టేబుల్ పి పూజ.**

**4ది100 పరుగులో కాంస్య పథకం**

**యోగాలో రెండు పథకాలు సాధించిన మహిళ కానిస్టేబుల్.**

**70 కేజీల కేటగిరి వెయిట్ లిఫ్టింగ్ లో కాంస్య పథకం**

**అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్.**



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 21, (విజన్ ఆంధ్ర) రెండు రోజుల క్రితం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రారంభమైన తెలంగాణ రాష్ట్రపోలీసు గేమ్స్ మరియు స్పోర్ట్స్ మీట్ లో ఆదిలాబాద్ జిల్లా కు సంబంధించిన మహిళా కానిస్టేబుళ్లు అద్భుత ప్రదర్శన ప్రదర్శించి 400 మీటర్స్, 800 మీటర్ల పరుగులో 2 స్వర్ణ పథకాలను సాధించిన పి పూజ, యోగ నందు జిల్లాకు చెందిన రూపా అనే మహిళా కానిస్టేబుల్ రెండు కేటగిరీల నందు బంగారు మరియు కాంస్య పథకాలను సాధించి, జిల్లా పోలీసు కీర్తి ప్రతిష్టలను శిఖర స్థాయికి చేర్చారు. అదేవిధంగా 4ది100 రిలే పరుగులు నిజామాబాద్ జిల్లాకు సంబంధించిన ఇద్దరితో కలిసి జిల్లాకు చెందిన ఇద్దరు మహిళ కానిస్టేబులు పి పూజ మరియు ఎం రోహిని లు కాంస్య పథకాన్ని సాధించడం జరిగింది. ఈ క్రీడలలో జిల్లాకు పథకాలు రావడంతో జిల్లా ఎస్పీ ఈ మహిళా కానిస్టేబుళ్లను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా 70 కిలోల క్యాటగిరిలో వెయిట్ లిఫ్టింగ్ నందు రూప్ సింగ్ అనే కానిస్టేబుల్ కు కాంస్య పథకం లభించింది. జిల్లాకు మరిన్ని పథకాలు రావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయిలో మరియు జాతీయస్థాయిలో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి జిల్లా పోలీసు స్థాయిని కీర్తిని శిఖర స్థాయికి చేర్చాలని ఆశీర్వదించారు.

## క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్నలను పొందేలా పని చేయాలి

**ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తు నిత్య జీవనంలో వాకింగ్, వ్యాయామం భాగం చేసుకోవాలి:అదనపు ఎస్పీ చంద్రయ్య.**



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి) ఫిబ్రవరి 21:- జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్,సివిల్,హోమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగిందిపరేడ్ లో భాగంగా సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లను పరిశీలించిన అదనపు ఎస్పీ చంద్రయ్య.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట వ్యాయామం,నడక ఏదో ఒకటి చేయాలని,సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానివేయాలన్నారు.రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేసుకోవాలని ఎస్పీ గారు తెలిపారు.వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ,యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయోగపడుతుందన్నారు.క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలని అన్నారు.సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొని తమ సమస్యను తెలియజేసుకోవచ్చని అన్నారు.ఈ పరేడ్ లో ఆర్.ఐ లు సి.ఐ లు కృష్ణ, మధుకర్,యాదగిరి, రమేష్,ఎస్.ఐ లు కిరణ్ కుమార్, సాయి కిరణ్, జునైద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రభుత్వ భూమికి హద్దులు పాతిన అధికారులు



పాలేరు ఆర్సీ,21 ఫిబ్రవరి (విజన్ ఆంధ్ర) పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలకేంద్రంలోని సర్వే నంబర్ 228లో 1ఎకరం 5గుంటల ప్రభుత్వ భూమికి అధికారులు శనివారం. ఓ వైపు హద్దురాళు పాతారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులైన కొండ శేషమ్మ కుటుంబ సభ్యులు హుటాహుటిన అధికారుల వద్దకు వచ్చి తమతాతల కాలంనుంచి తామే ఈ భూమిసాగు చేసుకుంటున్నామని, తమను ఈ భూమినుంచి ఖాళీ చేయించే కుట్రలు జరిపితే కుటుంబ సభ్యులం అంతా పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య చేసుకుంటామని ఆందోళనకు దిగారు. దీంతో రెవెన్యూ అధికారులు ఆర్ఐ లు రాము, జ్యోతి, సర్వేయర్ వెంకట్, జీపీవో ఉపేందర్ ఇతర సిబ్బంది బాధితులతో ప్రస్తుతం వరిసాగు చేస్తున్నందున పంటపొలానికి ఏమీ హాని చేయమని, రోడ్డు వైపు మాత్రమే హద్దురాళ్లు వేస్తున్నామని నచ్చజెప్పగా వినకపోవడంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పి ప్రస్తుతం సాగవుతున్న పంట కోతకొచ్చిన తరువాతే అవతల హద్దులు గుర్తించి రాళ్లు పాతుతామని ఒప్పించారు. అందుకు బాధ్యులైన శేషమ్మ కుటుంబసభ్యులు గతంలో తమతాత రెవెన్యూలో షేక్ సింద్ (వీఆర్ఏ) సేవలు అందించిన కారణంగా తమకు ప్రభుత్వంనుంచి ఈ భూమి పట్టాపాస్ బుక్ అయిందని, ఈ భూమి తమకే చెందుతుందని తెలిపగా అధికారులు మాత్రం పాస్ బుక్ అయినమాట వాస్తవమే..కానీ ఆన్ లైన్ లో రావడంలేదని వారించారు. అయితే తాము రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని, జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించుకునే వరకు అవకాశం ఇవ్వాలని వేడుకోగా అధికారులు అందుకు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దామోదర్ రాజనర్సింహ కు వినతి పత్రం

## కార్మికులను కార్మిక కుటుంబాలను ఆదుకోవాలి



ఖమ్మం, ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర)శానిటేషన్ , పేషంట్ కేర్ , సెక్యూరిటీ మరియు సూపర్వైజర్ మెడికల్ & హెల్త్ వర్కర్స్ అసోసియేషన్ ఎస్ పి ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు శనివారం హైదరాబాద్ మినిస్టర్స్ కోటర్స్ నందు తెలంగాణ వైద్యశాఖ మంత్రి ఙతీ. దామోదర్ రాజనర్సింహ ను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు . తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలందు ప్రభుత్వ ఆసుపత్రిలో థర్డ్ పార్టీ ( బెడ్ సైడ్ కాంటాక్ట్ ) విధానంలో పనిచేస్తున్న..... శానిటేషన్ , పేషంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ మొత్తం 17,000 వేల మంది కార్మికులు పై భాగంలో ఉండి చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని వారి కుటుంబాలు గడవడం అనేక ఇబ్బందులకు గురి అవుతున్నాము వివరించారు . థర్డ్ పార్టీ ( బెడ్ సైడ్ కాంట్రాక్టు ) విధానం రద్దుచేసి కార్మికులను కార్మిక కుటుంబాలను ఆదుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శి కుర్రి సైదయ్య , చిన్న బోస్క నరేష్ లు కోరారు . తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక తీసుకున్న నిర్ణయం అవుట్ సోర్సింగ్ & కాంటాక్ట్ బేస్ ఎంప్లాయిస్ ని ఇంటిగ్రేడ్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా ప్రభుత్వమే వారి ఎకౌంటు లోకి వేతనం వేసే విధంగా ప్రణాళిక చేస్తుంది . అలాగే తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రి నందు పనిచేస్తున్న శానిటేషన్ , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ గార్డ్ , సూపర్వైజర్ మేము ప్రభుత్వానికి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పేద ప్రజలకు నిరంతరం సర్వీసు అందిస్తూ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము . యావత్ ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా మహమ్మారి సమయంలో కూడా ప్రభుత్వ ఆస్పటల్ నందు సేవలు అందించాము . ఆనాడు అనేకమంది నేతలు నాయకులు మీ సేవలు ఎంతో విలువ అయినవి అని కొనియాడారు తప్ప మమ్మల్ని మరల పట్టించుకున్న నాధులే లేరు . నిరంతరం వేలాది మంది పేషెంట్ మధ్యలో నిరంతరం విధి నిర్వహణ చేస్తూ ఎంతోమంది మా కార్మికుల కూడా రోగంతో మూలన పడ్డ కార్మికుల కుటుంబాలు ఉన్నాయి అని తెలియజేశారు . మా యందు దయవుంచి ఈ యొక్క థర్డ్ పార్టీ ( బెడ్ సైడ్ కాంటాక్ట్ ) టెండర్ ప్రక్రియను రద్దుచేసి ప్రభుత్వం ఇంటిగ్రేడ్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారానే మా కార్మికులకు కనీస వేతనం 26,000/- రూపాయలు ఇవ్వాలని కోరారు . ఇప్పటివరకు గత 15 - 20 సంవత్సరం నుండి ప్రభుత్వ ఆస్పటల్ నందు ఇంటిగ్రేడ్ హెల్త్ ఫైనాన్సు మేనేజ్మెంట్ సిస్టం ద్వారా శానిటేషన్ , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాము . కావున మా యందు దయవుంచి రాబోయే అసెంబ్లీ సమావేశాల నందు మా కార్మికుల పక్షమున ఐ హెచ్ ఎఫ్ ఎంఎస్ విధానం రద్దు చేసి మా కార్మికులందరినీ కూడా ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ ద్వారా వేతనాలు ఇవ్వాలి అని 33 జిల్లాల ప్రభుత్వ ఆస్పటల్ నందు పనిచేస్తున్న శానిటేషన్ , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ 17,000 పైచిలుక మంది కార్మికులు కోరడం జరుగుతుందని అన్నారు . ఇట్టి విషయము విన్న ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మీ యొక్క సమస్య గురించి పెద్దల దృష్టికి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తప్పనిసరి మీకు ఏదైనా మంచి చేయడానికి తమ వంతు ప్రయత్నిస్తాను అని చెప్పడం జరిగిందని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు

# జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను వారం రోజులలో పూర్తి చేయాలని డి.పి.ఆర్.ఓ.లను సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమీషనర్ సి.హెచ్. ప్రియాంక

సిద్దిపేట జిల్లా ప్రతినిధి విజన్ ఆంధ్ర ఫిబ్రవరి 21శుక్రవారంనాడు నాంపల్లిలోని తెలగాంణ మీడియా అకాడమి ఆడిటోరియంలో అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ విధి విధానాలపై డి.పి.ఆర్.ఓ.లకు, క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణా కార్యక్రమంనిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జి.ఓ. నెం.252, 103లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని పి.ఆర్.ఓ.లకు సూచించారు. జిల్లాస్థాయి అక్రిడిటేషన్ కమిటీలను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులతో ఒక కమిటీని వారం రోజులలో పూర్తి చేయాలని ఆమె వెల్లడించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా, ఫ్రిలాన్స్, వెటరన్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల నమోదు, దరఖాస్తుల పరిశీలన, రిపోర్టులు, అప్రూవూడ్ లిస్టులు, రిజిస్ట్రేషన్ నెంబర్ అలాట్ మెంట్, అక్రిడిటేషన్ కార్డుల డౌన్ లోడింగ్, మొదలగు అంశాలపై పూర్తిఅవగాహన కలిగిఉండాలని ఆమె సంబంధిత అధికారులను కోరారు. అదే విధంగా అక్రిడిటేషన్ కార్డుల ప్రక్రియలో భాగంగా ఆన్ లైన్, ఇతర సమస్యలు తలెత్తితే వెంటనే రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో మీడియా రిలేషన్ వింగ్ అధికారులతోఎప్పటికప్పుడుసమన్వయం చేసుకోవాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే టెక్నికల్టీమ్ప్రధానకార్యాలయంలో అందుబాటులో ఉంటారని వారిని కూడా సంప్రదించి ఎలాంటి తప్పులను ఆస్కారం లేకుండా అక్రిడిటేషన్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆమె కోరారు. ఈ శిక్షణా కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల డి.పి.ఆర్.ఓ.లు, సంబంధిత సిబ్బంది హజరయ్యారు. శిక్షణలో భాగంగా క్షేత్రస్థాయి అధికారులకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై ఆన్ లైన్ విధి విధానాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. శిక్షణలో భాగంగాక్షేత్రస్థాయి సిబ్బంది లేవనెత్తన అంశాలపై మీడియా రిలేషన్ విభాగం అధికారులు డి.ఎస్.జగన్, యామిని, వెబ్ సైట్ టీమ్ మేనేజర్ నంద, టెక్నిషన్ సాయిలు అధికారుల సందేహాలను నివృత్తి చేశారు. అర్హతగలజర్నలిస్టులుఫ్ట్ జూ:// అజూతే.వశ్రీఖఅస్త్రుఖఖు.స్త్రశీజ.అఅ ద్వారా ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే సెల్ నెం.: 9154170881ను సంప్రదించాలని తెలియజేశారు.

# సి డి ఎ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ



కల్లూరు, ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) సమాజ సేవా దృక్పథంతో పనిచేస్తున్న సీ డి ఏ ఆధ్వర్యంలో పేద మరియు మధ్యతరగతి మహిళలకు ఉచిత కుట్టుమిషన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి కుటుంబాభివృద్ధికి తోడ్పడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు అసోసియేషన్ ఆఫ్ ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సిడిఎ కార్యదర్శి ఎనోష్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ప్రముఖ వైద్యురాలు డాక్టర్ మాధవి చేతుల మీదుగా కుట్టుమిషన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయడం సమాజానికి ఎంతో మేలు చేస్తుంది. ఒక మహిళ ఆర్థికంగా బలపడితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుంది అని పేర్కొన్నారు. సి డి ఎ చేపడుతున్న సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయమని ఆమె అభినందించారు.సి డి ఎ సంస్థ తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాలను కూడా నిర్వహిస్తోంది. 2023 నుండి ప్రతి సంవత్సరం 100 మంది మహిళలకు ఉచిత శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు స్వంతంగా కుట్టు కేంద్రాలు ఏర్పాటు చేసుకుని ఆదాయం సంపాదిస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని వివరించారు.అంతేకాకుండా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని సి డి ఎ ఆధ్వర్యంలో మంచినీటి బోర్లు ఏర్పాటు చేయడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివరకు 350 ఉచిత నీటి బోర్లు ఏర్పాటు చేసి అనేక గ్రామాల్లో ప్రజలకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు.సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎడ్యుకేషన్ ఫీడింగ్ సెంటర్ ద్వారా 120 మంది పేద విద్యార్థులకు భోజనం, వసతి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా చదువుకు దూరమవుతున్న పిల్లలకు విద్యా అవకాశాలు కల్పించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ సేవా కార్యక్రమాలు దాతలు, స్నేహితుల సహకారంతో కొనసాగుతున్నాయని సి డి ఎ కార్యదర్శి పి. ఏనోష్ కుమార్ తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది మహిళలు, విద్యార్థులకు సహాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మాధవిని శాలువల తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్నా బాలరాజు, మండల అధ్యక్షులు తేళ్ల ఎబినేజర్, సిస్టర్ చంద్రలీల, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, సేవాభావంతో పనిచేస్తున్న వాలంటీర్లు పాల్గొన్నారు. లబ్ధిదారులు సి డి ఎ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు.

# అన్ని సబ్జెక్టులు చదవాలి రాయాలి

## గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

## అల్మాస్ పూర్ వద్ద ఉన్న కేజీబీవీలో ఆకస్మిక తనిఖీ



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి), ఫిబ్రవరి -21పదో తరగతి విద్యార్థులు అన్ని సబ్జెక్టులు చదవాలి.. రాయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ వద్ద ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం తనిఖీ చేశారు. ముందుగా ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. కిచెన్, వంట గది, స్టోర్ రూమ్, భోజనానికి వినియోగించే ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. తరగతి గదుల్లో బోధన కొనసాగుతుండగా, పరిశీలించారు. పదో తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి అయిందా అని ఇంచార్జి కలెక్టర్ ఆరా తీశారు. సైన్స్ కు సంబంధించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో నాడీకణ నిర్మాణ నమూనాను బోర్డుపై గీసి దాని భాగాలు వివరిం చాలని సూచించారు. పలువురు విద్యార్థులు గీయగా, వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని తెలిపారు. విద్యార్థులు ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రతి సబ్జెక్టుకు సంబంధించి గత ప్రశ్నాపత్రాలు సాధన చేయాలని సూచించారు. ఆ సమాధానాలను మరోసారి సమీక్ష చేసుకోవాలని పేర్కొన్నారు. పదో తరగతి మార్కులే ఉన్నత విద్యాభ్యాసంలో కీలకంగా మారుతాయని వివరించారు. ఇప్పటి అంశాలే రానున్న తరగతుల్లో మరింత విస్తృతంగా ఉంటాయని తెలిపారు. మంచిగా చదివి వివిధ ఉన్నత ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. కెరీర్ లో స్థిరపడిన తరువాతే మిగితా విషయాలు ఆలోచించాలని సూచించారు.నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలివిద్యాలయంపైన అదనపు తరగతి గదుల నిర్మాణాలపై టీజీఈడబ్ల్యూఐడీసీ ఏఈల నుంచి ఆరాతీశారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు.

# పిస్తా హౌస్ ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి



నల్లగొండ ఫిబ్రవరి 21,విజన్ ఆంధ్ర.సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి కానున్న నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో పిస్తా హౌస్ ఏర్పాటు చేయడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.శనివారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని హైదరాబాదు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన పిస్తా హౌస్ ను మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను వ్యాపార, వాణిజ్యపరంగా అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాటు కోట్లాది రూపాయలతో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు.నల్లగొండను సూపర్ స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.సూపర్ స్మార్ట్ సిటీ తో పాటు గ్రీన్ సిటీగా చేస్తామని అన్నారు.హైదరాబాద్ కు దీటుగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.చెత్త రహిత సిటీగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. అభివృద్ధిలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ను ఆదర్శంగా తీసుకునే విధంగా రెండు సంవత్సరాల కాలంలోనే మోడల్ సిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు.ప్రపంచవ్యాప్తంగా పేరొందిన పిస్తా హౌస్ బ్రాంచ్ ను నల్గొండలో కూడా ఏర్పాటు చేయడం పట్ల ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,స్థానిక కార్పొరేటర్ ఇటికల మంగమ్మ శ్రీనివాస్ తోపాటు పలువురు కార్పొరేటర్లు,పిస్తా హౌస్ నిర్వాహకులు కొణతం నాగిరెడ్డి,వినయ్ రెడ్డి,మిథున్ రెడ్డి,నవ కిషోర్ రెడ్డి,కొణతం సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెన్షనర్లకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలి

## రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్




సిద్దిపేట, ఫిబ్రవరి 21:2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు రావలసిన బకాయిలు వెంటనే చెల్లించాలని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పోనమల్ల రాములు, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.మార్చి 2024 నుండి రిటైర్ అయిన పెన్షనర్లకు ఇంతవరకు 23 నెలలు గడచిన కూడా బకాయిలు రానందున వారు తీవ్ర మానసిక ఒత్తిడి గురై ఇప్పటివరకు 68 మంది ప్రాణాలు వదిలారన్నారు.సుమారు 40 సంవత్సరాలు ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేసి వీరంతా ఉద్యోగ విరమణ చేస్తే వీరిలో కొంతమంది ఉన్నత న్యాయస్థానానికి వెళ్లి ఉత్తర్వులు తెచ్చుకున్న కూడా కోర్టు ఉత్తర్వులు కూడా ప్రభుత్వం పట్టించుకోకుండా బకాయిలు విడుదల చేయకపోవడం చాలా శోచనీయం అని తెలిపారు. ఒకవేళ ప్రభుత్వం మార్చి ఒకటో తారీకు లోగా బకాయిలు చెల్లించకుంటే మార్చి 2 నుండి ఇందిరాపార్క్ వద్ద కుటుంబ సభ్యులతో నిరాహారదీక్షకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు రాజిరెడ్డి, శంకర్రావు, భగవాన్ రెడ్డి, ఎండి కుదరథ్ అలీ, సురేందర్ గౌడ్ పలువురు పాల్గొన్నారు.

# బాలున్ని కొట్టిన అంగన్వాడి టీచర్ ను వెంటనే అరెస్టు చేయాలని

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి డిమాండ్



విజన్ ఆంధ్ర రాజన్న సిరిసిల్ల (ఆర్ సి) ఫిబ్రవరి 21 :ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కొంపెల్లి విధ్వాన్స ( 3 ) అనే విద్యార్థి అను అతన్ని వెంకటాపూర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ సల్వాజి రాణి అకారణంగా కొట్టగా చేతులకు మరియు కన్నుపైన కన్నులు పోయే విధంగా కొట్టడం జరిగిందని పది రోజులకుఎల్లారెడ్డిపేట ఎస్సై రాహుల్ రెడ్డి కేసు నమోదు చేశారు ఆకారణంగా దళితబాలున్నొట్టిన ఆమే పై ఎస్సీ ఎస్టీ కేసు పెట్టాలని అడిగినప్పుడు పోలీసులు ఎంక్వయిరీ చేస్తున్నామని చెప్పినారువెంకటాపూర్గ్రామానికి బాలుని తల్లి కొంపెల్లి లక్ష్మి విజయ్ కుమార్ లుతన కుమారుడు విధ్వంసును అకారణంగా కొట్టిందని అంగన్వాడీ టీచర్ సల్వాజీ రానిపై విచారణ జరిపి ఎస్సీ ఎస్టీ యాక్ట్ వర్తింపజేయాలనికోరడం జరిగింది ఎస్సై రాహుల్ రెడ్డి వెంటనే స్పందించి విచారణలో భాగంగా అన్ని ఆధారాలాను సేకరించి ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయడం జరిగిందిఅంత దుర్మార్గంగా చిన్నపిల్లవాణ్ణి కారణంగా కొట్టిన అంగన్వాడి టీచర్ ను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేస్తున్నాంసంఘటన ఉన్నతమైన కుటుంబాల పిల్లల మీద జరిగితే ఒక్క రోజులోనే ఫేస్బుక్ చేసిచేసి జైలుకు పంపేవాళ్ళు కానీ ఇంత జరిగిన ఆ టీచర్ను అరెస్టు చేయకపోవడం మతలబు ఏంటిఅందుకని ఎస్పీ ని డిఎస్పీ ని ఎస్సై ని రిక్వెస్ట్ చేస్తున్నాం వెంటనే అంగన్వాడీ టీచర్ను అరెస్టు చేసి జైలుకు పంపాలని ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ డిమాండ్ చేశారు

# 1989 నుండి 2026 పూర్వ విద్యార్థుల సమ్మేళనం




కరీంనగర్ ,21. శనివారం ఈరోజు సెంట్ ఆల్ఫోన్స్ ఫాదర్ టీ . సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో స్కూలు స్థాపించిన సంవత్సరం 1989 బ్యాచ్ నుండి 2026 బ్యాచ్ వరకు పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. విద్యార్థుల సమ్మేళ కార్యక్రమంలో 1989 నుండి 2026 వరకు 37 సంవత్సరాల చదువుకున్న విద్యార్థులు పాల్గొని తమ స్కూల్లో గడిచిన పాత జ్ఞాపకాలను అందరితో పంచుకొని ఆటపాటలతో ఉత్సాహంగా గడిపారు. అనంతరం 1993 – 1994 బ్యాచ్ కు చెందిన 71 మంది విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి స్కూల్ పేరును స్టేట్ ఫస్ట్ ప్లేసులో సాధించామని గర్వంగా చెప్పారు.. అనంతరం ఫాదర్ టి సంతోష్ కుమార్ పూర్వ విద్యార్థులకు మెమొంటోలు అందజేశారు.. ఫాదర్ టి సంతోష్ కుమార్ ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , డాక్టర్ రాజేంద్రప్రసాద్ , పెద్ది మల్లికార్జున్ , కృష్ణ ప్రసాద్ రాజు , పూర్ణచందర్ , ఈగ సంతోష్ , ఎస్ ఎస్ అరుణ్ కుమార్ , డాక్టర్ అనిల్ కుమార్ , సుమన్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు..

# సంగారెడ్డి జిల్లాలో “వన్ హెల్త్” పైలట్ ప్రాజెక్ట్ ఫీల్డ్ అసెస్మెంట్ 23, 24 ఫిబ్రవరి

## –జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఎం. వసంత రావు

సంగారెడ్డి బ్యూరో, విజన్ ఆంధ్ర (ఫిబ్రవరి 21) : భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖలోని నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ( యన్ సి డి సి ) విభాగం ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం ( యు యన్ డి పి ) సంయుక్తంగా నిర్వహిస్తున్న “వన్ హెల్త్” పైలట్ ప్రాజెక్ట్ ఫీల్డ్ అసెస్మెంట్ కోసం నిపుణుల బృందం తెలంగాణకు రానుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. ఎం. వసంత రావు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ అమలుకు రాష్ట్రంలోని సంగారెడ్డి, నాగర్కర్నూల్ జిల్లాలను ఎంపిక చేశారని తెలిపారు.ఈ ఫీల్డ్ అసెస్మెంట్ కార్యక్రమం ఫిబ్రవరి 23 మరియు 24, 2026 తేదీలలో సంగారెడ్డి జిల్లాలో నిర్వహించబడనుందన్నారు.ఫిబ్రవరి 23న ఉదయం (యన్ సి డి సి ) బృందం, ఎపిడెమియాలజిస్ట్ యు యన్ డి పి ప్రతినిధులు కలిసి జిల్లా ప్రయోగశాల (టీ -హబ్ ) మరియు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని సందర్శిస్తారు. అనంతరం జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలుసుకుంటారని మధ్యాహ్నం 2:30 గంటలకు వెటర్నరీ, పశుసంవర్ధక శాఖ, అటవీ / వన్యప్రాణి శాఖ, వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ శాఖ, యస్ ఈ ఆర్ పి , విపత్తు నిర్వహణ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, ఆహార భద్రత శాఖ, ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ ఐ సి ఆర్ ఐ యస్ ఏ టీ ఇక్రైసట్ ప్రతినిధులతో సంప్రదింపుల సమావేశం నిర్వహించబడుతుంది. అనంతరం మంజీరా వన్యప్రాణి ప్రాంతాన్ని సందర్శిస్తారు.ఫిబ్రవరి 24న జిల్లా వెటర్నరీ ఆసుపత్రి మరియు ప్రయోగశాల, మొబైల్ వెటర్నరీ క్లినిక్ మరియు జిల్లా అటవీ కార్యాలయాన్ని బృందం పరిశీలిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం వివిధ శాఖల్లో అమలులో ఉన్న డిజిటల్ పోర్టల్ వ్యవస్థలను అధ్యయనం చేయడం, ఆసుపత్రులు మరియు ప్రయోగశాలల సామర్థ్యాన్ని అంచనా వేయడం, అలాగే ‘‘వన్ హెల్త్’’ ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన మౌలిక సదుపాయాలను పరిశీలించడం అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంత రావు తెలిపారు. ఇప్పటివరకు గత 15 - 20 సంవత్సరం నుండి ప్రభుత్వ ఆస్పటల్ నందు ఇంటిగ్రేడ్ హెల్త్ ఫైనాన్సు మేనేజ్మెంట్ సిస్టం ద్వారా శానిటేషన్ , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ గా విధులు నిర్వహిస్తున్నాము . కావున మా యందు దయవుంచి రాబోయే అసెంబ్లీ సమావేశాల నందు మా కార్మికుల పక్షమున ఐ హెచ్ ఎఫ్ ఎంఎస్ విధానం రద్దు చేసి మా కార్మికులందరినీ కూడా ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ ద్వారా వేతనాలు ఇవ్వాలి అని 33 జిల్లాల ప్రభుత్వ ఆస్పటల్ నందు పనిచేస్తున్న శానిటేషన్ , పేషెంట్ కేర్ , సెక్యూరిటీ , సూపర్వైజర్ 17,000 పైచిలుక మంది కార్మికులు కోరడం జరుగుతుందని అన్నారు . ఇట్టి విషయము విన్న ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ మీ యొక్క సమస్య గురించి పెద్దల దృష్టికి మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తప్పనిసరి మీకు ఏదైనా మంచి చేయడానికి తమ వంతు ప్రయత్నిస్తాను అని చెప్పడం జరిగిందని ఆ సంఘం నాయకులు పేర్కొన్నారు .

## జిల్లాలో నడుస్తున్న 108 అంబులెన్స్ వాహనాలపై సమగ్ర తనిఖీలు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ జిల్లాలో నడుస్తున్న 108 అంబులెన్స్ వాహనాలపై సమగ్ర తనిఖీ మరియు ఆడిట్ నిర్వహించారు. ప్రజలకు అత్యవసర వైద్య సేవలు సమర్థవంతంగా, వేగవంతంగా అందుతున్నాయా అనే దానిపై ప్రత్యేక దృష్టి సారించారు. తనిఖీ సందర్భంగా వాహనాల బయటి మరియు లోపలి పరిస్థితి, టైర్లు (స్టెప్నీ సహా), హెడ్‌లైట్లు, ఇండికేటర్లు, సైరన్ మరియు పీఏ సిస్టమ్ పనితీరు, జీపీఎస్ వ్యవస్థ పని స్థితి, ఇంధన స్థాయి మరియు లాగ్‌బుక్ నిర్వహణను పరిశీలించారు. అదేవిధంగా ఆర్సీ ఇన్సూరెన్స్ మరియు పొల్యూషన్ సర్టిఫికేట్ల చెల్లుబాటు స్థితిని ధృవీకరించారు. వైద్య పరికరాలలో ఆక్సిజన్ సిలిండర్ ప్రెషర్ స్థాయి బీవీఎం (వయోజనులు మరియు పిల్లల కోసం) సక్షన్ యంత్రం బీపీ యంత్రం స్టెతస్కోప్ గ్లూకోమీటర్ పల్స్ ఆక్సీమీటర్ స్ట్రెచర్ స్పైన్ బోర్డ్, సర్వైకల్ కాలర్లు డెలివరీ కిట్ మరియు ఇతర అత్యవసర పరికరాలను తనిఖీ చేశారు. అలాగే ఔషధ కిట్‌లో అడ్రినలిన్ అట్రోపిన్ డెక్స్ట్రోస్ ఐవీ ద్రావణాలు తదితర అత్యవసర మందుల లభ్యత మరియు గడువు తేదీలను పరిశీలించారు. అంబులెన్స్‌ల శుభ్రత లీనెన్ పరిస్థితి బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ విధానం, పీపీఈ కిట్లు మరియు హ్యాండ్ శానిటైజర్ల లభ్యతను కూడా ధృవీకరించారు.
ప్రజలకు అత్యవసర సేవలు ఎటువంటి లోపాలు లేకుండా అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తెలిపారు.

## ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో పుస్తకాల వితరణ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్( ఎస్ జి ఎఫ్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమెన్స్ గిల్డ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పుస్తకాలను అందజేశారు. వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే , ఇతర విజ్ఞానాన్ని పెంపొందించే పుస్తకాలను అందజేయడం జరిగింది. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, సభ్యుడు చిరపంగి శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ పుస్తకాలను జిల్లా కేంద్ర గ్రంథాలయం లో లైబ్రేరియన్ జి.మణి మృదుల కు అందజేశారు ఈ సందర్భంగా గ్రంథపాలకురాలు కృతజ్ఞతలు తెలిపారు

## ఫేక్ బిల్లులతో ఇసుక తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



జన్నారం, ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) : ఫేక్ బిల్లుతో ఇసుక తరలిస్తున్న టిప్పరును పట్టుకున్నట్లు జ న్నారం డివిజన్ ఇంధనపల్లి రేంజ్ అధికారి లక్ష్మీ నారాయణ తెలిపారు. శనివారం రోజున ఆయన మాట్లాడుతూ నకిలీ వే బిల్లులతో టిప్పర్ లో ఇసు క తరలిస్తున్నారని ఉన్నత అధికారుల నుండి వ చ్చిన సమాచారం మేరకు జన్నారం మండలంలోని ఇందనపల్లి గ్రామ సమీపాన ఉన్న ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద టీఎ స్ 04 యూబీ 8546 నెంబర్ గల ఇసుక టిప్పర్ ను పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టు కున్న టిప్పర్ లోని ఇసుక విలువ రూ. 1.5 లక్షలు ఉంటుందని ఆ టిప్పర్ నిర్మల్ జిల్లా ఉడుంపూర్ గ్రామానికి చెందిన కాసవేని విజయ్ దని ఆయన తెలిపారు. ఆ టిప్పరుపై కేసు నమోదు చేసి రేంజ్ కు తరలించినట్లు ఆయన వివరించారు. ఈ కార్య క్రమంలో ఎఫ్ ఎస్ ఓ ,ఎఫ్ బిఓ లు హన్మంతరావు, రవికుమార్, పోచయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ ఆశయాలు కొనసాగిద్దాం

### -- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21 విజన్ ఆంధ్ర శ్రీ శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ నగరంలోని అయ్యప్ప కొండ, పద్మావతి కాలనీలో శనివారం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సేవాలాల్ మహారాజ్ గిరిజన, బంజారా సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచారని అన్నారు. సమాజంలో నైతిక విలువలు, సేవాభావం, ఐక్యత, సామరస్యం, ధర్మబద్ధత వంటి సద్గుణాలను పెంపొందించడానికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. యువత సేవాలాల్ మహారాజ్ జీవితం నుండి స్ఫూర్తి పొంది సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా బలహీన వర్గాల అభివృద్ధి, విద్యా ప్రోత్సాహం, సామాజిక సమానత్వం వంటి అంశాలు సేవాలాల్ మహారాజ్ ఆశయాల్లో కీలకమని, ఆ దిశగా ప్రభుత్వం మరియు స్థానిక ప్రజాప్రతినిధులు కట్టుబడి ఉన్నారని తెలిపారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఎమ్మెల్యే ప్రారంభించారు మహబూబ్ నగర్ కార్పొరేషన్ మేయర్ జి. మమత మాట్లాడుతూ సంత్ శ్రీ సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ ప్రచారం చేసిన "ఏక్ జాత్ ఏక్ వాత్ ఏక్ సాత్" సిద్ధాంతాన్ని స్మరించుకున్నారు. ఈ సిద్ధాంతంతోనే బంజారా సమాజం ఐక్యంగా, ఒకే వేషధారణతో, ఒకే భాషతో ముందుకు సాగుతోందన్నారు. అదే స్ఫూర్తితో తాను మేయర్‌గా అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి కోసం కృషి



చేస్తానని తెలిపారు. సేవాలాల్ ఆలయ అభివృద్ధితో పాటు రోడ్లు, కాలువలు, వీధి దీపాలు, పారిశుధ్య వంటి మౌలిక వసతుల అభివృద్ధికి పూర్తి మద్దతు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సేవలాల్ జీవిత చరిత్ర పై ఒక కరపత్రాన్ని మేయర్ ఆవిష్కరించారు. డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ చరిత్రలో ఇది చారిత్రాత్మక రోజని పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఒకే వేదికపైకి వచ్చి బంజారా ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ జయంతిని జరుపుకోవడం సంతోషకరమన్నారు. బ్రిటిష్ పాలన కాలంలో సేవాలాల్ బంజారాల సమాజ నిర్మాణం కొరకు పోరాటం చేయడంతో పాటు ప్రతి గిరిజన తండాను సందర్శించి బంజారా సమాజంలో ఐక్యత, ఆధ్యాత్మికత, సంస్కరణల కోసం కృషి చేశారని తెలిపారు. మద్యపానం, జంతు బలి వంటి దురాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమించి గిరిజన జాతుల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ గిరిజన భాషలో మాట్లాడుతూ సంత్ సేవాలాల్ 1739లో ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా గుత్తి మండలంలో జన్మించారని తెలిపారు. చిన్ననాటి నుంచే ఆధ్యాత్మిక చింతన కలిగిన సేవాలాల్ దేవి మేరమ్మ భక్తుడిగా తపస్సు చేసి బంజారా సమాజలో సంస్కరణలు తేవడానికి తన జీవితాన్ని అంకితం చేశారని వివరించారు. మద్యపానం, జంతు బలి వంటి దురాచారాలను వ్యతిరేకించి సమాజంలో చైతన్యం కలిగించారని చెప్పారు. యువత మద్యం, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, పిల్లలను పాఠశాలలకు పంపించి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, వారి భవిష్యత్తుకు మంచి పునాది వేయాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో సేవాలాల్ ఆలయం, గిరిజన భవన్ కోసం భూమి కేటాయించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుత ప్రజాప్రతినిధులు, బంజారా నాయకులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ నిధులు సమకూర్చుకుని అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ముగింపు సందర్భంలో పాఠశాల విద్యార్థినులు బంజారా వేషధారణతో నృత్యం చేస్తూ అందరిని అలరించారు. గిరిజన సేవాసంఘం వ్యవస్థాపకుడు ఆర్. శేఖర్ నాయక్ మాట్లాడుతూ అయ్యప్పకొండపై సంత్ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి రూ. 3 కోట్ల మంజూరుకు అంగీకరించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ప్రాంగణానికి రూ. 25 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే గిరిజన భవన్ మరియు ఆలయ ప్రాంతంలో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడంలో సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట్ ఉపేందర్ రెడ్డి, డీటీడీఓ జనార్ధన్, మహబూబ్ నగర్ అర్బన్ తహసీల్దార్ ఘన్సిరామ్ నాయక్, జిల్లా గిరిజన సంఘం జేఏసీ చైర్మన్ అంతిరామ్ నాయక్, జిల్లా గిరిజన సేవాసంఘం అధ్యక్షుడు లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్లు, బంజారా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజ్ చేసిన బియ్యానికి ఓపెన్ యాక్షన్ జిల్లా కలెక్టర్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21 విజన్ ఆంధ్ర కలెక్టర్ (పౌర సరఫరాలు) మహబూబ్ నగర్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పౌరసరఫరాల అధికారులు దాడులు చేసి (6 -ఏ ) కేసులలో సీజ్ చేసిన 1849.14 క్వింటల బియ్యానికి ఓపెన్ యాక్షన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23,24లలో ఓపెన్ యాక్షన్ లో పాల్గొనుటకు దరఖాస్తులు చేసుకోండని తెలిపారు. బియ్యం నిల్వల వివరాలు ఇలా ఉన్నాయి. 380.25 క్వింటాళ్ల బియ్యం మహబూబ్ నగర్ ఎంఎల్ సి పాయింట్,ఏం ఎల్ ఎస్ పాయింట్, జడ్చర్ల141.95 క్వింటాళ్లు,ఏం ఎల్ ఎస్ పాయింట్, దేవరకద్ర19.3 క్వింటల్లు. అదేవిధంగామహబూబ్ నగర్ జిల్లాలోని మండలలోని చౌక ధరల దుకాణాలలో నిల్వ ఉన్న1307.64 క్వింటాళ్లు కలిపి 1849.14 మహబూబ్ నగర్ వివిద మండలలో 6-ఏ కేసులలో సీజ్ చేయబడిన 1849.14 క్వింటాళ్ల బియ్యాన్ని ఓపెన్ ఆక్షన్ తో విక్రయించుటకు నిర్ణయించినట్లు తెలిపారు. ఎక్సైజ్ పొందిన సంస్థలు ఈనెల 23 లోగా డిసిఎస్ట కార్యాలయంలో సీల్డ్ డబ్బాలో నమోదు చేసుకోగలరు. 24 న అడిషనల్ కలెక్టర్ (సిఎస్) చాంబర్ లో టెండర్ లో పాల్గొనాలని పేర్కొన్నారు.

## గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్

ఖమ్మం, ఫిబ్రవరి- 21 ( విజన్ ఆంధ్ర)గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డి.పి.ఆర్.సి. సెంటర్ లో నూతన సర్పంచ్ లకు ఏర్పాటు చేసిన శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రజల ఆశీర్వాదంతో గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ లకు పెద్ద బాధ్యత ఉంటుందని, రాబోయే 5 సంవత్సరాల పాటు బాధ్యత బాగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. సర్పంచ్ విధి నిర్వహణలో తీసుకోవాల్సిన చర్యలు, కార్యచరణపై ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు 5 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. పంచాయతీ కనీస బాధ్యతలు కట్టుదిట్టంగా నిర్వహిస్తే, ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తారని కలెక్టర్ అన్నారు. గ్రామ పారిశుధ్యం పరిశీలించి గ్రామ సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి పనితీరు చెప్పవచ్చని కలెక్టర్ తెలిపారు. ప్రతి రోజు చెత్త సేకరణ సజావుగా జరుగుతుందా, పారిశుద్ధ్య నిర్వహణ ఎలా ఉంటుంది అనే అంశాన్ని సర్పంచ్ పర్యవేక్షించాలని అన్నారు. గ్రామాలలో పచ్చదనం పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. గ్రామ అభివృద్ధి పనులు ప్రణాళిక ప్రకారం చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పంచాయతీ దగ్గర అందుబాటులో ఉన్న నిధులు ఎలా ఖర్చు చేయాలో పటిష్ట కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అన్నారు. పంచాయతీ పాలక వర్గం సమావేశాలు రెగ్యులర్ గా నిర్వహించి తీసుకున్న నిర్ణయాలను ఎప్పటికప్పుడు రికార్డు చేయాలన్నారు. గ్రామ సర్పంచ్ లు అధికారులతో సమన్వయంతో పని చేస్తూ గ్రామసమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, సర్పంచ్ గా గెలిచిన తర్వాత గ్రామంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పని చేస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. గ్రామాలలో పన్ను వసూలుపై సర్పంచ్ శ్రద్ధ పెట్టాలని, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పన్ను కట్టేలా ప్రజలను ప్రోత్సహించాలని, పన్ను ఎగవేత ఎట్టి పరిస్థితుల్లో సహించ వద్దని, పాత పన్ను బకాయిలు కూడా వసూలు చేసేందుకు



ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ తెలిపారు. మన గ్రామాలను దేశంలో అత్యుత్తమ గ్రామాలుగా తీర్చిదిద్దుతూ జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. పంచాయతీ పాలనపై సర్పంచ్ పట్టు సాధిస్తే అభివృద్ధి మరింత మెరుగ్గా సాధ్యం అవుతుందని అన్నారు. ఆర్థిక సంఘం నిధులు 33 కోట్ల రూపాయలు జిల్లాలో గ్రామ పంచాయతీ లలో జమ అయ్యాయని, వీటిలో 20 కోట్ల రూపాయలు గ్రామాలలో పారిశుద్ధ్య, పంచాయతీ సిబ్బంది వేతనాలు, విద్యుత్ బిల్లులు వంటి టైడ్ గ్రాంట్ నిధులు, 13 కోట్ల రూపాయలు అభివృద్ధి నిధులు ఉన్నాయని, మార్చి 31 వరకు మరిన్ని నిధులు జమ అవుతాయని కలెక్టర్ తెలిపారు. ఆర్థిక సంఘం నిధులను దుబారా చేయకుండా సక్రమంగా వాడుకునేందుకు గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో రోడ్లు, డ్రైన్ల నిర్మాణం మాత్రమే అభివృద్ధి కాదని, గ్రామాలలో మెరుగైన పారిశుద్ధ్యం, పచ్చదనం పెంచడం వంటి పనులు కూడా అభివృద్ధి అవుతాయని కలెక్టర్ తెలిపారు.
గ్రామాలలో ప్రభుత్వ పథకాల అమలు తీరు కూడా సరిగా అవుతుందో లేదో దృష్టి పెట్టాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితి అధికారి రాంబాబు, అధికారులు, గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో గుండె ఆరోగ్యంపై అవగాహన సదస్సు

### జీవనశైలిలో మార్పులతోనే గుండెజబ్బులకు చెక్
### గుండె వైద్య నిపుణులు నక్క శ్రీకాంత్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21,(విజన్ ఆంధ్ర) మారుతున్న జీవనశైలి కారణంగా గుండె సంబంధిత వ్యాధులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ బ్రాంచిలో వైద్య సేవలు అందిస్తున్న ప్రముఖ గుండె వైద్య నిపుణులు డా. నక్క శ్రీకాంత్ సూచించారు. శనివారం పట్టణంలోని నార్త్ ఇన్ హోటల్‌లో నిర్వహించిన గుండె ఆరోగ్య అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గుండెకు వచ్చే వివిధ రకాల వ్యాధులు, వాటి లక్షణాలు, నివారణ మార్గాలపై వివరించారు. సరైన ఆహారం, నిత్య వ్యాయామం చేయాలని, పొగత్రాగడం,మద్యం కు దూరంగా ఉండటం, ఒత్తిడిని నియంత్రించడం వంటి జీవనశైలి మార్పులతో గుండెజబ్బులను చాలా వరకు నివారించవచ్చని తెలిపారు. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ఎంతగానో అవసరమన్నారు. ఇక పై మంచిర్యాల ప్రజల సౌకర్యార్థం మెడిలైఫ్ హాస్పిటల్, మంచిర్యాలలో ప్రతి నెల మొదటి శనివారం, మూడవ శనివారంగుండె సంబంధిత వైద్య




సేవలకు అందుబాటులో ఉంటాయన్నారు. యశోద హాస్పిటల్ సికింద్రాబాద్ బ్రాంచిలో 365 రోజులు 24/7 ఇంటర్వెన్షన్ కార్డియాలజిస్టు ల సేవలు అందుబాటులో ఉంటాయని ఈ అవకాశాన్ని జిల్లాలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గుండె ఆరోగ్యంపై ఇటువంటి అవగాహన సదస్సులు ప్రజల్లో చైతన్యం తీసుకువస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ అవగాహన కార్యక్రమం లో పిఆర్ఓ అంకం మల్లేష్ పాల్గొన్నారు.

## సామాజిక న్యాయం కోసమే చట్టాలు




కరీంనగర్ ,21. శనివారం ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆదేశాలకు అనుగుణంగా పట్టణంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో డిప్యూటీ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు లింగ, ధనిక, పేద, మత మరియు ఏ ఇతర వాటితో సంబంధం లేకుండా అందరికీ సామాజిక న్యాయం అందించేలా చట్టాలు రూపొందించబడ్డాయని, చట్టం ముందు అందరూ సమానులే అని తెలియజేశారు,న్యాయవాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేనందువల్ల నేరారోపణ ఎదుర్కొంటున్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయము అందించేందుకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టం ద్వారా న్యాయసహాయం అందిస్తుందని తెలియజేశారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, ఎటువంటి చట్టపరమైన సమస్య పైన సలహా కోసమైనా కూడా జాతీయ న్యాయసభ అధికార సంస్థ యొక్క టోల్ ఫ్రీ నెంబర్ 15100 ని సంప్రదించవలసిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్ తో పాటు షీ టీం పోలీస్ కానిస్టేబుల్స్ స్వప్న, అరుణ కళాశాల వైస్ ప్రిన్సిపల్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపీ, తెలంగాణ డిసిసి అధ్యక్షులకు పది రోజుల శిక్షణ శిబిరం

### సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 21 (విజన్ ఆంధ్ర) : సంఘటన సృజన్ అభియాన్ కార్యక్రమం భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షుల కోసం నిర్వహిస్తున్న పది రోజుల ప్రత్యేక శిక్షణ శిబిరం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీ చందర్ రెడ్డి, ఏఐసీసీ ఇంచార్జ్ కార్యదర్శి సచిన్ సావంత్, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి కేడర్ శిక్షణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయికి తీసుకెళ్లే వారధులని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను సమర్థంగా ప్రజలకు చేరవేయడంలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, "సంఘటన సృజన్" కార్యక్రమం కాంగ్రెస్ పార్టీకి నూతన దిశానిర్దేశం చేస్తుందని తెలిపారు. సమన్వయం, క్రమశిక్షణ, కార్యాచరణతో ముందుకు సాగితేనే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ, రెండు రాష్ట్రాల కాంగ్రెస్‌నేతలు పరస్పర అనుభవాలను పంచుకుంటూ బలమైన సంస్థాగత నిర్మాణం దిశగా కృషి చేయాలని సూచించారు. సంఘటన సృజన్ ప్రోగ్రామ్ చైర్మన్ ఆధ్వర్యంలో, ఆర్గనైజింగ్ సెక్రటరీ వంశీ చందర్ రెడ్డి, చైర్మన్ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నేతృత్వంలో ఈ శిక్షణ శిబిరం నిర్వహించబడుతోంది. పది రోజుల పాటు జరిగే ఈ శిబిరంలో నాయకత్వ నైపుణ్యాలు, ప్రజా సమస్యల పరిష్కార విధానాలు, ఎన్నికల వ్యూహాలు, మీడియా నిర్వహణ తదితర అంశాలపై సమగ్ర శిక్షణ అందించనున్నారు. ఈ శిబిరం ద్వారా ఏపీ, తెలంగాణ కాంగ్రెస్ సంస్థాగతంగా మరింత పటిష్టమవుతుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# హులల్ గాంధీ తీరు దేశానికే శాపం

ఖమ్మం , ఫిబ్రవరి 21 ( విజన్ ఆంధ్ర )దేశ ప్రతిష్టను మంటగలుపుతూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ తీరుపై ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ పురోగతికి ఆటంకం కలిగిస్తూ అంతర్జాతీయ వేదికలపై భారతదేశ పరువు తీయడమే ఏకైక లక్ష్యంగా రాహుల్ గాంధీ పనిచేస్తున్నారని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. శనివారం ఖమ్మం నగరంలోని రహదారులు భవనాల శాఖ అతిథి గృహం సమీపంలో చేపట్టిన రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో ఆయన పాల్గొని కాంగ్రెస్ నాయకుల వికృత చేష్టలపై నిప్పులు చెరిగారు. దేశాభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు మతిభ్రమించి ప్రవర్తిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. దశాబ్దాల పాటు దేశాన్ని కొల్లగొట్టిన కాంగ్రెస్ నాయకులకు ఇప్పుడు అధికారం లేకపోవడంతో మతిస్థిమితం కోల్పోయి వ్యవహరిస్తున్నారని నెల్లూరి కోటేశ్వరరావు విమర్శించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ ఒక బలమైన శక్తిగా ఎదుగుతున్న తరుణంలో ఆ అభివృద్ధిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ దేశద్రోహ శక్తులతో చేతులు కలిపిందని ఆయన ఆరోపించారు. అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొన్న విదేశీ ప్రతినిధుల ముందు దిగజారుడు ప్రదర్శనలు చేయడం కాంగ్రెస్ నాయకుల సంస్కృతికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దేశ ఉనికినే ప్రశ్నార్థకం చేసే స్థాయికి రాహుల్ గాంధీ దిగజారడం అత్యంత శోచనీయమని ఆయన పేర్కొన్నారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.